తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM


మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR,HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 289, పేజీలు : 10+4 వెల : 6.50



## రిజర్వ్ బ్యాంక్ - ఇంటిగ్రేటెడ్ అంబడ్స్‌మ్యాన్ స్కీమ్



### ఆర్‌బీఐ క్రమపరచే సంస్థల విరుద్ధమైన ఫిర్యాదుల పరిష్కరణం కొరకైన ఏకైక సదుపాయం

- 30 రోజులలోగా ఫిర్యాదుల పరిష్కరణం జరగకపోయినా, ఆర్‌బీఐ ద్వారా క్రమపరచబడే బ్యాంక్‌లు/ఎన్‌బీఎఫ్‌సీలు/ప్రణాళిక సహభాగుల ద్వారా సంతృప్తికరమైన పరిష్కరణం జరగకపోయినా, వారి గురించి న్యాయాధికారికి/తీర్పరికి (అంబడ్స్‌మ్యాన్‌కి) ఫిర్యాదు చేయవచ్చు
- మినహాయింపు జాబితాలో ఉన్న వాటిపై తప్ప, అందించబడే సేవలలో లోపాల గురించి ఫిర్యాదులు అన్నీ విచారించబడతాయి
- ఫిర్యాదులను https://cms.rbi.org.in పై ఆన్‌లైన్ లేదా తపాలు ద్వారా కేంద్రీకృత స్వీకరణ మరియు ప్రవర్తనం కేంద్రం, భారతీయ రిజర్వ్ బ్యాంక్, (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా), చండీగఢ్ -160017 కి నివేదించండి
- ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థలో మీ ఫిర్యాదు యొక్క స్థితిని తెలుసుకోవచ్చు (https://cms.rbi.org.in)

మరిన్ని వివరాల కొరకు, **14448** కి ఉ 8 నుంచి సా 10 వరకు కాల్ చేయండి (జాతీయ సెలవు రోజులు తప్ప వారంలో పని రోజులు).
ఫిర్యాదు చేసేందుకు, **https://cms.rbi.org.in** విజిట్ చేయండి.




**ఆర్‌బీఐ అంటుంది...**
**విషయాలు తెలుసుకోండి, జాగరూకంగా ఉండండి!**

మరిన్ని వివరాల కొరకు **https://rbikehtahai.rbi.org.in** విజిట్ చేయండి/ ప్రతిపుష్టి చేసేందుకు **rbikehtahai@rbi.org.in** కి వ్రాయండి.

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in



రాకెట్ నమూనాను చూపిస్తున్న కేంద్రమంత్రి జితేంద్రసింగ్, ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, ఇన్‌స్పేస్, స్కైరూట్ ప్రతినిధులు

# రాకెట్ ప్రయోగం సక్సెస్

>> ధులైన ఇద్దరు యువకులు పవన్‌కుమార్, నాగభరత్‌ను అభినందనల జల్లులతో ముంచెత్తారు. వీరిద్దరినీ యుంగ్ హీరోలుగా కొనియాడారు. శ్రీహరికోటలో స్కైరూట్ ప్రయోగం పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. వాస్తవానికి ఇది అతి చిన్న రాకెట్. ఇంకా చెప్పాలంటే మనం ప్రయోగిస్తున్న అతి చిన్న ఉపగ్రహాలతో ఈ రాకెట్ సమానం. కేవలం 6 మీటర్ల ఎత్తు, 375 సెంటీమీటర్ల వ్యాసార్ధంతో 545 కిలోల బరువుతో ఒకే ఒక ఘన ఇంధన బూస్టర్‌తో ఈ రాకెట్‌ను నిర్మించారు. శ్రీహరికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి సరిగ్గా ఉదయం 11.30 గంటలకు ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. కేవలం 300 సెకన్ల వ్యవధిలో అంటే ఐదునిమిషాల్లోనే 89.5 కిలో మీటర్ల ఎత్తులో 83 కిలోల బరువు ఉన్న మూడు పేలోడ్లను విడిచిపెట్టింది. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్లో కేంద్రమంత్రి జితేంద్రసింగ్, ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్. ఇన్‌స్పేస్ ఛైర్మన్ పవన్ గోయంక, స్కైరూట్ సిఇఒ పవన్‌కుమార్ తదితరులు తమ ఆనందాన్ని ప్రకటించారు. స్పష్టమైన సంకేతాలతో ఈ మూడు ఉపకరణాలు భూకేంద్రాలకు సమాచారం అందించాయి.

**ప్రైవేటు ప్రయోగమైనా...**

భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ పేరుతో హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరో స్పేస్ అనే సంస్థ ఈ రాకెట్‌ను నిర్మించినప్పటికీ ప్రయోగ వేదిక, నియంత్రణ, ప్రచారం అన్నింటినీ ఇస్రోనే చూసుకుంది. ఇస్రో ప్రయోగ వేదికను ఇవ్వడమే కాకుండా దాని నియంత్రణ కూడా చేపట్టింది. 83 కిలోల మూడు పేలోడ్లలో ఒకటి స్పేస్ కిడ్జ్ సంస్థకు చెందిన సన్‌శాట్ కాగా దీన్ని ఐఐటీ విద్యార్థులు, అమెరికా, సింగపూర్, ఇండోనేషియా విద్యార్థులు సంయుక్తంగా రూపొందించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన స్పేస్ టెక్ వారు మరో పేలోడ్‌ను రూపొందించారు. ఆర్మేనియాకు చెందిన బజూంక్యూ స్పేస్ రీసెర్చ్ ల్యాబ్‌కు చెందిన మరో పేలోడ్ ఉంది.

**ఇక ఉపగ్రహాల ప్రయోగమే తరువాయి**

ఇకపై కేవలం చిన్న చిన్న పరిశోధనల కోసం పేలోడ్లను ప్రయోగించడం మాత్రమే కాకుండా పెద్ద ప్రయోజనాల కోసం శాటిలైట్లను ప్రయోగించడమే తమ లక్ష్యమని స్కైరూట్ ప్రతినిధులు పేర్కొన్నారు. స్కైరూట్ ఫౌండర్, సీఈఓ అయిన పవన్ కుమార్ మాట్లాడుతూ తాము త్వరలోనే మరో మూడు చిన్న ప్రయోగాలు చేపడతా మన్నారు. విక్రమ్-1, విక్రమ్-2, విక్రమ్-3 పేరుతో వీటిని ప్రయోగిస్తామని, మొదటి దానిలో ద్రవ ఇంధనాన్ని, మరో రెండింటిలో క్రయోజనిక్ ఇంధనాన్ని కూడా కూర్చి ఎక్కువ అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెడతామన్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ట్రేడ్ మేళాలో పాల్గొన్న కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్

# అడ్డమైన కూతలు కూస్తే చెప్పుతో కొడతా

## ఎంపి అరవింద్‌కు ఎమ్మెల్సీ కవిత హెచ్చరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు18:** బిజెపి ఎంపీ అరవింద్‌పై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ అరవింద్ మాటలు హేయమని మండిపడ్డారు. శుక్రవారం టిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మీడియాతో అరవింద్ యాక్సిడెంట్‌గా గెలిచారని, అరవింద్ చిల్లరగా మాట్లాడుతున్నారని, నిజామాబాద్ పేరును అరవింద్ చెడగొడుతున్నారని ఆరోపించారు. బురదలో రాయి వేయకూడదనే ఇన్నాళ్లు అరవింద్‌ను పట్టించుకోలేదని, నా గురించి తప్పుగా మాట్లాడితే చెప్పుతో కొడతానని హెచ్చరించారు. రాజకీయం చేయి... పిచ్చి వేషాలు వేయకు అరవింద్, పార్టీ మారుతానని అడ్డమైన కూతలు కూస్తే నిజామాబాద్ చౌరస్తాలో నిలబెట్టి చెప్పుతో కొడతానని గట్టిగా చెప్పారు. తాను ఆవేదనతో బాధతో మాట్లాడుతున్నానని, ఇంకోసారి గీత దాటితే ఊరుకోనని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఉంటే నీతి, నిజాయితీ,ఇంగిత జ్ఞానం ఉండాలని హితవు చెప్పారు.

కుక్క కాటుకు చెప్పుదెబ్బ తప్పదని, అరవింద్ లాంటి వ్యక్తి గురించి మాట్లాడి సమయం వృథా చేసినందుకు మీడియాకు క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. నేను మల్లిఖార్జున ఖర్గేతో మాట్లాడి కాంగ్రెస్‌లో చేరతానని అన్నానా? అరవింద్ ఎక్కడ పోటీ చేసినా వెంటాడి ఓడిస్తానని, కాంగ్రెస్‌తో కలిసి గెలిచింది నువ్వు అంటూ సీరియస్ కామెంట్స్ చేశారు. సిఎం కెసిఆర్‌ను అనరాని మాటలు అంటున్నారని, పార్లమెంట్‌లో ఎంపీ అరవింద్ చేసేందేమీ లేదని ఆరోపించారు. బిజెపిలో చేరమని నాకు



ప్రతిపాదనలు వచ్చాయని, నాకా చాలా ఆశలు చూపించారని, కానీ నేను వాటిని తిరస్కరించానని చెప్పారు. షిండే తరహాలో ఈ ప్రతిపాదన తెచ్చారని, వారి ప్రతిపాదనను మర్యాద పూర్వకంగా తిరస్కరించానని చెప్పారు. ప్రజలను, నాయకులను మోసం చేయబోమని చెప్పానని పేర్కొన్నారు. ఈడీ నుంచి ఎలాంటి నోటీసులు రాలేదని, ఎలాంటి కేసులనైనా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు.

### ఇడి డైరెక్టర్ సంజయ్‌కుమార్‌మిశ్రా
# పదవీ కాలం పొడిగింపు

**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) డైరెక్టర్ సంజయ్‌కుమార్‌మిశ్రా(62) పదవీ కాలాన్ని మరో ఏడాదిపాటు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1984 బ్యాచ్ ఐఆర్ఎస్ అధికారి అయిన సంజయ్‌కుమార్ 2023, నవంబర్ 18 వరకు లేదా తదుపరి ఉత్తర్వులు జారీ చేసేదాకా..ఆ పదవిలో కొనసాగుతారని తెలిపింది. ఆయన పదవీకాలం పొడిగింపునకు కేంద్ర మంత్రివర్గం అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆమోద ముద్ర వేసింది. 2018 నవంబర్ 19న ఇడి డైరెక్టర్‌గా నియమితులైన సంజయ్‌కుమార్ పదవీ కాలాన్ని కేంద్రం ఇప్పటికే రెండుసార్లు పొడిగించింది. ఇది మూడోసారి అన్నది గమనార్హం.

# ప్రజాస్వామ్యంలో దాడులా?

>>చేశారు. ఈ క్రమంలోనే హరీశ్‌రావుకు రాజ్‌భవన్‌కు రావాలంటూ పిలుపు వచ్చింది. బిల్లుకు సంబంధించి మంత్రినుంచి ఆమె వివరణ కోరనున్నారు. బిల్లు విషయానికి వస్తే... వయో పరిమితిని 62నుంచి 65కు పెంచడం జరిగింది.

**సబిత వివరణ దాదాపు 10 రోజులు గడిచినా బిల్లు కదలలేదు**

బిల్లుల ఆమోదానికి గవర్నర్ తమిళిసై మరింత సమయం తీసుకోనున్నారు. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డుపై ప్రభుత్వాన్ని గవర్నర్ వివరణ కోరగా, ఈనెల 9న మంత్రి సబితా ఇంద్రారెడ్డి, అధికారులు రాజ్‌భవన్‌కు వెళ్లి వివరణ ఇచ్చారు. వివరణఇచ్చి దాదాపు 10 రోజులుగడిచినా నిర్ణయం మాత్రం వెలువడ లేదు. ఇప్పటికే గవర్నర్ దగ్గర వివిధ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. బిల్లులపై గవర్నర్ కావాలనే తాత్సారం చేస్తున్నారని ప్రభుత్వం మరోవైపు ఆరోపిస్తుంది.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయం: కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా.
నోటీస్ నెం.ఇ1/జిమ్ ఎక్యూప్‌మెంట్/2022-23/001 తేదీ:18.11.2022
పట్టణ పరిధిలో ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేయుటకు అవసరమగు జిమ్ ఎక్యూప్‌మెంట్ కొనుగోలు చేయుటకు అధీకృత డీలర్ల నుండి కొటేషన్లు ఆహ్వానించనైనది. ఆసక్తిగల వారు తేదీ: 19.11.2022 సా.5.00గం.ల వరకు కార్యాలయం నందు కొటేషన్లు సమర్పించగలరు.
సం/-. కమిషనర్, కల్వకుర్తి మునిసిపాలిటీ.
DIPR.No.9172-PP/CL/Advt/1/2022-23 తేదీ: 18.11.2022

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
"ఇ"ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
"ఇ"-నిట్ నం.54/E-IN-C(SR&CRN)/SE(D&P)-II/EE(SR)/DEE-III/AEE-I/2022-23, తేదీ: 16.11.2022. 1) E-In-C (R&B), SR&CRN, ఇ-నిట్ నం. పైన పేర్కొన్న దాని ప్రకారం (ప్లాన్ క్రింద)" వనపర్తి జిల్లాలో ఒక బ్రిడ్జి పనికి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి.2) టెండరుదారులు టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును మరియు తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్, ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ https://tender.telangana.gov.in/ వద్ద చూడవచ్చును. టెండర్స్ స్వీకరణకు చివరి తేదీ: 05.12.2022న లేదా ముందుగా.
సం/-ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B), స్టేట్ రోడ్స్ &CRN.
DIPR.No.2322-DP/CL/Advt/1/2022-23 తేదీ: 18.11.2022

# మర్రి శశిధర్‌రెడ్డి త్వరలో బిజెపిలోకి!

## ఢిల్లీలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు18:** కాంగ్రెస్ సీనియర్ నేత మర్రి శశిధర్‌రెడ్డి బిజెపిలో చేరనున్నారు. ఆయన శుక్రవారం ఢిల్లీలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షాను కలిశారు. మర్రి శశిధర్‌రెడ్డితో పాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,మాజీ మంత్రి డికె అరుణ కూడా అమిత్‌షాతో భేటీ అయ్యారు. శశిధర్‌రెడ్డి పార్టీలో చేరికపై నేతలు అమిత్‌షాతో చర్చించారు. అయితే,హైదరాబాద్ వెళ్లి కార్యకర్తలతో మాట్లాడి మంచిరోజున పార్టీలో చేరుతానని శశిధర్‌రెడ్డి అన్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో మర్రి శశిధర్‌రెడ్డి సనత్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టిక్కెట్ ఆశిస్తున్నారు. 2014 ఎన్నికల్లో పొత్తులో భాగంగా ఆయన టిక్కెట్ కోల్పోయారు. కాగా, అమిత్‌షాతో భేటీ సందర్భంగా ఎంపీ అరవింద్ నివాసంపై జరిగిన దాడి గురించి బండి సంజయ్ వివరించారు. అమిత్‌షా వెంటనే ఫోన్‌లో అరవింద్‌తో మాట్లాడి దాడి గురించి తెలుసుకున్నారు.

# సంతోష్‌కు సిట్ నోటీసులు

>> న్యాయవాది బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ బంధువు శ్రీనివాస్‌కు కూడా నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆయననూ కమాండ్ కంట్రోల్ కేంద్రంలోని సిట్ కార్యాలయంలో ఈనెల 21నే విచారణకు హాజరు కావాలని నోటీసులోపేర్కొన్నారు. వీరిద్దరిని సిట్ అధికారులు ఒకే సమయానికి విచారించనున్నట్లు తెలుస్తోంది.

**సంబంధం లేని వారికి నోటీసులిచ్చి వేధిస్తున్నారు**

మరోవైపు సిట్ నోటీసులపై బిజెపి హైకోర్టులో మధ్యంతర పిటీషన్ దాఖలు చేసింది. బిజెపి తరఫున పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి పిటీషన్ దాఖలు చేశారు.

బిఎల్ సంతోష్,న్యాయవాది శ్రీనివాస్‌కు నోటీసులు ఇచ్చిన విషయాన్ని పిటీషన్‌లో ప్రస్తావించారు. దర్యాప్తు పేరుతో కేసుకు సంబంధం లేని వారిని ఇరికించేందుకు సిట్ నోటీసులిచ్చి వేధిస్తోందని పేర్కొంటూ వీటిపై స్టే ఇవ్వాలని కోరారు. కాగా, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అధ్యక్షతన ఇటీవలే సిట్‌ను ఏర్పాటు చేశారు.

ఆరుగురు పోలీస్ ఉన్నతాధికారులతో సిట్ ఏర్పాటైంది. నల్లగొండ ఎస్పీ రాజేశ్వరి, సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ కల్మేశ్వర్, నారాయణపేట ఎస్పీ వెంకటేశ్వర్లు, రాజేంద్రనగర్ ఏసీపీ గంగాధర్, శంషాబాద్ డీసీపీ జగదేశ్వర్‌రెడ్డి, మొయినాబాద్ సీఐ లక్ష్మీరెడ్డిలను సిట్ సభ్యులుగా ఎంపిక చేశారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:18/11/22

DAY - SINGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 532846
2nd Prize Rs.7000/- 41316
3rd Prize Rs.3500/-
02531 11062 32997 35355 41843
60114 63811 76809 77512 86937
4th Prize Rs.200/-
3614 4075 4335 4721 5814 6670 7428
7446 9064 9111
5th Prize Rs.100/-
0072 0149 0312 1685 3091 4926 7132
8756 9604 9861
6th Prize Rs.50/-
0131 1376 2833 4659 6333 7779 9116
0184 1455 2962 4725 6353 7886 9148
0185 1513 3095 4762 6442 7956 9170
0279 1557 3140 4778 6757 7996 9179
0562 1686 3282 4796 6878 8036 9431
0759 1687 3295 4861 6916 8195 9479
0800 1725 3537 5004 6977 8214 9679
0805 1787 3702 5124 7113 8262 9747
0828 1864 3805 5129 7154 8354 9846
0930 2033 3836 5371 7227 8380 9906
0932 2169 3977 5641 7256 8395
1045 2239 4022 5847 7267 8802
1218 2639 4158 5994 7439 8900
1242 2657 4580 6134 7441 9013
1327 2800 4604 6218 7696 9071

DAY - KUIL SERIES Dr No:161
1st Prize Rs.100000/- 174652
2nd Prize Rs.7000/- 65264
3rd Prize Rs.3500/-
22763 35896 43650 46489 50988
56742 60162 63058 96159 96489
4th Prize Rs.200/-
0093 1429 2048 2508 2615 4411 5680
9584 9935 9975
5th Prize Rs.100/-
1030 2525 3300 4030 5471 5790 6431
7320 9365 9642
6th Prize Rs.50/-
0063 1445 2616 4026 6355 7566 8651
0135 1548 2652 4148 6365 7601 8688
0380 1560 2810 4309 6376 7641 8723
0472 1568 2948 4351 6389 7765 8948
0514 1612 3016 4409 6405 7823 9209
0554 1642 3076 4754 6482 7905 9251
0695 1700 3084 5006 6502 7953 9546
0716 1884 3321 5048 6846 8068 9684
0908 1958 3502 5291 6894 8149 9858
0999 1981 3554 5313 6989 8166 9859
1021 1982 3569 5334 7256 8253
1067 2163 3636 5545 7341 8308
1150 2314 3758 5679 7487 8313
1241 2368 3842 6112 7516 8497
1267 2522 3997 6313 7557 8571

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:18/11/22

DAY - ROSA SERIES Dr No:161
1st Prize Rs.100000/- 926567
2nd Prize Rs.7000/- 77101
3rd Prize Rs.3500/-
16134 22265 29159 47147 49902
60622 64052 81879 83627 88996
4th Prize Rs.200/-
1831 2073 2333 2399 5761 6254 7852
8177 9584 9706
5th Prize Rs.100/-
2749 2810 3322 5219 5752 5921 6079
6968 7210 8759
6th Prize Rs.50/-
0089 1452 2154 3740 5097 7490 9162
0214 1590 2172 3766 5212 7565 9220
0267 1646 2315 3780 5243 7670 9247
0315 1668 2543 3818 5480 8264 9253
0412 1697 2759 3877 6100 8319 9272
0669 1698 2848 3930 6468 8499 9472
0751 1776 2889 4130 6531 8540 9898
0752 1807 3000 4248 6561 8559 9917
0770 1809 3115 4296 6623 8655 9930
0865 1844 3205 4387 6855 8675 9989
0945 1917 3408 4631 6936 8760
1001 1966 3446 4806 6999 8784
1187 2064 3466 4882 7002 8852
1323 2135 3649 5053 7089 8954
1446 2143 3734 5094 7363 9030

DAY - DEER SERIES Dr No:161
1st Prize Rs.100000/- 246495
2nd Prize Rs.7000/- 96859
3rd Prize Rs.3500/-
00394 04410 08882 30226 39167
39518 47155 72892 83185 91804
4th Prize Rs.200/-
0061 2091 2385 3112 3698 4939 5869
6315 6931 9689
5th Prize Rs.100/-
0054 0475 1207 3378 5491 5828 6815
6934 6991 8029
6th Prize Rs.50/-
0011 1438 3317 4528 6923 8159 9134
0237 1615 3350 4545 7116 8211 9190
0242 1617 3357 4660 7297 8378 9378
0248 1820 3362 4667 7299 8380 9432
0445 1822 3586 4772 7398 8435 9472
0679 2417 3696 5295 7545 8513 9608
0740 2438 3770 5482 7564 8648 9770
0800 2529 4013 5667 7620 8725 9786
0844 2548 4035 5668 7723 8727 9893
0907 2657 4102 5990 7801 8862 9974
1019 3036 4191 6010 7825 8923
1035 3182 4249 6023 7899 8971
1101 3186 4272 6311 7955 9070
1140 3239 4369 6323 8093 9098
1414 3285 4415 6842 8132 9106

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:18/11/22

DAY - THANGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 449278
2nd Prize Rs.7000/- 81488
3rd Prize Rs.3500/-
00788 01260 04704 23287 43380
77515 78608 82536 85429 86569
4th Prize Rs.200/-
0229 1994 2846 2945 3592 3974 5647
6555 8425 8802
5th Prize Rs.100/-
0266 0455 2230 3281 4721 4955 6775
7447 8943 9055
6th Prize Rs.50/-
0169 1964 3593 5740 6988 7920 9401
0205 2346 3724 5756 7000 7932 9484
0574 2490 3982 5772 7032 7958 9497
0794 2586 4008 6056 7038 8231 9669
0867 2622 4034 6079 7047 8338 9699
0922 2832 4096 6194 7070 8358 9718
1057 2890 4501 6213 7087 8457 9728
1150 3095 4611 6324 7303 8473 9760
1160 3116 4660 6387 7346 8519 9837
1406 3247 4678 6409 7365 8599 9895
1410 3316 4757 6498 7402 8863
1436 3441 4810 6504 7424 8918
1558 3445 4956 6536 7459 9258
1678 3450 5242 6562 7713 9282
1912 3560 5560 6717 7739 9313

DAY - VAIRAM SERIES Dr No:20
1st Prize Rs.50000/- 658513
2nd Prize Rs.7000/- 19375
3rd Prize Rs.3500/-
14174 18153 30947 45874 48964
60248 66789 70499 77502 94944
4th Prize Rs.200/-
1826 2185 2298 2567 5199 5352 6164
8137 8349 9433
5th Prize Rs.100/-
0057 0893 3154 3712 4524 7843 8178
8265 8843 9108
6th Prize Rs.50/-
0225 1638 3301 4541 6060 7646 8949
0253 1903 3437 4667 6140 7822 9139
0327 1909 3526 4963 6398 7906 9264
0345 1920 3549 4971 6493 8065 9286
0744 2084 3595 5035 6610 8139 9450
0803 2226 3623 5051 6802 8143 9525
0920 2233 3661 5053 6889 8291 9808
0933 2553 3745 5124 6918 8336 9881
1148 2884 3846 5283 7010 8523 9889
1213 2916 3863 5369 7290 8551 9908
1330 3073 3870 5399 7480 8720
1401 3078 3972 5700 7501 8791
1563 3126 4025 5745 7516 8801
1600 3161 4103 5766 7537 8890
1602 3220 4280 5813 7557 8925

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:18/11/22

DAY - NALLANERAM SERIES Dr No:161
1st Prize Rs.50000/- 233521
2nd Prize Rs.7000/- 32297
3rd Prize Rs.3500/-
23951 33582 45316 47321 53910
69380 72234 74712 76943 90736
4th Prize Rs.200/-
0295 0817 1543 2380 2517 3491 4671
7546 7558 9688
5th Prize Rs.100/-
0107 1407 2591 5155 5435 6232 7247
7668 7836 8712
6th Prize Rs.50/-
0015 1379 2529 3909 5241 7046 8827
0050 1422 2683 3953 5338 7178 9287
0260 1486 2720 3956 5448 7429 9394
0483 1499 2755 3994 5465 7440 9417
0536 1506 2835 4156 5594 7505 9422
0637 1568 2944 4347 5771 7815 9480
0703 1572 2973 4437 5915 7995 9488
0863 1602 2985 4576 6053 8016 9694
0874 1873 3132 4727 6134 8069 9888
0910 1953 3297 4823 6183 8092 9901
1009 2031 3358 4858 6308 8163
1180 2146 3415 4902 6532 8256
1198 2360 3468 4979 6649 8274
1286 2430 3589 5027 6733 8345
1356 2442 3679 5239 7018 8673

DAY - MANI SERIES Dr No:20
1st Prize Rs.50000/- 435212
2nd Prize Rs.7000/- 94380
3rd Prize Rs.3500/-
15481 30622 37066 42127 60126
62938 67948 74202 83637 89998
4th Prize Rs.200/-
0627 0844 2906 4547 5433 5440 5603
5652 6729 7525
5th Prize Rs.100/-
0710 0762 1397 2141 2519 4853 6453
6521 8001 8698
6th Prize Rs.50/-
0136 1543 2806 4245 5777 7013 8711
0138 1849 2933 4291 5804 7033 8900
0188 2090 3126 4317 5834 7184 9176
0534 2172 3171 4401 5922 7230 9316
0539 2218 3176 4541 6055 7398 9332
0542 2345 3201 4908 6056 7572 9600
0603 2361 3290 4942 6128 7801 9703
0625 2441 3348 4946 6131 7810 9755
0659 2446 3503 5067 6149 7898 9812
1013 2505 3583 5189 6250 8073 9889
1050 2522 3588 5304 6266 8196
1129 2664 3730 5306 6313 8259
1299 2718 3793 5390 6471 8306
1431 2769 3870 5470 6873 8339
1510 2793 4243 5582 6896 8432

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:18/11/22

DAY - KUMARAN SERIES Dr No:161
1st Prize Rs.50000/- 128733
2nd Prize Rs.7000/- 25808
3rd Prize Rs.3500/-
04056 05871 09894 11718 36017
38354 61377 80822 82894 95263
4th Prize Rs.200/-
0569 0694 2303 3022 3141 3268 4051
4717 6888 8647
5th Prize Rs.100/-
0400 0799 1420 3957 4115 6107 6133
6297 7062 7263
6th Prize Rs.50/-
0121 1302 2374 3727 5547 7507 9168
0166 1333 2377 3750 5579 7557 9191
0171 1338 2378 3805 5811 7625 9223
0190 1402 2578 4340 6031 7680 9366
0207 1428 2630 4396 6117 7747 9395
0228 1520 2821 4414 6269 7766 9493
0260 1684 2929 4634 6323 7830 9638
0298 1728 3102 4725 6494 7840 9713
0299 1741 3170 4754 6517 7849 9745
0380 1827 3171 4833 6608 8002 9964
0501 2095 3222 4896 6846 8042
0642 2114 3272 5044 7070 8220
0659 2228 3274 5124 7262 8469
0708 2263 3358 5276 7269 8711
0824 2341 3450 5539 7415 8979

DAY - VISHNU SERIES Dr No:161
1st Prize Rs.50000/- 742416
2nd Prize Rs.7000/- 52843
3rd Prize Rs.3500/-
07756 08318 19214 38380 43522
51156 55545 56666 59737 61680
4th Prize Rs.200/-
0621 1690 1907 2736 5507 7707 8485
9277 9317 9560
5th Prize Rs.100/-
0928 4606 4698 7622 7773 8170 8682
8819 9456 9495
6th Prize Rs.50/-
0009 1287 2742 3998 5864 7220 8748
0174 1544 2779 4186 5892 7227 8907
0186 1548 2796 4420 6039 7257 9293
0387 1935 3039 4459 6155 7399 9439
0513 1995 3047 4720 6243 7409 9498
0525 2047 3061 4803 6398 7559 9548
0539 2160 3130 4820 6468 7647 9638
0753 2193 3351 4877 6510 7908 9802
0758 2210 3438 5033 6768 7986 9842
0766 2214 3625 5173 6815 8219 9902
0853 2240 3638 5421 6828 8249
1037 2265 3754 5519 6850 8413
1087 2366 3836 5671 6986 8640
1235 2376 3858 5705 7111 8697
1253 2722 3901 5771 7141 8724

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:18/11/22

SWARNALAXMI SERIES Dr No:161
1st Prize Rs.50000/- 719635
2nd Prize Rs.7000/- 65995
3rd Prize Rs.3500/-
19365 19992 21283 32108 43339
54399 65532 76427 87659 98900
4th Prize Rs.200/-
0999 2624 2922 4312 4528 4612 6534
6640 6732 9302
5th Prize Rs.100/-
0993 1702 3223 6316 8482 9010 9091
9172 9678 9855
6th Prize Rs.50/-
0028 1572 2957 5311 6843 7858 8648
0083 1655 3071 5585 6869 7883 8743
0101 1740 3253 5841 6943 7968 8865
0123 1787 3659 5918 7178 8074 9210
0354 2016 3795 6059 7245 8135 9281
0490 2143 4136 6154 7328 8190 9497
0536 2264 4499 6190 7340 8255 9665
0678 2318 4511 6282 7388 8267 9848
0931 2322 4764 6355 7391 8413 9871
1051 2457 4787 6542 7460 8458 9953
1131 2631 4956 6545 7461 8469
1225 2681 5068 6630 7576 8475
1315 2768 5201 6649 7738 8513
1362 2906 5222 6713 7825 8530
1457 2940 5253 6802 7839 8618

DAY - LION SERIES Dr No:20
1st Prize Rs.50000/- 153820
2nd Prize Rs.7000/- 42712
3rd Prize Rs.3500/-
18144 18976 29205 31348 42526
53390 64519 75419 86420 97537
4th Prize Rs.200/-
1843 2151 3814 3963 4962 6249 6518
7053 7720 7835
5th Prize Rs.100/-
1047 2835 3902 4063 4710 5736 6314
6560 7531 9782
6th Prize Rs.50/-
0012 1538 3243 5131 6605 7592 8798
0019 1678 3330 5160 6725 7651 8799
0612 1820 3433 5390 6869 7728 8865
0618 1943 3609 5402 7066 7755 9127
0629 2046 3639 5592 7096 7838 9204
0684 2115 3864 5672 7115 7907 9293
0712 2129 4413 5678 7122 8225 9309
0903 2225 4470 5681 7158 8260 9344
1080 2266 4472 5699 7245 8390 9470
1208 2271 4569 5707 7346 8469 9677
1289 2304 4625 5801 7519 8539
1295 2504 4803 5935 7568 8678
1366 2684 4918 6132 7582 8718
1483 2823 4948 6369 7587 8782
1525 3111 5000 6409 7591 8789

# రమణను ప్రశ్నించిన ఇడి

>> విచారణకు వెళ్లిన వెంటనే ఆయన ఆయాసంగా కనిపించి మంచి నీళ్లు అడిగారు. ఈడీ అధికారులు ఇచ్చిన నీళ్లు తాగిన తరువాత కూడా ఆయన కొంత తేరుకోలేదు. దాదాపు రెండు గంటల పా టు ఈడీ కార్యాలయంలో రమణ వుండగా ఆయాసంతో ఇబ్బంది పడుతుండడంతో ఈడీ అధికారులు విచారణను కొంత ఆలస్యం చేశారు. ఆ తరువాత రమణను వి చారించేందుకు ఈడీ అధికారులు సిద్ధమవుతుండగా తనకు కళ్లు తిరుగుతున్నాయని, ఆయాసంగా వుందని చెప్పడంతో ఈడీ అధికారులు వెంటనే రమణను హైదర్‌గూడ లోని అపోలో ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులు రమణను మరో ఆసుపత్రికి తరలించారు. గతంలో చీకోటి ప్రవీణ్‌తో కలిసి రమణ విదేశాలకు వెళ్లినట్లు ఈడీ తన విచారణలో తేల్చినట్లు తెలిసింది. ఇందులో భాగంగానే ఆయనను విచార ణకు పిలిచినట్లు తెలుస్తోంది. ప్ర వీణ్‌తో కలిసి విదేశాలకు వెళ్లిన సమయంలో రమణ అక్కడి క్యాసినోలలో పాల్గొని పెద్ద ఎత్తున డబ్బులను ఖర్చు చేసినట్లు ఈడీ అభియోగం. ఈ సందర్భంగా ఫెమా నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని, డబ్బులు హవాలా రూపంలో విదేశాలకు తరలించారని కూడా ఈడీ అభియోగంలో మరో ముఖ్యాంశం. వీటిపై రమణను విచా రించేందుకు దిగిన ఈడీ అధికారులు ఆయన అనారోగ్యానికి గురవడంతో ఆరోగ్యం కుదుట పడడంతో మళ్లీ విచారించాలని నిర్ణయించారు.

**తలసాని పిఎ హరీష్‌కు ఈడీ తాఖీదులు...?**

ఇదిలావుండగా క్యాసినో వ్యవహారంలో మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ పిఎ హరీష్‌కు ఈడీ తాఖీదులు జారీ చేసిందని తెలిసింది. ఒకటి రెండు రోజుల్లో ఆయనను విచారించే వీలుందని సమాచారం. మరోవైపు ఈడీ నుంచి తనకు ఎలాంటి తాఖీదులు అందలేదని మెదక్ జిల్లా డిసిసిబి ఛైర్మన్ దేవేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు ఆయన తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ తనకు చీకోటి ప్రవీణ్ స్నేహితుడని, చాలా కాలంగా పరిచయం వుందని, తాను విదేశాలకు వెళ్లిన మాట నిజ మేనని, క్యాసినోలకు హాజరైన విషయం కూడా వాస్తవమేనని ఆయన తెలిపారు. అయితే ఇందులో ఎలాంటి తప్పు లేదని ఆయన తెలిపారు. తాను నేపాల్‌కు హెలికాప్ట ర్‌లో కుటుంబంతో కలిసి వెళ్లానని, అక్కడి పుణ్యక్షేత్రాలను సందర్శించానని ఇందులో ఎవరికీ ఎలాంటి అభ్యంతరాలు వుండాల్సిన అవసరం లేదని ఆయన వెల్లడించారు. చీకోటి ప్రవీణ్ క్యాసినో వ్యవహారంలో తనకు ఈడీ నుంచి ఎలాంటి తాఖీదులు రాలేదని, ఈ విషయమై మీడియాలో వస్తున్న వార్తలు అబద్ధమని ఆయన ఖండించారు.

# అరవింద్ ఇంటిపై దాడి

>>ఘటన జరిగిన సమయంలో ఎంపి అర్వింద్ హైదరాబాద్‌లో లేరు. నిజామాబాద్‌లో కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఉన్నారు. ఘటన అనంతరం బిజెపి కార్యకర్తలు పెద్దఎత్తున అరవింద్ ఇంటికి చేరుకుని టిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అలాగే వెస్ట్‌జోన్ డిసిపి జోయల్ డేవిస్ బంజారా హిల్స్‌లోని ఎంపి ఇంటికి చేరుకుని ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.

**బంజారాహిల్స్‌పిఎస్‌లో ఫిర్యాదు చేసిన అరవింద్ తల్లి**

ఎంపి అరవింద్ ఇంటిపై దాడి ఘటన రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. ఈఘటనపై అర్వింద్ తల్లి డి.విజయలక్ష్మీనమ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆమె తరపున పర్సనల్ అడ్వకేట్లు, మేనేజర్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.

## మాజీ మంత్రి నారాయణ ఇంట్లో ఎపి సిఐడి విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్18:** హైదరాబాద్‌లో టిడిపి నేత, ఏపీ మాజీ మంత్రి నారాయణ నివాసంలో ఏపీ సిఐడీ విచారణ జరిగింది. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తిరిగి మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదింటి వరకు నారాయణను ప్రశ్నించారు. ప్రస్తుతం ఆయన కూకట్‌పల్లి లోధా బెలేజాలోని కూతురు నివాసంలో ఉండటంతో అధికారులు అక్కడికి వెళ్లి విచారణ చేపట్టారు. ఏపీ రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు మాస్టర్ ప్లాన్‌లో అవకతవకలపై అధికారులు విచారణ జరిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణను పలు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. ఆయనకు 160 సీఆర్పీసీ కింద ఇప్పటికే అధికారులు నోటీసు ఇచ్చారు. అలైన్‌మెంట్ మార్చడంతో రామకృష్ణా హౌసింగ్,హెరిటేజ్ ఫుడ్స్, ఎల్‌ఈపీఎల్ ప్రాజెక్ట్స్, లింగమనేని అగ్రికల్చర్ ఫామ్స్, జయని ఎస్టేట్‌కు లబ్ధి చేకూర్చాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఫిర్యాదుపై సీఐడీ దర్యాప్తు చేపట్టింది.

పత్రికా ప్రకటన
మహబూబ్‌నగర్ మండలం మరియు జిల్లా ఎదిర రెవెన్యూవార్డు వద్ద సర్వే నెం.677లో భూమికి సంబంధించినది
ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియపర్చునది ఏమనగా, నా క్లయింట్లు 1) కర్నె రాములు అలియాస్ బోడరాములు తండ్రి కర్నె సర్వయ్య అలియాస్ సర్వడు, 2) కర్నె లక్ష్మయ్య అలియాస్ బోడ లక్ష్మయ్య తండ్రి కర్నె సర్వయ్య అలియాస్ సర్వడు, ఇద్దరి నివాసము ఎదిర, మహబూబ్‌నగర్ జిల్లా, ఎదిర శివారులో గల భూమి సర్వే నెం.677 విస్తీర్ణము 16-38 గుంIలు గల భూమిపై రక్షిత కౌలుదారులుగా హక్కులు కలిగియున్నారు. సదరు భూమి పట్టాదారులైన యం.డి.ఖాజా బషీరోద్దీన్ తండ్రి మహబూబ్ హుస్సేన్ మరియు మహ్మద్ ఖాజా మునీరుద్దీన్ తండ్రి మహబూబ్ హుస్సేన్ పట్టాదారులు కలిసి కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై తప్పుడు రికార్డులను సృష్టించారు. మరియు రికార్డుల నుండి రక్షిత కౌలుదారుల పేరును అక్రమంగా తొలగింపజేసారు. మరియు నా క్లయింట్లకు (టెనెంట్‌దార్లకు) తెలియకుండ అట్టి భూమిలో వెంచర్‌ను చేసినారు. అట్టి విషయమును తెలుసుకొని జిల్లా కోర్టు మహబూబ్‌నగర్ నందు నా క్లయింట్లు దావా O.S.No.44/2021 ను వేసినారు. ప్రస్తుతము ఇట్టి కేసు కోర్టు నందు నడుస్తుంది. మరియు ఇట్టి భూమిపై ఖాజా బషీరోద్దీన్ మరియు పట్టాదార్లపై రూరల్ పి.యస్. మహబూబ్‌నగర్ నందు F.I.R.No. 672/2022 గా కేసు నమోదైయున్నది. కావున ఇట్టి భూమి సర్వే నెం.677 విస్తీర్ణము ఎII16-38 గుంIల భూమిని గాని, ఇట్టి భూమిపై చేసిన వెంచర్‌లోని ప్లాట్లు కొనుగోలు కాని, అమ్మడం గాని చేయరాదు. ఒకవేళ ఎవరైన కొనుగోలు చేసిన, అమ్మినచో అట్టిదానిని కొన్నవారు మరియు అమ్మినవారు శిక్షార్హులు కాగలరు. ఆ తరువాత ఉత్పన్నమయ్యే అన్నీ పర్యావసానాలకు వారే బాధ్యత వహించగలరు.
ఇట్లు
(క.కిషన్ రావు) బి.యస్.సి., యల్.యల్.బి., హైకోర్టు అడ్వకేట్
ఇంటి నెం.8-7-89/283/1, ప్లాట్ నెం.53, శ్రీసాయి బాలాజీ కాంప్లెక్స్, చైతన్యనగర్ రోడ్డు, రోడ్డు నెం.1, బి.యన్.రెడ్డి, హైదరాబాద్-500079. సెల్ నెం.9346965835

## వారం - వర్జ్యం

19-11-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
దశమి ఉ.06-30; ఉత్తర రా.09-30
వర్జ్యం ఉ.06-11ల
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. దేశాంతర ప్రయాణం వాయిదా పడుతుంది.

**వృషభం:** వివాదాలు సమసిపోతాయి. సాహితీ సమావేశాల్లో పాల్గొంటారు.

**మిథునం:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. వాహన యోగం.

**కర్కాటకం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రయాణం లాభిస్తుంది.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**కన్య:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. సన్నిహితుల సహకారంతో పనులు పూర్తి.

**తుల:** వృధా కాలక్షేపం చేస్తారు. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**వృశ్చికం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.


**ధనుస్సు:** భూ వివాదాలు తీరుతాయి. స్త్రీలకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**మకరం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు. గృహ ప్రాప్తి.

**కుంభం:** అదనపు ఆదాయ మార్గాలు లభిస్తాయి. ఖర్చులు కూడా ఎక్కువుంటాయి.

**మీనం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 64.21కోట్లు
మరణాలు-66.22 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 654
మరణాలు - 5

**తెలంగాణలో**
తాజా కేసులు- 8
మృతులు -0

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 289, పేజీలు : 10+4 వెల : 6.50

మాజీమంత్రి నారాయణను ప్రశ్నించిన సిఐడి 2లో
రాజీవ్ హంతకుల విడుదలపై కేంద్రం రివ్యూ పిటిషన్ 5లో

## చీకోటి క్యాసినోపై రమణను ప్రశ్నించిన ఇడి



### అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిక

### మంత్రి తలసాని పిఎకూ తాఖీదులు

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన చీకోటి ప్రవీన్ క్యాసినో వ్యవహారంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) విచారణ కొనసాగుతూనే వుంది. నాలుగు నెలల క్రితం చీకోటి ప్రవీణ్ సహా అతని అనుచరులను విచారించిన ఈడీ అనంతరం ఈ దర్యాప్తుకు కొంతకాలం విరామం ఇచ్చి బుధవారం నుంచి మళ్లీ విచారణను చేబట్టడం తెలిసిందే. బుధవారం నాటి విచారణలో రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ సోదరులు మహేష్ యా దవ్, ధర్మేంద్ర యాదవ్‌లను సుదీర్ఘంగా విచారించడం తెలిసిందే. గురువారంనాడు ఇదే కేసులో టాలీవుడ్ డైరక్టర్ పూరీ జగన్నాథ్, నిర్మాతగా మారిన ఒకప్పటి హీరోయిన్ చార్మికౌర్‌ను, అనంతపురం జిల్లాకు చెందిన వైఎస్సార్సీ ఎంఎల్‌ఎ గురునాథ్ రెడ్డిలను విచారించడం తెలిసిందే. కాగా మూడవ రోజు విచారణకు టిఆర్‌ఎస్ ఎంఎల్‌సి రమణ ఈడీ ఎదుట హాజరయ్యారు. అయితే ఆయన విచారణ మొదలు కాకుండానే వున్నట్లుండి తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. రమణ ఇటీవలే గుండెకు సంబంధిం చిన ఆపరేషన్ చేయించుకున్నారు. ఇదే సమయంలో ఈడీ కార్యాలయంలోని మూడవ అంతస్తుకు లిఫ్టులో వెళ్లకుండా మెట్లుఎక్కి వెళ్లారు. ≫2

## ప్రజాస్వామ్యంలో దాడులా?



### అర్వింద్ ఇంటిపై దాడిపట్ల గవర్నర్ తమిళిసై సీరియస్

### నివేదిక ఇవ్వాలని డిజిపికి ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు18:** రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, టిఆర్‌ఎస్ ప్రభుత్వంమధ్య వివాదం మరింత ముదిరింది. బిజెపిఎంపీఅర్వింద్ ఇంటిపై టిఆర్‌ఎస్ కార్యకర్తల దాడిమీద గవర్నర్ తమిళిసై స్పందించారు. ఈదాడిని సీరియస్‌గా తీసుకున్న గవర్నర్.. సమగ్రమైన నివేదిక ఇవ్వాలని డిజిపి మహేందం రెడ్డిని ఆదేశించారు. ఎంపీ నివాసంపై దాడి చేసి ధ్వంసం చేయడంపై గవర్నర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటులేద న్నారు. ఎంపీ నివాసంలో కుటుంబ సభ్యులను, ఇంటి పనిమనిషిని బెదిరించడం, భయపెట్టడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు.

**అసెంబ్లీ ఆమోదించిన బిల్లుపై అసంతృప్తి..**
**హారీష్‌రావును రాజ్‌భవన్‌కు రమ్మన్న గవర్నర్**

తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు ఆమోదముద్ర వేసే విషయంలో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆచితూచి వ్యవహరిస్తున్నారు. పలు బిల్లులకు ఆమోదం తెలపకుండా తన వద్దే ఉంచుకుంటున్నారు. పూర్తి క్లారిటీ ఉంటేనే ఆమోదిస్తున్నారు. ఈ క్రమంలో... రాజ్‌భవన్‌కు రావాలంటూ తాజాగా ఆరోగ్యశాఖ మంత్రి హారీశ్‌రావుకు పిలుపు వచ్చింది, మెడికల్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగ విరమణ వయస్సు ను పెంచుతూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లుపై తమిళిసై అసంతృప్తితో ఉన్నారు.
టీచింగ్ స్టాఫ్‌తో పాటు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పోస్టుల రిటైర్మెంట్ వయస్సు ను పెంచడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం ≫2



## ప్రైవేటు రాకెట్ ప్రయోగం సక్సెస్

### ఐదు నిముషాల్లోనే గమ్యానికి దూసుకెళ్లిన విక్రమ్-ఎస్

### స్కై'రూట్'లోకి మరిన్ని సంస్థలు

### తెలుగు బిడ్డల ప్రతిభాపాటవం

**శ్రీహరికోట, నవంబరు18, ప్రభాతవార్త:** ఐదున్నర దశాబ్ధాల భారత అంతరిక్ష పరిశోధనలో శుక్రవారం ఒక సరికొత్త మలుపు చోటు చేసుకుంది. ఇప్పటిదాకా ఇస్రో మాత్రమే రాకెట్లను తయారు చేసి ప్రయోగిస్తోంది. అయితే శుక్రవారం ఒక ప్రైవేటు కంపెనీ మొట్టమొదటి సారి రాకెట్‌ను తయారు చేసి విజయవంతంగా ప్రయోగించింది. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ విక్రమ్-ఎస్ పేరుతో ఈ రాకెట్‌ను నిర్మించింది. రెండేళ్ల క్రితం భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రైవేటు సంస్థలను రాకెట్ల తయారీలోనూ భాగస్వామ్యం చేయాలని ఇచ్చిన పిలుపు మేరకు ఈ ప్రయోగం జరిగింది. అయితే స్కైరూట్ సక్సెస్‌తో ఇదే మార్గంలో వందకు పైగా స్టార్టప్‌లు ఇస్రోతో ఒప్పందా నికి సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికి 15 ఒప్పందాలు కుదిరినట్లు శుక్రవారం కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ప్రకటించారు. అంతరిక్ష పరిశోధన చరిత్ర కొత్త అధ్యాయంలో ప్రవేశించినట్లు ఆయనపేర్కొన్నారు. స్కైరూట్ ప్రతిని ≫2

## ఎంపి అర్వింద్ ఇంటిపై దాడి

### కిటికీ అద్దాలు, ఫర్నీచర్ ధ్వంసం

### టిఆర్‌ఎస్ కార్యకర్తలపై పిఎస్‌లో ఫిర్యాదు



**హైదరాబాద్, నవంబరు 18,ప్రభాతవార్త:** బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ ఇంటిపై టిఆర్‌ఎస్ కార్యకర్తలు దాడిచేశారు. హైదరాబాద్ ఎమ్మెల్యేకాలనీలోని ఆయన నివాసాన్ని ముట్టడించారు. ఈసంద ర్భంగా ముట్టడి కాస్తా ఉద్రిక్తత దారితీసింది. అరవింద్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఇంటిలోని అద్దాలు, ఫర్నీచర్‌ను ధ్వంసంచేశారు. ఇటీవల ధర్మపురి అరవింద్ కవిత పార్టీ మారతారని చెప్పడంతో పాటు ఆయన మరికొన్ని అనుచిత వాఖ్యలు చేశారంటూ టిఆర్‌ఎస్ కార్యకర్తలు ఆరోపించారు.
ఈక్రమంలోనే దాడి జరిగినట్లు తెలుస్తుంది. ఈసందర్భంగా ఆందోళన చేస్తున్న వారిలో 30మందిని పోలీసులు అరెస్ట్ చేసి బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ పిఎస్‌లకు తరలించారు. ≫2

## బిజెపి కీలక నేత సంతోష్‌కు సిట్ నోటీసులు

### 21న కమాండ్ కంట్రోల్‌కు రావాలని సూచన

### ఎమ్మెల్యేలకు ఎర కేసులో దర్యాప్తు ముమ్మరం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు18:** ఎమ్మెల్యేలకు ఎర కేసులో సిట్ దర్యాప్తు వేగవంతం చేసింది. ఈ వ్యవహారంలో సంబంధం ఉన్నట్లుగా భావిస్తున్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌కు సిట్ అధికారులు సీఆర్‌పీసీ 41ఏ నోటీసులు జారీ చేశారు. కమాండ్ కంట్రోల్‌లోని సిట్ కార్యాలయంలో ఈనెల 21న ఉదయం 10-30 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఒకవేళ విచారణకు హాజరుకాకపోతే అరెస్ట్ చేస్తామని తెలిపారు. ఈ వ్యవహారంలో గురువారం నాడు కరీంనగర్‌కు చెందిన ≫2



వార్త

ఉదయించే సూర్యునివలె మంచితనం ఎప్పుడూ ప్రకాశిస్తూ ఉంటుంది.

-ఎమెసెన్‌బర్గ్

– డాల్వి

# మాంద్యం అంచున బ్రిటన్


ఒకప్పుడు ప్రపంచదేశాల్లో సగానికిపైగా ప్రాంతాలను పాలించిన రాజరికవ్యవస్థ ఉన్న రాజ్యం నేడు ఆర్థిక అస్థిరతతో కొట్టుమిట్టాడుతోంది. ఐదేళ్లలోనే నలుగురు ప్రధానమంత్రులను కూడా చవిచూసిన బ్రిటన్‌లో ఆర్థిక సుస్థిరత మచ్చుకైనా కనిపించడంలేదంటే ఎవ్వరికీ నమ్మశక్యంగాలేదు. కానీ వాస్తవానికి ఇదేనిజం. ద్రవ్యోల్బణం ఆ దేశంలో ప్రస్తుతం చుక్కలనంటింది. 41 ఏళ్ల గరిష్టానికి అంటే 11శాతానికిపైగా నమోదైంది. ఒక్కనెలలోనే ఇలా ఉందంటే ధరల పెరుగుదల ఏస్థాయిలో ఉందో అవగతం అవుతుంది. ప్రధానులు మారినప్పుడల్లా ఇచ్చే హామీలు కొన్ని బ్రిటన్ ఆర్థికవ్యవస్థకు చేటుతెస్తున్నాయని చెప్పడంలో ఎలాంటి అనుమానంలేదు. ఆరువారాలు మాత్రమే ప్రధాన మంత్రిగా ఉన్న మాజీ విదేశాంగమంత్రి లిజ్‌ట్రస్ హయాంలో 45శాతం పన్నుల తగ్గింపు వంటి అంశాలు ఎంతో ప్రతికూలతను తెచ్చిపెట్టాయి. మార్కెట్లు ఒక్కసారిగా కుదుపునకులోనయ్యాయి. స్టాక్‌మార్కెట్లకుసైతం భారీ నష్టాలు సంభవించాయి. గతప్రధాని ఇచ్చిన ఎన్నికల హామీ పన్నుల్లో కోతవిధిస్తామన్న భరోసా బ్రిటన్ ఖజానాకు 45 బిలియన్ పౌండ్లమేర భారంగా మారింది. అందువల్లనే ప్రస్తుత ప్రధానిగా పగ్గాలుచేపట్టిన మాజీ ఆర్థికమంత్రి రిషిసునక్ లిజ్‌ట్రస్ విధానాలన్నింటినీ నిలిపివేసారు. పన్నులకోత హామీపై యుటర్న్ తీసుకోవడంతో పాటు ప్రభుత్వ వ్యయాన్ని కూడా తగ్గించేందుకు ఉపక్రమించారు. వ్యయంలో కోత విధించడం ద్వారా 30 బిలియన్ పౌండ్లను ఖజానాకు ఆదాచేయాలన్న లక్ష్యంగా ఉంది. అలాగే పన్నులను పెంచడంద్వారా మరో 24 బిలియన్ పౌండ్లు రాబట్టేయోచనలో ఉన్నారు. ఇక ఇంధన కంపెనీలకు వచ్చే లాభాలపై విండ్‌ఫాల్‌ట్యాక్స్‌ను పెంచాలని కూడా నిర్ణయించారు. వీటన్నింటిద్వారా అప్పటికప్పుడు ఆర్థిక వ్యవస్థ స్థిరపడుతుందని కూడా చెప్పలేం. అయితే ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర కారణంగా బ్రిటన్‌కు ఇంధనభారం పెరిగింది. ఫలితంగా ధరలు ఆకాశాన్ని తాకాయి. మరోపక్క ఇన్వెస్టర్లలో విశ్వాసం కూడా సడలింది. దీనివల్ల విధిగా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ జోక్యం అనివార్యమైంది. డాలరుతో పౌండ్ విలువలు గరిష్టస్థాయికి క్షీణించిపోవడంవల్లనే సెంట్రల్‌బ్యాంకు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. దీనివల్లనే ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు సామాన్య, మధ్యతరగతి ప్రజలు పిల్లలకు స్కూళ్లలోఉచిత భోజనం స్కీంను కూడా విస్తరించాలని కోరుతున్నారు. అయితే వనరులు ఇపుడు పరిమితంగా ఉండటంతో రిషి సునక్‌కు బ్రిటన్ ఆర్థికవ్యవస్థను ముందు గాడిలోపెట్టే ప్రధాన బాధ్యతలు భుజానికెత్తుకున్నారని ప్రస్తుత కార్యాచరణ చెపుతోంది. అన్నివిధాలా చర్యలు తీసుకున్నప్పటికీ బ్రిటన్ బడ్జెట్‌లో 40 బిలియన్‌పౌండ్లు లోటు కనిపిస్తోంది. ఈ లోటునుభర్తీ చేసేందుకు ఎగుమతులు పెంచాలి, ఇన్వెస్టర్లలో విశ్వాసం పెంపొందించి పెట్టుబడులను రాబట్టుకోవాల్సిన అవసరంఎంతైనా ఉంది. అలాగే విదేశీ వీసాలు పెంపుతో మేధావులను రప్పించుకోవడంద్వారా ఉత్పత్తిరంగానికి, సేవలరంగానికి మరికొంత ఊతం ఇచ్చే విధంగా సునక్ ప్రణాళికలు ఉండాలి. ప్రస్తుతం బ్రిటన్ ఆర్థిక ఉత్పత్తి అంటే రాబడులపరంగా భారీగా పతనం అయింది. మూడోత్రైమాసికంలోనే 0.2శాతంగా ఉంది. మరోరెండేళ్లపాటు మాంద్యం అంచున బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ కొనసాగుతుందని సెంట్రల్ బ్యాంక్ ఇప్పటికే ప్రకటించింది. ప్రభుత్వ రుణాన్నికూడా తగ్గించాల్సిన అవసరం ఉంది. కొవిడ్ అనంతర పరిణామాలతో జిడిపిలో 98 శాతం ప్రభుత్వ రుణమేఉంది. అందువల్లనే ఇపుడు కార్పొరేట్ రంగంపై దృష్టిపెట్టారు. 25నుంచి 35శాతం వరకూ పెంచేందుకు నిర్ణయించారు. 2024నుంచి 2028 వరకూ పెంచితే కొంత ఊరట కలుగుతుంది. అలాగే విద్యుత్ ఉత్పత్తిదారులు కూడా కొంత తాత్కాలిక సుంకం 45 శాతం చెల్లించాల్సి ఉంటుంది. ఈపన్నుల రూపంలో వచ్చే ఏడాది 14 బిలియన్ పౌండ్లు పెరుగుతాయని అంచనా. మొత్తంగా ఆర్థికవ్యవస్థ క్రమేపీ కోలుకోవాలంటే ప్రస్తుతం బడ్జెట్‌లో మార్పులు కోతలు అనేకం రావాలి. అత్యవసరంగా 30 బిలియన్ పౌండ్లు ప్రభుత్వ వ్యయంలో కోత విధించడంతోపాటు పన్నులపెంపు ద్వారా 24 బిలియన్ పౌండ్లు రాబట్టే ప్రణాళికలతో బడ్జెట్ రూపొందించారు. ఈ పన్నులపెంపు మొత్తం సంపన్నులపైనే ఉంటుండటంతో కొంతమేర ప్రజలనుంచి ప్రస్తుత ప్రధానిపై నిరసన తగ్గే అవకాశం కూడా లేకపోలేదు. బడ్జెట్ పార్లమెంటు ఆమోదం పొందడంతోపాటు ప్రజామోదం కోసం కొన్ని సంక్షేమాలు కూడా తప్పనిసరి అవుతాయి. ఇన్వెస్టర్లలో విశ్వాసం పెరిగితేనే మళ్లీ భారీస్థాయి పెట్టుబడులను రాబట్టుకోవచ్చు. ఇపుడున్న పరిస్థితుల్లో ఇంధన కంపెనీలు మినహా బ్రిటన్‌లో మరెవ్వరికీ ఆశించినస్థాయిలో ఆర్థిక పరిపుష్టి కూడా లేదని తెలుస్తోంది. అలాగేబ్రిటన్ గడచిన 15ఏళ్లుగా రుణభారం తగ్గించుకోవాలని చూసినా ఎక్కడా తగ్గలేదు. ఆదేశ జిడిపిలో రుణనిష్పత్తి 98శాతానికి చేరిందంటే ఎంతమేర రుణభారం పెరిగిందో అవగతం అవుతోంది. గతపాలకుల నిర్వాకాలవల్ల కొంత యూరోపియన్ యూనియన్ దేశాలనుంచి బ్రిటన్ నిష్క్రమించడం ద్వారా మరికొంత ఆర్థిక వ్యవస్థ కుదేలయిందని చెప్పాలి. బ్రెగ్జిట్ అనంతర పరిణామాలు బ్రిటన్ ఆర్థికవ్యవస్థను మరింత కృంగదీసాయని చెప్పకతప్పదు. వీటితోపాటు కొవిడ్ పర్యవేక్షణ అనంతరం ప్రభుత్వ విధానాలుకూడాకొంతకారణం అయితే రాజకీయ అనిశ్చితికూడా ఆర్థికమాంద్యం ఏర్పడటానికి కొంత తోడైంది. ఈనేపథ్యంలో ప్రధాని రిషిసునక్ రూపొందించే బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వానికి దోహదంచేసేదిగా ఉండాలి. ఆర్థికరంగంలో అనుభవజ్ఞుడైన సునక్ ఆ దిశగా త్వరత్వరగా అడుగులువేస్తేనే ప్రపంచదేశాల్లో బ్రిటన్ ప్రతిష్టను కూడా ఇనుమడింపచేసుకున్నవారవుతారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

ప్రపంచంలోని అన్ని మతాల వారూ తమ ఉమ్మడి లక్ష్యమైన శాంతికోసం ఏకమైతే, మనం కోల్పోయేది పక్షపాత వైఖరే తప్ప మరేదీకాదు.



ఎల్.ఎం.సింఘ్వి

ఎంత సారవంతమైన క్షేత్రమైనప్పటికీ దున్నకపోతే గుట్టలు, ముళ్లపొదలే మొలుస్తాయి. మానవుని మనస్సు కూడా అంతే.



అవిలా సెయింట్ థెరిసా

# ఆకస్మిక నిరసనలతో సామాన్యుల పాట్లు!

ప్రధానమంత్రికే ఇలాంటి సంఘటన జరిగిందంటే మామూలు జనం పరిస్థితి ఏమిటి?తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో తప్పులేకపోవచ్చు. కానీ అందుకుఒక పద్ధతి ఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకాని తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామనడం సమంజసంకాదు. ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏరకంగా చూసినా న్యాయం కాదు. పేద, మధ్యతరగతి ప్రజల్లో ఈ ఆకస్మిక రాస్తారోకోలపట్ల అసహనం పెరుగుతున్నది. వినడానికి కటువుగా అనిపించినా ఇది వాస్తవం.

దామెర్ల సాయిబాబా

ఎందరో నాయకులు, మహానుభావులు ఆత్మబలిదానంతో, త్యాగాలతో నిర్విరామకృషితో సాధించిపెట్టిన సమ్మె, రాస్తారోకో, ధర్నాలాంటి నిరసన కార్యక్రమాలు జరిపే హక్కు సామాన్యుల జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఒక నియమ నిబంధనలు అంటూ లేకుండా ఎవరికివారు, ఎక్కడపడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో మామూలు ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల పరిష్కారంకోసం ముందుగా ప్రకటించి సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంలో కొంత అర్థం ఉంది. చర్చల ద్వారా తమ సమస్యల పరిష్కారం కానప్పుడు మరో దారి లేనప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పులేకపోవచ్చు. కానీ చెప్పాపెట్టకుండా అకస్మికంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే సాధారణ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోవడం లేదు. ఈ సంస్కృతి గతంలో నగరాల్లోనే ఉంది. ఇప్పుడు గ్రామాలకు కూడా పాకిపోయింది. తమ గ్రామంలో వీధి లైట్లు వెలగడం లేదని, మురికి కాలువ నిర్మించలేదనో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. గంటల తరబడి జాతీయ రహదారులపైనే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇందువల్ల ప్రయాణికులు పడుతున్న కష్టాలు, ఇబ్బందులు పట్టించుకోవడం లేదు. అత్యవసరంగా ఆస్పత్రులకు వెళ్లేవారు, సుదూర ప్రాంతాలకు, దూరప్రాంతాలకు వెళ్లేందుకు టిక్కెట్లు ఎంతో ముందుగా బుక్ చేసుకొని సకాలంలో రైల్వే స్టేషన్‌కు చేరుకోవాలని తపన పడుతున్నవారు, విమాన ప్రయాణికులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు ఇలా ఒక్కరేమిటి రాస్తారోకోలో ఇరుక్కున్న లక్షలాది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గతంలో కేరళ హైకోర్టు, సుప్రీంకోర్టు కూడా ఈ ఆకస్మిక ఆందోళనపట్ల అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఇక ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై ప్రభుత్వందృష్టికి తీసుకువెళ్లితే చర్యలు తీసుకుంటుందన్న నమ్మకం ఉంటే బాధితులు అలా వ్యవహరించరు. ఇలాంటి దాడులు జరగడంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్న నమ్మకం డాక్టర్లలో ఉన్నా సమ్మెదారి తప్పదు. సమ్మె చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తే తప్ప తమకు భద్రత లేదని, భవిష్యత్‌లో దాడులు మరింత పెరిగి ఉద్యోగం చేయడం కూడా కష్టం అవుతుందని, భయాందోళనలే వారిని సమ్మెలకు దించుతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితి అలా వుంటే ప్రైవేట ఆస్పత్రులు కొన్ని తమ డాక్టర్లను రక్షించుకునేందుకు రక్షణ వలయాలను ఏర్పాటు చేసుకున్నాయి. బౌన్సర్లను నియమించుకున్నారు. ప్రభుత్వ అనుమతితో నియమించారా లేక వారికై వారు నియమించుకున్నారా అనేది వేరే విషయం. అక్కడ వారి అవసరం వారిది. ఇక ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘ చరిత్ర ఉంది. రాజులు, సంస్థానాలు, పెత్తందారుల, దోపిడీలకు గురవుతూ కట్టుబానిసలుగా జీవనం సాగిస్తున్న రోజుల్లో 1853లో ఆంగ్లేయులు ఇండియాలో రైలుమార్గాన్ని వేయడంతో పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఆరంభమై వాటితోపాటు కార్మికవర్గం పుట్టింది. 1857లో విద్యుత్‌తోపాటు పారిశ్రామికీకరణ కార్మికవర్గం కూడా ఊపిరి అందుకుంది. అప్పట్లో కార్మికులు ప్రయోజనాలను ఉద్దేశించిన చట్టాలు ఏమీ లేవు. యజమాని చెప్పిందే వేదం. పదహారు నుంచి పద్దెనిమిది గంటలు చేయాల్సిందే. 1858లో దేశంలో బ్రిటిష్ ప్రత్యక్ష పాలన ప్రారంభం కావడంతో భారతీయ కార్మికుల కోసం 1859 వర్క్‌మెన్ బ్రీచ్

## ఒక్క మాట

ఆఫ్ యాక్ట్ , 1881, ఫ్యాక్టరీ చట్టాలు అమలులోకి వచ్చాయి. ఇది భారతదేశానికి సంబంధించినంతవరకు తొలికార్మిక చట్టం. దీంతో కార్మికులకు కొంత స్వేచ్ఛ లభించింది. కానీ ఆశించిన మేరకు పరిస్థితులు మెరుగుపడలేదు. 1890లో బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ కార్మిక మహాసభ భారతదేశంలో ఉన్న కార్మికుల పరిస్థితులను మెరుగుపరచాలని తీర్మానించింది. అప్పటికే చట్టపరంగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశం లేకపోయినా లోకమాన్య బాలగంగాధర్ తిలక్‌కు బ్రిటిష్ పాలకులు ప్రవాస శిక్ష విధించడంతో ముంబాయిలో కార్మిక లోకం సంఘటితమై తీవ్ర నిరసన తెలిపింది. సంఘటిత నిరసన సమ్మె అలా ఆరంభమైంది. ఆ తర్వాత ధరలు విపరీతంగా పెరిగినా, జీతాలు పెంచకపోవడంతో 1919లో దేశంలో మొదటిసారి వేతనాల కోసం సమ్మె ప్రారంభమైంది. 1920లో 'ట్రేడ్ ఆఫ్ డిస్‌ప్యూట్ యాక్ట్' అమలులోకి వచ్చింది. అదే యేడాది అక్టోబరు 30 లాలాలజపతిరాయ్ నాయకత్వంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పాటు అయింది. 1926లో కొత్త కార్మిక చట్టానికి రూపకల్పన చేశారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ఇదే చట్టం పారిశ్రామిక వివాదాల చట్టంగా రూపాంతరం చెందింది. ఇలా ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా సమ్మె ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కులు అందించింది. కానీ ఆనాటి సమ్మెలు కానీ, నిరసనలకు కానీ, ధర్నాలకు కానీ ప్రజా మద్దతు ఎంతో ఉండేది. కానీ రానురాను పరిస్థితి మారిపోతున్నది. ఈ హక్కును కొందరు దుర్వినియోగం చేస్తున్నారేమోననిపిస్తున్నది. నలుగురు కూడి సొంత సమస్యల కోసం రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తున్నారు. మొన్న ఈ యేడాది జనవరిలో ఊహించని విధంలో ఏకంగా దేశప్రధాని నరేంద్రమోడీ ఈ ఆకస్మిక రాస్తారోకోలో ఇరుక్కుపోయారు. జనవరి మొదటివారంలో పంజాబ్‌లోని కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న మోడీకి అనూహ్యపరిణామం ఎదురైంది. బహుశా భారతదేశ చరిత్రలో ఏ ప్రధానికి ఇలాంటి అనుభవం జరిగి ఉండకపోవచ్చు. పంజాబ్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బఠిండా విమానాశ్రయంలో దిగారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఫిరోజ్‌పూర్‌లోని హుసేనీవాలాకు వెళ్లాల్సి ఉంది. అక్కడ ర్యాలీలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించాల్సి ఉంది. అయితే ఆయన హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అవరోధంగా నిలిచింది. ఇరవై నిమిషాల పాటు విమానాశ్రయంలోనే వేచిచూశారు. వాతావరణం ఏమాత్రం మెరుగుపడకపోవడంతో రోడ్డుమార్గంలోనే హుస్సేనీ వాలాకు వెళ్లాలనిభావించారు. ప్రధాని భద్రతా అధికారులు ఈ సమాచారాన్ని పంజాబ్ పోలీసులకు అందించారు. ఆ రాష్ట్ర డిజిపి నుంచి రోడ్డుమార్గం భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన అనుమతులు (క్లియరెన్స్) రావడంతో ప్రధాని బయలుదేరారు. గమ్యస్థానం మరో ముప్పై నిమిషాల్లో చేరుకుంటుందన్న దశలో ప్రధాని కాన్వాయి సమీపంలోని వంతెనపైకి చేరుకున్నది. ఆ సమయంలో ఆకస్మాత్తుగా వందమందిపైగా రైతులు ఆ మార్గాన్ని దిగ్బంధించారు. ఎంతకీ పరిస్థితి మెరుగుపడకపోవడంతో పదిహేను, ఇరవైనిమిషాలు రోడ్డుపైనే వేచి చూసిన ప్రధాని తిరిగి విమానాశ్రయం చేరుకొని కార్యక్రమాలు రద్దు చేసుకొని తిరిగి ఢిల్లీకి వెళ్లిపోయారు. ఈ సంఘటనపై కేంద్రహోంశాఖ తీవ్రంగా స్పందించింది. ఇప్పటి వరకు దర్యాప్తు ఏమైందో, ఎవరిపై చర్యలు తీసుకున్నారో తెలియదు. ప్రధానమంత్రికే ఇలాంటి సంఘటన జరిగిందంటే మామూలు జనం పరిస్థితి ఏమిటి?తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో తప్పులేకపోవచ్చు. కానీ అందుకుఒక పద్ధతి ఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకాని తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామనడం సమంజసంకాదు. ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏరకంగా చూసినా న్యాయం కాదు. పేద, మధ్య తరగతి ప్రజల్లో ఈ ఆకస్మిక రాస్తారోకోలపట్ల అసహనం పెరుగుతున్నది. వినడానికి కటువుగా అనిపించినా ఇది వాస్తవం. ●

# జి20.. శాంతిని సాధించగలదా?

కనుమ ఎల్లారెడ్డి

జి20 దేశాల కూటమి అతిపెద్ద కూటమి. ఇందులో అభివృద్ధి చెందిన చెందుతున్న దేశాలు ఉన్నాయి. వీటిలో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, దక్షిణకొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ ఆఫ్రికా, టర్కీ, బ్రిటన్, అమెరికా, యూరోపియన్ యూనియన్ ఉన్నాయి. దీనిలో భారత్, టర్కీ, మిగిలిన దేశాల కంటే వెనుకబడి ఉన్నాయి. ఈ కూటమిలో అత్యంత ధనిక దేశం అమెరికానే. ఇటీవలే జి-20 దేశాల సదస్సు ఇండోనేషియాలో జరిగింది. ఇండోనేషియా రాజధాని బాలిలో జి-20 దేశాలు కొలువు తీరాయి. జి.-20దేశాలు ఒక హోదాలో పోటీపడతాయి. కాని నిర్ణయాలు ఎంతవరకు అమలు అవుతాయో చెప్పలేం. వివిధ నాయకుల ప్రసంగాలు వింటుంటే ఈ సదస్సు సహకారం బాగుందేమో అనిపిస్తుంది. అయితే ఈ సదస్సుకు రష్యా అధ్యక్షుడు పుతిన్‌రాకపోవడం పెద్దలోటు. ముఖ్యంగా భారత్, చైనా, అమెరికా దేశాల ప్రసంగాలే ఆలోచించదగ్గవిగా ఉన్నాయి. మిగతా దేశాలు ఐక్యతతో జి-20 విధానాలు అన్నీ అమలు పరుస్తాం అని ఉద్ఘాటించారు బాగానే ఉంది. అయితే తొమ్మిది నెలలుగా సాగుతున్న రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై కేవలం భారత్ ఒక్కటే గళం విప్పింది. తన అభిప్రాయాన్ని దృఢంగా చెప్పింది. మిగతా దేశాలు యుద్ధం పరిసమాప్తి కావాల్సిందేననే తీర్మానించాయి. ఇక్కడ చైనాపోకడ నమ్మెటట్టుగా లేదు. అంతర్జాతీయ సహకారం ఉండాలని నినదించడం మంచిదే కానీ ఆచరణలో ఎక్కడ? అందరితో మంచి సంబంధాలు, పరస్పర సహకారం కొనసాగించడం మా లక్ష్యం అని చెబుతూనే ఇరుగుపొరుగు దేశాలపై విషం చిమ్మడం దానికి అలవాటే. జి-20 సదస్సులో చైనా పిలుపు ఎవరు పట్టించుకోలేదు. ఎందుకంటే చైనా ఒకటి చెప్పి మరొకటి చేస్తుందని సభ్య దేశాలకు తెలుసు. సదస్సులో పర్యావరణ పరిరక్షణకు అందరూ బద్దులు కావాలనే అభిప్రాయంగా ఉంది. అదే కోవలో రష్యాని భారత్ తప్ప ఏ దేశం హెచ్చరించకపోవడం, యుద్ధాన్ని మనమంతా ఆపాలని ఉక్రెయిన్, రష్యా శాంతి అవలంభించాలని గట్టిగా దృఢంగా పిలుపు ఇచ్చి ఉంటే బాగుండేది. జి-20 సదస్సు అంతా కేవలం మొక్కుబడిగా సాగినట్లు ఉంది. ఒక్కో దేశం ఒక్కో అభిప్రాయాలను వెలువరించాయి. కరోనా నుంచి ఇప్పుడిప్పుడే ప్రపంచం బైటపడుతోందని, కరోనా సమయంలో



దేశాలు ఆర్థిక అస్థిరత పొందాయని వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు బాగానే ఉంది. అయితే ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధక్రీనీడలు అలుముకున్నాయి. ప్రపంచం వినాశకర రీతిలో పయనిస్తోందని చెప్పాయేకాని, యుద్ధం ఆగాలని చెప్పలేదు. భారత్ ఒక్కటే నేటి యుగం యుద్ధాలదికాదు అని పుతిన్ హితవు పలకడం దానికి విశేష ప్రాధాన్యత లభించడం గొప్ప విషయం. అసలు జి-20 దేశాలన్నీ యుద్ధాన్ని గర్హించి ఉంటే బాగుండేది. జి-20లో ఇది అత్యంత ప్రాధాన్యమైన విషయం. మిగతా దేశాలు పర్యావరణ పరిరక్షణకు నినదించాయి. పర్యావరణానికి తమవంతు కృషి కొనసాగిస్తామని జి-20 దేశాలు ఐక్యంగా ప్రకటించాయి. బైడెన్ మాట్లాడుతూ ఏ దేశంతో పోటీ అయినా అది ఆరోగ్య పరంగా సాగాలని, సంక్షోభానికి దారితీయకూడదని ఉద్ఘాటించారు. ప్రచ్ఛన్నయుద్ధం అనేది నేటి కాలానికి తగదని దేశాలు సూటిపోటి మాటలు విసురుకోకుండా ఐక్యంగా ఉండాలనేదే మా అభిమతం అని బైడెన్ చెప్పినా అది ఒక నీటిమూటగా ఉంది. కానీ సరైన స్పందన లేదు. సదస్సులో నాయకులు చెప్పిన మాటలు ఎంత వరకు అమలు అవుతాయో చూడాలి. కేవలం సదస్సు ఆర్భాటంగా జరిగితే దానికి విలువ ఉండదు. బాలిలో ఎక్కువగా భారత్ చెప్పిన అంశాలే కీలకమైనవి. ఆహార భద్రత, ఎరువుల కొరత, ఉగ్రవాదదాడులు వీటికి దేశాలు అన్నీ మద్దతు ప్రకటించడం ముదావహం. భారత్ ఎప్పుడూ ఏ దేశాన్ని ఆక్రమించాలని, దాడులు చేయాలనే ఆలోచనలతో ఉండదని శాంతి భారత్ లక్ష్యం అని దానికి కట్టుబడి ఉంటుందని, ఆ మాట అలుసుగా తీసుకొని దాడులు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, గట్టిగా హెచ్చరించి, పరోక్షంగా చైనాకు చురకలు అందించింది. దేశాల సార్వభౌమాధికారం కాపాడటంలో భారత్ ముందువుంటుందని చెప్పింది. వచ్చే యేడాది జి-20 అధ్యక్ష బాధ్యతలు భారత్ స్వీకరించడంలో గురుతర బాధ్యత ఉందని అన్ని దేశాలతో సమన్వయంతో ముందుకు సాగుతూ, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని భారత్ వక్కాణించింది. ఈ దిశలో బైడెన్ మాట్లాడుతూ నాయకుడు మంచి ఉత్తమ రాజనీతిజ్ఞుడు అయితే ఆ దేశం ఎదుర్కొనే సమస్యలు పరిష్కరించి వాటికోసం కృషి చేయాలని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచం ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయి. ప్రతిదేశం ఏదో ఒక సమస్యను ఎదుర్కొంటూనే ఉంది. వీటికి పరిష్కారం ఆలోచించాలి. ముందు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదల చేయాలి అని సభ్యదేశాలు ఒకే మాటమీద నిలబడిఉంటే బాగుండేది. ఈ దిశలో భారత్ ఒక్కటే యుద్ధం ఆగాలని చెప్పడంచూస్తే భారత్‌కు ఉన్న తెగువ, ధైర్యం ఇతర దేశాలకు లేదా అనే సమస్య ఉత్పన్నమవుతోంది. బాలి సదస్సుమొక్కుబడిగా ఉంటే తదుపరి జి-20 దేశాల సదస్సుకు భారత్ నాయకత్వం ఓ విజయ సూచికగా ఉంటుంది. ●

# ప్రమాద ఘంటికలు మోగిస్తున్న పర్యావరణం

రావుశ్రీ

మానవుడి స్వార్థం చివరికి మానవుని మనుగడకే ప్రమాదం తెచ్చే పరిస్థితి కనిపిస్తోంది. హ్యూమన్ ఓవర్ నాన్-హ్యూమన్ (జంతువులు)పై చేస్తున్నస్వారి ప్రతిఫలమే పర్యావరణ వ్యవస్థను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. 'ది వరల్డ్ వైల్డ్‌లైఫ్ ఫండ్ లివింగ్ ప్లానెట్ రిపోర్టు -2022 ప్రకారం 1970 నుంచి నేటివరకూ సుమారు 69శాతం వివిధ జంతుజాతులు అంతర్థానం అయినట్లు తెలిపింది. దీనికంతటికి కారణం మానవుని చేష్టలే. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నివాసాలు, నిర్మాణాలు, రోడ్ల విస్తరణ, రైల్వేలైన్ నిర్మాణం, పర్యాటకం అభివృద్ధి పేరుతో రకరకాల రిసార్ట్స్ నిర్మాణాలు, పారిశ్రామికీకరణ పేరుతో పలు ప్రాంతాల్లో పరిశ్రమలు స్థాపించడానికి ఎన్నోవేల ఎకరాల అడవులను ధ్వంసంచేయడంతో అనేకరకాల జంతుజాలం, మొక్కలు, పక్షులు, సహజ సౌందర్య ప్రాంతాలు కనుమరుగు అవుతున్నాయి. మానవుని భవిష్యత్తు పెనుప్రమాదంలో పడేస్తున్నాయి. ఇప్పటికే గ్లోబల్ వార్మింగ్ కారణంగా శీతల దేశాలుకూడా అధిక ఉష్ణోగ్రతలతో సతమతం అవుతున్నాయి. తాజాగా కెనడా, అమెరికా దేశాల్లో ప్రజలు ఈ బాధలు అనుభవించిన సంఘటనలుచూశాం. అదేవిధంగా ఉత్తరాఖండ్‌లో వరదలు, ఇటీవల కేరళ, తమిళనాడు, తెలంగాణాలో వరదలు, అకాల వర్షాలు చూస్తూనే ఉన్నాం. ఇక తరచూ వడివడిగా వాతావరణ మార్పులు జరుగుతున్నాయి. అప్పటికిఅప్పుడే కుంభవృష్టి వానలు, వరదలు. కాలాలతో నిమిత్తం లేకుండా ఎండలు, వర్షాలు ఇదీ నేటి ప్రపంచంలోని వాతావరణ పరిస్థితి. దీనికంతటికి కారణం మానవుని స్వార్థం కోసం, అభివృద్ధి పేరుతో సృష్టిస్తున్న పర్యావరణ విధ్వంసం. ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి పేరుతో, ఆధిపత్యం కోసం పర్యావరణ వ్యవస్థను ప్రమాదంలో పడేస్తున్నాయి. తరచూ వివిధ దేశాల మధ్యఘర్షణలు తాజాగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ దాడులు అనేక చోట్ల బాంబులవర్షం, తుపాకీ కాల్పులు, క్షిపణులు ప్రయోగం, దాడులు, పండుగలు పేర బాణాసంచా కాల్చుట, పంటపొలాల్లో మిగులు చెరకును కాల్చుట, విద్యుత్ ఉత్పత్తిలో బొగ్గువాడుట, వివిధ ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం, వాహన వినియోగం, ఎలక్ట్రానిక్ పరికరాలు వాడుట ద్వారా ఉత్పత్తి అయ్యే రేడియేషన్, ఆహార పదార్థాలు వృథా ఇటువంటి అంశాలు అన్నీ మొత్తం పర్యావరణాన్ని సర్వనాశనం చేస్తూ భవిష్యత్తులో మానవుని, సమస్త జంతుజాలం మనుగడను ఈ భూమి మీద లేకుండా చేస్తున్నారు. ఇప్పటికే అనేక మంది వివిధరోగాలతో దాదాపు అన్ని ప్రైవేట్, ప్రభుత్వ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ



సమయాన్ని, ఆదాయాన్ని, డబ్బును ఖర్చుపెడుతున్న వైనం చూస్తూనే ఉన్నాం. అయినప్పటికీ, సరిదిద్దే చర్యలు, పాటించవలసిన జాగ్రత్తలు తీసుకోకుండా ఉండుట దేనికి సంకేతం? పౌర సమాజమా మేలుకో. నాకెందుకులే అనే సంకుచితభావాలకు స్వస్తి పలకండి. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలి. వెయ్యి మైళ్ల ప్రయాణం అయినా, ఒక అడుగుతో ప్రారంభం అవుతుంది అంటారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కూడా ప్రతీ ఒక్కరూ నుంచి ప్రారంభం కావాలి. బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారోఓటమికి కూడా ఒక కారణం. అమెజాన్ అడవులు ధ్వంసం చేయడంలో ఈయన పాత్ర ఉందని భావించుటయే. ప్రపంచంలో చాలాదేశాలు ఐ.పి.సి.సి నిబంధనలు, ప్యారిస్ ఒప్పందం అమలులో అలసత్వం వహిస్తున్నారు. కాప్ 26, ప్రస్తుతం జరుగుతున్న కాప్ 27 చేసే తీర్మానాలు పాటించాలి. ఇప్పటికే భారత్ జీరో ఎమిషన్ వైపు వడివడిగా అడుగులు వేస్తోంది. ఎలక్ట్రానిక్ వెహికల్ (ఈ.వి) వినియోగం భారత్‌లో పెరుగుతుంది. గ్రీన్‌టెక్, డిజిటల్ వైపు వేగంగా భారత్ ప్రయాణం చేస్తుంది. సెప్టెంబర్ 17వ తేదీన నమీబియా నుంచి తెచ్చిన ఎనిమిది చిరుత పులులనుమధ్యప్రదేశ్‌లోని 'కునో' నేషనల్ పార్కులో విడుచుట ద్వారా తిరిగిభారత్‌లో అంతరించిపోయిన చిరుతలు పునఃప్రారంభం కానున్నది. శ్వేత జాతీయులు నల్లజాతీయులపై భారత్‌లో అగ్రకులాల వారు అణగారిన వర్గాల ప్రజలపై ఎలా దాడి చేస్తూ తప్పులు చేస్తున్నారో అదేవిధంగా మానవుడు పర్యావరణ పరిరక్షణలో, జీవవైవిధ్యం కాపాడుటలో కీలకపాత్ర పోషిస్తున్న జంతువులు, పక్షులు, మొక్కలపై దాడులు చేయడం అంత అమానుషమైన అంశంగాచూడాలి. ఈ భూమి మీద మనుషులు అందరికి ఎలా జీవించేహక్కుఉందో, జంతువులు, పక్షులు, మొక్కలకు కూడా అదే హక్కు ఉంది అనే అంశాన్ని మరువరాదు. లేనిపక్షంలో ప్రకృతి ప్రకోపానికిమానవుడు తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. కొండలు, గుట్టలు, అడవులు నరికివేత ఆపాలి. ప్రకృతి వనరుల దోపిడీకి చెక్‌పెట్టండి. ప్రభుత్వాలు పర్యావరణ, అటవీ, వైల్డ్‌లైఫ్ చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలి. ముఖ్యంగా గత 50సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ వేదికలు, చట్టాలు, పర్యావరణ వేత్తలు సూచనలు చాలా దేశాలు పెడచెవిన పెట్టారు. అందుకే నేడు అనేక దేశాలు వివిధ రకాల ఉపద్రవాలు ఎదుర్కొంటున్నాయి. మానవులు కూడా ఈ ప్రకృతిలో, పర్యావరణ వ్యవస్థలో ఎకోసిస్టంలో అంతర్భాగం అని మరువరాదు. జీవవైవిధ్యం కాపాడుటలోనే, పర్యావరణ పరి రక్షణ ద్వారానే ప్రపంచ మానవుని మనుగడ, పురోగతిఉంటుంది అని అందరూ గ్రహించుట, ఆచరించుట ద్వారానే మరికొన్ని సంవత్సరాలు ఈ మానవాళి మనుగడ సాగిస్తుందని అందరూగ్రహించాలి. ఇకనైనా అందరూ తమ బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు, కాలుష్యం నివారణకు నిబంధనలు ప్రకారం నడు చుకొనుట సర్వ మానవాళికి శ్రేయస్కరం. ●

## ప్రజావాక్కు



### అనర్హులకు పథకాల అమలు ఆపాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం అనేకసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. రాష్ట్ర బడ్జెట్‌లో అధికభాగం సంక్షేమ కార్యక్రమాలకే కేటాయిస్తున్నారు. దీంతో గతమూడేళ్లుగా ప్రజల స్థితిగతులను కొంతమేర మెరుగుపడ్డాయి. అర్హులకు సంక్షేమపథకాలు అందించడంలో అధికారులు, ఉద్యోగులూ, ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారు. కానీ కొంత మేర అనర్హులు కూడా సంక్షేమ పథకాలు అందుకోవడానికి ప్రయత్నించడం జరుగుతుంది. దీంతో ఆసలైనఅర్హులకు సంక్షేమపథకాలు అందకుండా బోగస్ సర్టిఫికెట్లు సమర్పించిన వారికి, అధికార పార్టీకి చెందిన పలుకుబడి కలిగిన వారికి అడ్డదారిలో సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఇటువంటి వాటిని ప్రభుత్వంపటిష్టమైన చర్యలు తీసుకొని అనర్హులకు సంక్షేమ పథకాలు అమలు ఆపాలి. దీనిలో భాగంగా దివ్యాంగ పెన్షన్లను పరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే దివ్యాంగపెన్షన్లు అర్హులకే అందుతున్నాయా? లేదా? అనేది ఆరా తీయనున్నారు. సంక్షేమ పథకాలు అవసరమైన వారికి మాత్రమే అందేలా చూడాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు

### పాలకులకు తగునా?

దేశ ప్రధాని విశాఖ పర్యటన సందర్భంగా జరిగిన బహిరంగ సభకు రాష్ట్రపాలకులు వేలాదిజనాన్ని బలవంతంగా బస్సులు ఏర్పాటు చేసి మరీ తరలించారు. అలా వచ్చిన జనానికి పాచిపోయిన బిర్యాని సరఫరా చేయడం, వారు తినలేక రోడ్ల మీద పారేయడం పత్రికలోచూశాం. ప్రజల నేతల సభలకు స్వచ్ఛందంగారావాలి. కానీ ఇలాభయపెట్టి, ప్రలోభపెట్టి తీసుకురావడం ఎంతవరకు సబబు? రెక్కాడితే గానీ డొక్కాడని పేద ప్రజలనుపథకాలను రద్దుచేస్తామని బెదిరించి తీసుకురావాల్సిన అవసరం ఏముంది? ప్రధానిని ప్రసన్నం చేసుకోవడం కోసం ఈ విధంగా ప్రజలను ఇబ్బందులపాలు చేస్తారా? ఇలాంటి తప్పుడు పనులకా ఓట్లు వేసి గెలిపించింది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### టిఆర్టీకి ఆర్థికశాఖ మోక్షమెప్పుడు?

పన్నెండువేల ఉపాధ్యాయ ఖాళీలనుభర్తీచేస్తామని పదేపదే ప్రకటనలు ఇచ్చినప్రభుత్వం టెట్‌ముగిసి ఐదునెలలు పూర్తి అయినా టిఆర్టీ నోటిఫికేషన్‌కి ఇంతవరకు ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడం శోచనీయం. నాలుగు లక్షల మంది అభ్యర్థులుటిఆర్టీనోటిఫికేషన్ కొరకుఎదురు చూస్తున్నారు. వివిధ ఉద్యోగాలకు అనుమతులు ఇస్తూ టిఆర్టీని పక్కన పెట్టడం సరికాదు. ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేయాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, వెల్దండ, జనగాం జిల్లా

### క్యూఆర్‌కోడ్‌తో అక్రమాలు ఆగేనా?

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్‌లపై క్యూఆర్ కోడ్‌ను తీసుకువస్తున్నట్లు కేంద్రం కీలకనిర్ణయం తీసుకుంది. ఈనిర్ణయంతో గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్, సిలిండర్లదొంగతనాలకు అడ్డుకట్ట వేయవచ్చునని ప్రభుత్వంభావిస్తుంది. క్యూఆర్‌కోడ్‌ను సెల్‌ఫోన్ సాయంతో స్కాన్‌చేసి వెంటనే స్క్రీన్‌పై సిలిండర్లకు సంబంధించిన పూర్తి సమాచారం అనగా సిలిండర్ బరువు, గడువు తేదీ, పంపిణీదారుడు, డెలివరీ బాయ్ తదితర వివరాలను చూడవచ్చు. క్యూఆర్ కోడ్ విధానం అక్రమ వినియోగాన్ని కొంతవరకు అడ్డుకుంటుంది. కానీ అక్రమవినియోగాన్ని పూర్తిస్థాయిలో అడ్డుకోవాలంటే సంబంధిత అధికారులు తరచుగా దాడులు నిర్వహించి అక్రమ వినియోగదారులపై కేసులు నమోదు చేయడం, సంబంధిత సిలిండర్ల పంపిణీ చేసిన గ్యాస్ ఏజెన్సీ గుర్తింపును రద్దు చేయడం లాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ద్వంద్వ ప్రమాణాలు తగదు!

అమరావతి రైతుల పాదయాత్ర నుంచి ప్రతిపక్ష నేతల పర్యటనల వరకు రాష్ట్ర పోలీసులు పలురకాల ఆంక్షలు విధించడం, అనుమతుల్లేవని కేసులు నమోదుచేయడం చూస్తున్నాం. అయితే పోలీసుల అనుమతితో, కోర్టుఆదేశాలతో చేస్తున్న యాత్రలకు, పర్యటనలకు అధికారపక్షంవారు అడ్డంకులు సృష్టిస్తుంటే పోలీసులు మౌనం వహిస్తున్నారు. నందిగామలో ప్రతిపక్ష నేత పైకి రాళ్లు విసిరినా చోద్యంచూస్తూ, ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వక్రభాష్యాలు చెబుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ఇలా ద్వంద్వప్రమాణాలు పాటిస్తే మూల్యం చెల్లించుకునే రోజు వస్తుంది. అప్పుడు ప్రస్తుత పాలకులు వీరిని కాపాడగలరా? బాధితులు ప్రైవేటు కేసులు పెడితే ఉద్యోగాలు కూడా పోతాయన్న వాస్తవాన్ని పోలీసులు గుర్తెరగాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మహనీయుల చిత్రపటాలను ఏర్పాటు చేయాలి

దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఎందరో మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు జరుపుకోవడం మన సాంప్రదాయం. ఈవేడుకలు ప్రభుత్వసంస్థలు, పాఠశాలలు, పోలీసు స్టేషన్లు, వివిధశాఖాపరమైన కార్యాలయాల్లో కూడా వేడుకలు నిర్వహించుకోవడం ఆనవాయితీ. గాంధీ జయంతి, అంబేద్కర్ జయంతి వేడుకలు ఇలాచెప్పుకుంటూపోతే ఎందరో మహనీయులు స్వాతంత్య్ర సమరయోధులజయంతి వర్ధంతి వేడుకలు నిర్వహిస్తారు. మరి పూర్తిస్థాయిలో అన్ని కార్యాలయాల్లో ఆ మహనీయుల చిత్రపటాలు ఉన్నాయా? అనేసందేహం అందరిని విస్మయానికి గురిచేస్తోంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# షార్‌లో 'ప్రారంభ్' ఉత్సవం

## - తొలి ప్రైవేటు రాకెట్ ప్రయోగం విజయవంతం
## - అంతరిక్ష పరిశోధనలో స్కై'రూట్' సరికొత్త మార్గం

**శ్రీహరికోట (తడ), నవంబర్ 18 ప్రభాతవార్త:** శ్రీహరికోటలో శుక్రవారం ప్రైవేటు రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ప్రారంభ్ పేరుతో స్కైరూట్ ఏరో స్పేస్ సంస్థ ఒక రాకెట్‌ను తయారు చేసి మూడు పేలోడ్లను మన శ్రీహరికోట నుంచి ప్రయోగించింది. ఇది నిజంగా ప్రారంభ్ ఉత్సవంగా మారింది. ఇక్కడ పలువురి నోట పండగ వాతావరణం అంటూ మాట్లాడించింది. శ్రీహరికోటకు రాకెట్ ప్రయోగాలు కొత్త కాదు. అయితే ఒక ప్రైవేటు వారు తమ రాకెట్‌ను ఇక్కడి నుంచి ప్రయోగించడం విశేషం. ప్రపంచంలోనే అంతరిక్ష పరిశోధనలో మూడో స్థానం కోసం పోటీపడుతున్న భారత్ అనేక ఉపగ్రహాల ప్రయోగాలకు శుక్రవారం ఒక సరికొత్త మార్గం కనుక్కున్నట్లయింది. రాబోయే నాలుగు వారాల్లోనే రెండు ప్రైవేటు రాకెట్లు శ్రీహరికోట నుంచి నింగికి ఎగురుతాయని అంతరిక్ష పరిశోధనా పెద్దలు శుక్రవారం సగర్వంగా ప్రకటించారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రెండేళ్ల ముందు ఇన్‌స్పేస్‌తో కలిసి అడుగులు వేయడం మొదలు పెట్టింది. అప్పటి నుంచి ఇస్రో, ఇన్‌స్పేస్‌ల అవగాహన ప్రైవేటు మార్గాలకు సులువైన దారి చూపించింది. ఇప్పటికే యూకేకి చెందిన ఎక్కువ ఉపగ్రహాలను మన ఎల్‌వీఎం-3 రాకెట్ల ద్వారా ప్రయోగిస్తూ వాణిజ్య లాభాలను ఆర్జించిన ఇస్రో ఇప్పుడు ప్రైవేటు రాకెట్లను ఎక్కువ సంఖ్యలో మన రాకెట్ ప్రయోగ వేదిక శ్రీహరికోట నుంచి ప్రయోగించడం ప్రారంభమైంది. ఒకవైపు అంతా ప్రైవేటీకరణ జరుగుతుందన్న ఆందోళన కనిపిస్తున్నా వరుస ప్రయోగాలతో ఇది ఇస్రోకు, అందులో పనిచేసే వేలమందికి ఉపయోగకరంగా ఉంటుందని నమ్ముతున్నారు. ఇప్పుడు కాక పోయినా పదవీ విరమణ తర్వాత కూడా తమ విజ్ఞానాన్ని ప్రైవేటు సంస్థలు ఉపయోగించు కుంటాయన్న నమ్మకంతో ఉన్నారు. పైగా ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి రంగాలకు స్పేస్ టెక్నాలజీ కూడా అభివృద్ధి చెందుతుందన్న ఆశలు చిగురిస్తున్నాయి. పైగా విద్యార్థులకు కూడా ఇది ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్న నమ్మకం. శుక్రవారం ప్రైవేటు రాకెట్ ప్రయోగాన్ని శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి జితేంద్రసింగ్ వీక్షించారు. కేంద్రప్రభుత్వం ప్రైవేటు వారికి ఎంత సహకరిస్తుందో ఈ సంఘటన ఉదాహరణగా నిలిచింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, ఇన్‌స్పేస్ ఛైర్మన్ పవన్‌గోయంక కూడా ప్రైవేటు వారిని అభినందించడమే కాకుండా వెన్నుతట్టి అభినందించారు. వీరితో పాటు షార్ డైరెక్టర్ ఎ. రాజరాజన్, వీఎస్ఎస్‌సీ డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్, ఇస్ట్రాక్ డైరెక్టర్ డీఎన్ రామ కృష్ణ, ఇన్ స్పేస్ డైరెక్టర్లు రాజీవ్ జ్యోతి, డాక్టర్ ప్రఫుల్లా జైన్, స్కైరూట్ సీఈఓ పవన్‌కుమార్ చందన, స్కైరూట్ ప్రతినిధి నాగభరత్ డాకాలు పాల్గొన్నారు. పవన్, భరత్‌లను అభినందించారు.



## ఇకపై సుప్రీంకోర్టులో నిత్యం బెయిల్ విచారణ

**న్యూఢిల్లీ, నవంబరు 18:** పెండింగ్‌లో ఉన్న బెయిల్, బదలీ పిటిషన్లను వేగవంతంగా విచారించేందుకు సుప్రీంకోర్టు సిజె జస్టిస్ డివై చంద్రచూడ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రస్తుతం పనిచేస్తున్న 13 బెంచ్‌లు, ప్రతి రోజు కోర్టు కార్యకలాపాలు ప్రారంభం కాగానే, 10 బెయిల్, 10 బదలీ పిటిషన్లను విచారించాలని సూచించారు. క్రిస్మస్ నాటికి ఈ విభాగాల్లో పెండింగ్ పిటిషన్ల విచారణ పూర్తిచేయాలన్నారు. అందరు న్యాయమూర్తులతో సమావేశమైన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ట్రాన్స్‌ఫర్ పిటిషన్లలో అత్యధికంగా కటుంబ, వివాహ బంధానికి సంబంధించిన వివాదాలు ఉన్నాయి. వీటిల్లో లిటిగెంట్లు సాధారణంగా ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి కేసును బదిలీ చేయాలని కోరుతుంటారు. ఈ కేసుల్లో న్యాయ సంబంధమైన చిక్కులు పెద్దగా ఉండవు. కానీ సుప్రీంకోర్టులో పెండింగ్ పడిపోతాయి. ఈ నేపథ్యంలో సిజె డివై చంద్రచూడ్ మాట్లాడుతూ "౩వేలు ట్రాన్స్‌ఫర్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 13 బెంచ్‌ల్లో ఉన్న ప్రతి ఒక్కరూ నిత్యం 10 కేసులను విచారిస్తే వారానికి 650 పూర్తిచేయవచ్చు. ఐదు వారాల్లో ట్రాన్స్‌ఫర్ పిటిషన్లు ముగిసిపోతాయి" అని పేర్కొన్నారు. బెయిల్ పిటిషన్లనూ అదే విధంగా విచారించాలని ఆయన సూచించారు.

## ఇన్‌స్టాగ్రామ్ ఫొటోలతో ఎన్నికల విధుల నుండి డిబార్ అయిన ఐఎఎస్ అధికారి

**గాంధీనగర్, నవంబరు 18:** తన విధులకు సంబంధించి సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టి ఇబ్బందుల్లో పడ్డారో ఐఎఎస్ అధికారి. ఆ పోస్ట్ కారణంగా ఆయనను కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల విధుల నుంచి తప్పించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ కేడర్‌కి చెందిన ఐఎఎస్ అధికారి అభిషేక్ సింగ్‌ను ఇసి గుజరాత్ ఎన్నికలకు పరిశీలకుడిగా నియమించింది. అహ్మదాబాద్‌లో బాపునగర్, అసర్వా అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆయన జనరల్ అబ్జర్వర్‌గా వెళ్లారు. అయితే ఈ విషయాన్ని తెలియజేస్తూ అభిషేక్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. దీంతో పాటు అధికారిక వాహనం పక్క నిలుచున్న ఫొటో, తన బృందంతో కలిసి ఉన్న రెండు ఫొటోలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. ఇది కాస్తా ఎన్నికల సంఘం దృష్టికి చేరడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఇసి అభిషేక్‌పై చర్యలు చేపట్టింది. ఆ ఐఎఎస్ అధికారి ఇన్‌స్టా పోస్ట్‌ను తీవ్రంగా పరిగణిస్తున్నాం. అధికారిక హోదాను ఆయన పబ్లిసిటీ స్టంట్‌గా ఉపయోగించుకున్నారు. ఆయనను తక్షణమే అబ్జర్వర్ విధుల నుంచి తొలగిస్తున్నాం అని ఇసి వెల్లడించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అంతేగాక తదుపరి ఆదేశాలు వచ్చేంతవరకు ఎన్నికల సంబంధిత విధుల్లోకి తీసుకోకుండా అభిషేక్‌ను డీబార్ చేసినట్లు తెలుస్తోంది. తక్షణమే నియోజకవర్గాన్ని వదిలి వెళ్లిపోవాలని ఇసి ఆదేశించింది. అబ్జర్వర్‌గా ఆయనకు కేటాయించిన ప్రభుత్వ సదుపాయాలను కూడా తొలగించినట్లు సమాచారం. అభిషేక్ స్థానంలో మరో ఐఎఎస్ అధికారిని నియమించినట్లు ఇసి వర్గాలు పేర్కొన్నాయి.



## ఖండాంతర క్షిపణి పరీక్ష నిర్వహించిన ఉత్తరకొరియా

- అమెరికా ప్రధాన భూభాగాన్ని తాకగలదన్న జపాన్
- అణ్వాయుధాలను మోసుకువెళ్లగలదన్న దక్షిణ కొరియా

**సియోల్, నవంబరు 18:** ఉత్తర కొరియా శుక్రవారం ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి(ఐసిబిఎం) పరీక్ష నిర్వహించింది. అది అమెరికా ప్రధాన భూభాగాన్ని తాకగలదని జపాన్ రక్షణశాఖమంత్రి యసుకజు హమదా తెలిపారు. ఆ క్షిపణి 15,000 కిలోమీటర్ల లక్ష్యాలను ఛేదించగలదని ఆయన పేర్కొన్నారు. ఆ క్షిపణి జపాన్‌కు చెందిన హొక్కయిదో దీవి ఉత్తరాన, ఒషిమా ఒషిమా దీవి పశ్చిమాన 200 కిలోమీటర్ల దూరంలో ల్యాండైంది. అది తమ సముద్ర జలాల్లో పడిందని జపాన్ ప్రధాని ఫ్యూమియో కిషిదా ప్రకటించారు. తాము సహజంగానే తీవ్ర నిరసన తెలుపుతున్నామని, అయినా ఉత్తరకొరియా మాత్రం పదేపదే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని ఆయన అన్నారు. దక్షిణ కొరియా రక్షణశాఖ కూడా ఉత్తర కొరియా పరీక్షించింది ఐసిబిఎం అయి ఉంటుందని పేర్కొంది. అది అణు వార్‌హెడ్‌ను మోసుకు వెళ్లగలదని కూడా తెలిపింది. గురువారం స్వల్పశ్రేణి క్షిపణిని పరీక్షించిన ఉత్తర కొరియా ఆ తర్వాత వెనువెంటనే ఐసిబిఎంను పరీక్షించడంతో పొరుగు దేశాలైన జపాన్, దక్షిణ కొరియా ఆందోళన చెందుతున్నాయి. తమ ప్రాంతంలో అమెరికా సైనికుల ఉనికిని పెంచితే..అందుకు ధీటుగా బదులిస్తామని ఉత్తర కొరియా



విదేశాంగమంత్రి చోసన్ హుయి హెచ్చరించిన మరుసటి రోజే ఐసిబిఎం పరీక్ష నిర్వహించడం గమనార్హం. గత రెండు నెలల్లో ఉత్తర కొరియా 50కిపైగా క్షిపణి పరీక్షలు నిర్వహించింది. వాటిలో అధికభాగం స్వల్ప శ్రేణివి కాగా, కొన్ని దీర్ఘశ్రేణివి కూడా ఉన్నాయి. అమెరికా లోని ప్రతి అంగుళాన్నీ తాకేలా అణ్వా యుధాలను మోసు కు వెళ్లే క్షిపణులను తయారు చేయాలన్న లక్ష్యంతో ఉత్తర కొరియా పదేపదే క్షిపణి పరీక్షలు జరుపుతున్నట్లుగా భావిస్తున్నారు.

## రాహుల్ గాంధీని బాంబు పెట్టి చంపుతాం ఇండోర్‌లో లేఖ కలకలం

**ఇండోర్, నవంబరు 18:** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే



లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర చేపట్టిన విషయం విదితమే. కన్యాకుమారి నుంచి మొదలైన ఈ యాత్ర కశ్మీర్ వరకు సాగనుంది. ఇప్పటికే తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహా రాష్ట్రల్లో ముగిసి ప్రస్తుతం మధ్యప్రదేశ్‌కు చేరుకుంది. రైతులు, కూలీలు, విద్యార్థులు అందరిని కలుసు కుంటూ, వారి కష్టాలను తెలుసుకుంటూ రాహుల్ గాంధీ ముందుకు సాగుతున్నారు. ఇప్పటి వరకు పాదయాత్ర జరిగిన అన్ని రాష్ట్రాల్లో రాహుల్ గాంధీ జోడో యాత్ర ఎలాంఇ ఆటంకాలు లేకుండానే ప్రశాంతంగా సాగింది. కానీ ఇటీవల మహారాష్ట్ర నుంచి ఈ యాత్ర మధ్యప్రదేశ్‌కు చేరుకుంది. ఈ తరుణంలో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఓ స్వీట్ షాప్‌లో సంచలన లేఖ బయటపడింది. రాహుల్ గాంధీని బాంబు పెట్టి చంపుతామంటూ ఓ లేఖ స్వీట్‌షాప్లఓ దొరకడం కలకలం రేపుతోంది. బెదిరింపు లేఖ బయటపడడంతో వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. రాహుల్ గాంధీకి భద్రత కట్టుదిట్టం చేశారు. ఈ లేఖ ఎవరిక్కడ పెట్టారని, స్వీట్ సాప్ దాని పరిసర ప్రాంతాల్లోని సిసి కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అయితే ఈ నెల 24వ తేదీన ఇండోర్‌లోని ఖల్సా స్టేడియంలో రాహుల్ గాంధీ రాత్రి బస చేయనున్నారు. అయితే ఎవరో కావాలనే ఈ లెటర్ పెట్టారని పోలీసులు భావిస్తునారు. దర్యాప్తు మాత్రం సీరియస్‌గా చేస్తామని తెలిపారు. దీంతో 24వ తేదీ ఏం జరుగుతోంది అని ఉత్కంఠ మాత్రం నెలకొంది.

## ఉజ్జయిని మహాకాళ్ మందిర్‌లో సెల్‌ఫోన్‌ల వినియోగంపై నిషేధం

**భోపాల్, నవంబరు 18:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ప్రవేశించి ఉజ్జయిని మహాకాల్ ఆలయం దారిలో వెళ్లడానికి వారం రోజుల ముందే రాజకీయంగా ఓ వివాదం భగ్గుమన్నది. అదేమంటే.. మహాకాళ్ మందిర్ అధికార యంత్రాంగం కొన్ని రోజుల ముందే ఆలయం గర్భగుడిలో సెల్‌ఫోన్ల వాడకాన్ని నిషేధించింది. ఆలయం లోపల భాగాన్ని చిత్రించడాన్ని నిరోధించడానికే ఆలయం అధికారయంత్రాంగం ఈ విధమైన నిషేధాన్ని అమలు చేసింది. అయితే ఈ వ్యవహారాన్ని రాహుల్‌గాంధీ యాత్రతో ప్రతిపక్ష కాంగ్రెస్ ముడిపెట్టింది. పైగా ఉద్దేశపూర్వకంగానే ఆలయం లోపల సెల్‌ఫోన్ వినియోగాన్ని నిషేధించారని కాంగ్రెస్ పార్టీ అంటున్నది. భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్‌గాంధీ వచ్చేనెల మొదటివారంలో మహాకాళ్ ఆలయాన్ని సందర్శించి పూజలు చేయాల్సి ఉన్నది. మహాకాళ్ మందిర్‌లో తమ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రార్థనలు, పూజలు జరపకుండా ఉండేందుకే రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఒత్తిడి కారణంగానే దేవాలయం మేనేజ్‌మెంట్ ఆలయం గర్భగుడిలో సెల్‌ఫోన్‌లను ఉపయోగించారదని నిషేధం విధించిందని మాజీ న్యాయశాఖమంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే పిసి శర్మ ఆరోపించారు. ఇంతెందుకు వారం రోజుల క్రితం తాను అదే ఆలయానికి వెళ్లి దర్శనం చేసి పూజలు చేసినప్పుడు ఇటువంటి నిషేధం ఏదీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఆలయంలో జరిపే పూజలు, ప్రార్థనల సందర్భంగా ఎటువంటి ప్రచారం లభించకూడదనే ఇటువంటి తక్షణ నిర్ణయం బిజెపి ప్రభుత్వం తీసుకున్నదని స్పష్టమవుతున్నది. అలాగే మరో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సజ్జన్‌సింగ్ వర్మ మాట్లాడుతూ.. ఆకస్మాత్తుగా మహాకాళ్ మందిర్ అధికార యంత్రాంగం తీసుకున్న నిర్ణయం వెనక బిజెపి ఉద్దేశమేమిటో స్పష్టంగా అర్థం అవుతున్నదని అన్నారు. అయితే బిజెపి ఎత్తుగడలేవీ భారత్ జోడో యాత్రపై, కాంగ్రెస్ పార్టీపై ప్రభావం చూపబోవని సజ్జన్ సింగ్ అన్నారు. ఇదిలా ఉండగా.. మహాకాల్ మందిర్‌లో సెల్‌ఫోన్‌ల వినియోగంపై నిషేధం విధించింది మందిర కమిటీ అధికార యంత్రాంగమే తప్ప రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాదని, అయితే దీన్ని రాజకీయంతో ముడిపెట్టడం చాలా తప్పని రాష్ట్ర హోంమంత్రి నరోత్తం మిశ్రా అన్నారు.

# యుపిఎకు ఉద్ధవ్ గుడ్‌బై?

## సావర్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలతో ఉద్ధవ్ వర్గం నిరసన
## సావర్కర్ సిద్ధాంతాన్నే అనుసరిస్తామన్న ఉద్ధవ్ వర్గం ఎంపీలు

**ముంబయి, నవంబరు 18:** హిందూత్వ సిద్ధాంతకర్తగా పేరున్న విడి సావర్కర్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. రాహుల్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి, శివసేన షిండే వర్గం మహారాష్ట్ర రాజకీయాల్లో హిందూత్వ అజెండాకు తామే నిజమైన వారసులమని ప్రకటించుకునే యత్నంలో ఉద్ధవ్ ఠాక్రేపైనా విమర్శలు గుప్పించాయి. కాంగ్రెస్ పట్ల ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేన మెతక వైఖరి అవలంభిస్తోందని విమర్శించాయి. శివసేన వ్యవస్థాపకుడు బాల్‌ఠాక్రే హిందూత్వ సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఉద్ధవ్ వెళ్తున్నారని దుయ్యబట్టాయి. దాంతో, ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేన ఆత్మరక్షణలో పడినట్టయింది. సావర్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలతో శివసేన ఉద్ధవ్ వర్గం కాంగ్రెస్‌తో తెగతెంపులకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్, ఎన్‌సిపితో కలిసి మహా వికాస్ అఘాడీ పేరుతో శివసేన కూటమి ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల షిండే వర్గం తిరుగుబాటు చేసేవరకూ ఉద్ధవ్ నేతృత్వంలోని కూట మి మహా రాష్ట్రలో అధికారం చెలా యించింది. సావ ర్కర్‌ను తమ సిద్ధాం తకర్తగా భావించే శివసేన.. రాహుల్ వ్యాఖ్యలపై మండి పడుతోంది. శివసేన ఉద్ధవ్ వర్గానికి చెందిన ఎంపి సంజయ్‌రౌత్ ఇప్పటికే తాము కూటమిలో కొనసాగలేమని అన్నారు. మరో ఎంపి అరవింద్ సావంత్ కూడా ఆయనతో గొంతు కలిపారు. అయితే, దీనిపై తుది నిర్ణయం ఉద్ధవ్‌దేనని వారు స్పష్టం చేశారు. సావర్కర్ సిద్ధాంతాన్ని తాము విశ్వసిస్తామని సంజయ్ రౌత్ తేల్చి చెప్పారు. అందుకు తాము ప్రాధాన్యత ఇస్తామని కూడా ఆయన అన్నారు. ఇదే అంశంపై ఉద్ధవ్ కుమారుడు ఆదిత్య ఠాక్రేను ప్రశ్నించగా..ఉద్ధవ్, సంజయ్‌రౌత్ ఏం చెప్పారో అదే తమ విధానమని స్పష్టం చేశారు. సావర్కర్ విషయంలో ఉద్ధవ్‌ఠాక్రే గురువారమే తన వైఖరిని స్పష్టం చేశారు. విడి సావర్కర్ అంటే తమకు అపార గౌరవం ఉందని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్‌ఠాక్రే అన్నారు. అలాంటి వ్యక్తిపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను సమర్థించబోనని తెలిపారు. అదే సమయంలో బిజెపిపైనా విమర్శలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడైన సావర్కర్‌కు కేంద్రం ఎందుకు భారత రత్న ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలను ఉద్ధవ్ ఠాక్రే తప్పుబట్టారు. సావర్కర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలను అంగీకరించబోనని చెప్పారు. సావర్కర్ అంటే తమకు ఎనలేని అభిమానం ఉందని, అది ఎన్నటికీ చెదిరిపోదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బిజెపి విమర్శలనూ తిప్పికొట్టారు. తమను విమర్శించే ముందు, జమ్మూకశ్మీర్‌లో పిడిపితో కలిసి అధికారం ఎలా పంచుకున్నారో సమాధానం చెప్పాలని బిజెపిని డిమాండ్ చేశారు. పిడిపి నేతలు భారత్ మాతాకీ జై అని ఎప్పటికీ నినదించరని, అలాంటివారితో ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేశారని బిజెపిని ఠాక్రే ప్రశ్నించారు. మహారాష్ట్రలో ఈ ఏడాది జూన్ వరకు కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ఉద్ధవ్ ప్రభుత్వాన్ని నడిపిన విషయం తెలిసిందే.

## ఒక్కరోజులో కరోనా కేసులు 654, ఐదుగురు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,67,967

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 654 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,67,967కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,30,380 మంది కోలుకోగా 7034 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,553కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,34,891కి చేరగా,79,85,630మంది వరకు కోలుకున్నారు.1,48,402మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,24,839కి చేరింది.అందులో 67,51,383మంది కోలుకున్నారు.71,443మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,70,642కి చేరింది. అందులో 40,28,731మంది కోలుకున్నారు.40,302మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,713కి చేరింది. అందులో 35,55,086మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## రాజీవ్‌గాంధీ హంతకుల విడుదలపై రివ్యూ పిటిషన్ వేసిన కేంద్రం

న్యూఢిల్లీ: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్య కేసులో ఆరుగురు దోషులను విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. దోషులను విడుదల చేయడంపై తమ వాదన వినిపించేందుకు అవకాశం కల్పించాలని, తీర్పును సమీక్షించాని పిటిషన్‌లో కోరింది. వాదనలు వినకుండా దోషులను విడుదల చేయడం..సహజ న్యాయ సూత్రాలకు పిటిషన్‌లో పేర్కొంది. రాజీవ్ హత్య కేసులో దోషులందరినీ విడుదల చేస్తూ సుప్రీంకోర్టు ఈ నెల 11న జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేంద్రం సమీక్ష పిటిషన్ వేసింది. కేంద్ర ప్రభుత్వ వాదన వినకుండానే తీర్పు వెల్ల డించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.


హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
అర్బన్ ఫారెస్ట్రీ
HGCL కార్యాలయ భవనం, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్-500 032

Rc.No.1111/UF/HMDA/2022 సంక్షిప్త టెండరు ప్రకటన తేదీ: 15.11.2022

HMDA అధికారి పరిధిలో మొక్కల సంబంధిత మెటీరియల్ సేకరణ మరియు ఇతర పనుల నిమిత్తం, ఏ రాష్ట్రంలో లేదా కేంద్ర ప్రభుత్వ విభాగాలు/సంస్థలలో ఈ తరహా స్వభావ పనుల అమలులో గత అనుభవం కలిగిన నమోదిత కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై టెండర్‌లను HMDA కోరుతోంది. టెండర్లు ఫైల్ చేయడానికి చివరి తేదీ: 25.11.2022. తదుపరి వివరాలకు దయచేసి ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www. eprocurement.telangana.gov.in దర్శించండి.

DIPR No.9206-PP/CL/Advt/1/2022-23 తేది: 18.11.2022 సం/- డైరెక్టర్, అర్బన్ ఫారెస్ట్రీ HMDA

రిజిస్ట్రారు వారి కార్యాలయము, అసాంఘిక కార్యకలాపాల (నియంత్రణ) ట్రిబ్యునల్, ఛాంబర్ నెం.15, గ్రౌండ్ ఫ్లోర్, బ్లాకు 'ఎ' ఢిల్లీ హై కోర్టు, న్యూఢిల్లీ-110503

RE: ప్రకటన నెం.S.O.4559(E) తేదీ: 27వ సెప్టెంబరు 2022 యందు అసాంఘిక కార్యకలాపాలు (నియంత్రణ), 1967 విభాగం 3 ఉపవిభాగము (1) మరియు (3) ల యందు నోటిఫికేషను నెం.S.O.4758(E) తేదీ: 06 అక్టోబరు, 2022 ద్వారా చదువదగు విధంగా గల చట్టాల ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (PFI) మరియు దాని యొక్క సహచర సంస్థలు లేదా అనుబంధ లేదా ఫ్రంట్‌లు రిహాబ్ ఇండియా ఫౌండేషన్ (RIF), క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (CFI), ఆల్ ఇండియా ఇమామ్స్ కౌన్సిల్ (AIIC), నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ (NCHRO), నేషనల్ ఉమెన్స్ ఫ్రంట్, జూనియర్ ఫ్రంట్, ఎంపవర్ ఇండియా ఫౌండేషన్ అండ్ రీహాబ్ ఫౌండేషన్, కేరళలను 28వ సెప్టెంబరు 2022 యందు ప్రకటిస్తుంది.

To,

**పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (PFI) మరియు దాని సహచర సంస్థలు లేదా అనుబంధ సంస్థలు లేదా ఫ్రంట్‌లు**

కేంద్ర ప్రభుత్వము అసాంఘిక కార్యకలాపాలు (నియంత్రణ) చట్టము, 1967 (37 ఆఫ్ 1967) యందలి విభాగము 3 ఆఫ్ ఉప విభాగము (1) మరియు (3)ల యందు ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ (ఇక మీదట "ది యాక్టు"గా వ్యవహరింపబడునది) పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (PFI) మరియు దాని సహచరులు లేదా అనుబంధములు లేదా ఫ్రంట్‌లను నోటిఫికేషను నెం. S.O.4559(E), తేదీ: 27వ సెప్టెంబరు, 2022 (భారత అధికార రాజపత్రము, ఎక్స్ట్రార్డినరీ పార్టు-(ii) విభాగము 3(ii) ద్వారా ప్రకటించినది.

మరియు ఇదిలాఉండగా, గెజిట్ నోటిఫికేషన్ నెం.S.O.4758(E), తేదీ: 6వ అక్టోబరు, 2022 (భారత అధికార రాజపత్రము, ఎక్స్ట్రార్డినరీ పార్టు-(ii) విభాగము 3(ii) యందు చట్టపు విభాగము 5 ఉప విభాగము (1) యందు చట్టపు విభాగము 4 ఉప విభాగము (1) యందు ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ, కేంద్ర ప్రభుత్వము గౌ॥ Mr. జస్టిస్ దినేష్ కుమార్ శర్మ, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తితో ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది మరియు పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (PFI) మరియు దాని యొక్క సహచర సంస్థలు లేదా అనుబంధ సంస్థలు లేదా ఫ్రంట్‌లు అయిన రీహాబ్ ఇండియా ఫౌండేషన్ (RIF), క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (CFI), ఆల్ ఇండియా ఇమామ్స్ కౌన్సిల్ (AIIC), నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ (NCHRO), నేషనల్ ఉమెన్స్ ఫ్రంట్, జూనియర్ ఫ్రంట్, ఎంపవర్ ఇండియా ఫౌండేషన్ అండ్ రీహాబ్ ఫౌండేషన్, కేరళలను "అసాంఘిక సహచర సంస్థలు"గా తెలుపబడిన చట్టపు విభాగము 4 ఉప విభాగము (1) ద్వారా సరైన కారణములు గలవిగా ప్రకటించేందుకు న్యాయ నిర్ణేతగా నియమించడమైనది. కావున ప్రస్తుతం, చట్టపు విభాగము 4 ఉప విభాగము (2) క్రింద ఈ ప్రకటన సర్వీసు తేదీ నుండి 30 రోజులలోపుగా మీ యొక్క సహచార సంస్థలను చట్టపు విభాగము 4(3) క్రింద న్యాయనిర్ణేత ద్వారా ఎందుకు ఇట్టి ప్రకటనను నిర్ధారిస్తూ ఉత్తర్వులను జారీ చేయకూడదో తెలుపగలరని పిలుపునివ్వబడుచున్నది.

ఒకవేళ, ఏవేని అభ్యంతరములు/ప్రత్యుత్తర అఫిడవిట్లు ఉన్నట్లయితే, వాటిని ట్రిబ్యునల్ యొక్క తదుపరి విచారణ తేదీకి ముందుగా దిగువ సంతకందారు కార్యాలయము ఛాంబర్ నెం.15, గ్రౌండ్ ఫ్లోర్ 'ఎ' బ్లాకు, ఢిల్లీ హైకోర్టు, షేర్‌షా రోడ్డు, న్యూఢిల్లీ-110503 వారి ఎదుట ఫైల్ చేయవచ్చును/సమర్పించవచ్చును. ఒకవేళ అట్టి అభ్యంతరములు/ప్రత్యుత్తరములు మరియు పత్రాలు ప్రాంతీయ భాషల్లో ఉన్నట్లయితే, ఆంగ్లంలో తర్జుమా చేసిన కాపీలను జతపరచవలెను.

మీరు 08.12.2022న సా.4.00 గం.లకు ట్రిబ్యునల్ ఎదుట కోర్టు గది నెం.24, గ్రౌండ్ ఫ్లోర్ 'ఎ' బ్లాకు, ఢిల్లీ హైకోర్టు, షేర్‌షా రోడ్డు, న్యూఢిల్లీ-110503 వారి ఎదుట తదుపరి విచారణ ప్రక్రియ నిమిత్తం అధీకృత వ్యక్తి ద్వారా హాజరు కావచ్చును.

31వ అక్టోబరు, 2022 తేదీన అసాంఘిక కార్యకలాపాలు (నియంత్రణ) ట్రిబ్యునల్, ఢిల్లీ హైకోర్టు, న్యూఢిల్లీ యందు నా యొక్క చేవ్రాలు మరియు సీలు వేయబడి జారీ చేయబడినది.

(రీతేష్ సింగ్)
రిజిస్ట్రారు
అసాంఘిక కార్యకలాపాలు (నియంత్రణ) ట్రిబ్యునల్

DP/9403/2022

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
(www.drdo.gov.in)

ప్రకటన నెం.DYSL-SM/HRD/JRF/REC/2022/2 తేది: 01.11.2022

**DRDO యంగ్ సైంటిస్ట్స్ ల్యాబొరేటరీ ఫర్ స్మార్ట్ మెటీరియల్స్ (DYSL-SM)**

కంచన్‌బాగ్, హైదరాబాద్-500058 URL: http://www.drdo.gov.in

**జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (JRF) ప్రధానానికి ఇంటర్వ్యూ**

దేశ రక్షణ కోసం స్మార్ట్ మెటీరియల్ టెక్నాలజీ సొల్యూషన్‌ల అభివృద్ధి కొరకు DRDO యంగ్ సైంటిస్ట్స్ ల్యాబొరేటరీ ఫర్ స్మార్ట్ మెటీరియల్ (DYSL-SM) అంకితమైయున్నది.

(DYSL-SM) వారు షేప్ మెమోరీ అల్లాయ్స్ అండ్ థర్మో ఎలక్ట్రిక్ మెటీరియల్స్‌తోసహా స్మార్ట్ మెటీరియల్స్ యొక్క అభివృద్ధి ప్రాజెక్టు పై పని చేసేందుకుగాను **ఒక (01) జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ (JRF)** పదవి కోసం దరఖాస్తులను ఆహ్వానించుచున్నారు.

| వ.నెం. | విషయము | కావలసిన అర్హతలు | పదవి/నెం.లు |
|---|---|---|---|
| 01. | మెటీరియల్ సైన్స్/ మెటీరియల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/ మెటీరియల్ సైన్స్ అండ్ టెక్నాలజీ | మెటీరియల్ సైన్స్/మెటీరియల్స్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/మెటీరియల్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ/మెటాలర్జికల్ ఇంజనీరింగ్ యందు ఎం.ఎస్సీ/ఎం.ఎస్సీ(టెక్)/బి.టెక్/బి.ఇ. యందు ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత మరియు చెలామణి యందు గల GATE స్కోర్ (లేదా) మెటీరియల్స్ సైన్స్/మెటీరియల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/మెటీరియల్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ యందు ఎం.టెక్/ఎం.ఈ. ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత, అంతకుముసుపు పైన తెలిపిన డిగ్రీలతో ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత లేదా ఫిజిక్స్/అప్లయిడ్ ఫిజిక్స్/సాలిడ్ స్టేట్ ఫిజిక్స్/ఇంజనీరింగ్ ఫిజిక్స్ లేదా కెమిస్ట్రీ/అప్లయిడ్ కెమిస్ట్రీ **కావలసిన అర్హతలు:** గతంలో రీసెర్చ్ అనుభవం/థీసిస్ లేదా ప్రాజెక్టు పని మరియు స్మార్ట్ మెటీరియల్స్‌ను గురించిన పరిజ్ఞానం సింథసిస్ మెటీరియల్స్ మరియు మెటీరియల్స్ యొక్క వర్గీకరణ సాంకేతికతను గురించి పని పరిజ్ఞానము | JRF/ 01 No. |

**మరిన్ని వివరములు మరియు దరఖాస్తు ఫారము (అనుబంధం-I నుండి III వరకు) www.drdo.gov.in యందు What's New ను చెక్ చేయగలరు.**

**సాధారణ నిబంధనలు:**

1. అర్హత గల అభ్యర్థులు పూరించిన దరఖాస్తు ఫారమును (అనుబంధం-I నుండి III, DRDO వెబ్‌సైటు What's New) స్వయం సంతకంతో కూడిన డిగ్రీ ధృవపత్రాలు, GATE స్కోర్ కార్డు, కుల ధృవీకరణ పత్రం మరియు ఇతర సంబంధిత రుజువులు (సింగిల్ pdf ఫైలు, 10 MB లకు మించినది) irfsm2022@gmail.com నకు ఈ ప్రకటన ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ప్రచురింపబడిన 21 రోజుల లోపు చేరునట్లుగా ఇ-మెయిల్ చేయవలెను. దీనికి అదనంగా, అభ్యర్థులు వివరములను https://tinyuri.com/msjrf2022 నకు సమర్పించవలెను. ఒకవేళ స్కాన్ చేయబడిన దరఖాస్తు లేదా ఆన్‌లైన్ ఫారములలో ఏదైనా లేని పక్షంలో దరఖాస్తులు అర్హత నుండి తీసివేయబడతాయి.
2. దరఖాస్తుల పరిశీలన GATE స్కోర్, డిగ్రీలో సాధించిన మార్కులు, కావలసిన అర్హత ప్రమాణాల సాధన, మరియు (ఒకవేళ ఉన్నచో) సంబంధిత పని అనుభవం ప్రాతిపదికపై ఆధారపడి ఉంటుంది. దరఖాస్తు చేయు తేదీ నాటికి GATE స్కోర్ చెలామణి యందు ఉండవలెను.
3. పరిశీలన పూర్తయిన మీదట, షార్ట్‌లిస్ట్ చేయబడిన మరియు వెయిట్‌లిస్టు చేయబడిన దరఖాస్తుదారుల జాబితా DRDO వెబ్‌సైటు పై ప్రకటింపబడుతుంది. షార్ట్‌లిస్టు చేయబడిన అభ్యర్థులకు తేదీ, సమయము మరియు ప్రదేశము ఇ-మెయిల్ ద్వారా తెలియజేయబడుతుంది. షార్ట్‌లిస్టు చేయబడిన అభ్యర్థులు తమ హాజరును ఇంటర్వ్యూ తేదీకి కనీసం మూడు రోజులు ముందుగా ఇ-మెయిల్ ద్వారా తెలియజేయవలెను.
4. ఇంటర్వ్యూ ప్రాతిపదికపై, తెలుపబడిన ఖాళీలకు అభ్యర్థుల ప్యానెల్ రూపొందించబడుతుంది. ఇట్టిది 1 సంవత్సరం పాటు చెలామణియందు ఉంటుంది. ఏదిఏమైనా, జాబితాయందు చేర్పు, ఏదేని అభ్యర్థికి ఫెలోషిప్‌ను ఆఫర్ చేసినట్లుగా భావించ యోగ్యం కాదు, సంవత్సరంలో ఖాళీలు ఏర్పడినప్పుడు భర్తీ చేయబడదగినదిగా ఉంటుంది. ఒకవేళ అర్హత గల అభ్యర్థి లేనట్లయితే, డైరెక్టరు, DYSL-SM వారికి ఏ అభ్యర్థినైనా తిరస్కరించు అధికారము కలదు.
5. ఒకవేళ ఎంపిక కాబడితే, జాయినింగ్ సమయంలో అభ్యర్థి పరిశీలన నిమిత్తం ధృవపత్రాలు/రుజువులను సమర్పించాల్సి ఉంటుంది. ఒకవేళ ఎంపిక కాబడినట్లయితే, జాయివింగ్ నిమిత్తం ఎటువంటి TA/DA లు చెల్లింపబడవు.
6. ఫెలోషిప్ పారితోషికాలు: JRF కొరకు అమలులో ఉన్న H.R.A. తో సహా రూ.31,000/- మరియు DRDO నిబంధనల ప్రకారం ఇతర పారితోషికాలు.
7. **పదవీ కాలము:** ఈ పదవి తరహా తాత్కాలికమై ఉంటుంది మరియు ప్రాథమికంగా 02 (రెండు) సంవత్సరాలుగా ఉండును. తదుపరి SRF గ్రేటనకు అప్‌గ్రేడేషన్ DRDO నిబంధనల ప్రకారం ఉంటుంది.
8. **వయోపరిమితి:** JRF కోసం దరఖాస్తు తేదీ నాటికి గరిష్ట వయోపరిమితి 28 సంవత్సరాలు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం SC/ST అభ్యర్థులకు వయోపరిమితిలో 5 సంవత్సరాల మినహాయింపు మరియు OBC అభ్యర్థులకు 3 సంవత్సరాల మినహాయింపు ఉంటుంది.
9. JRF పదవి కోసం డిగ్రీ కోర్సును పూర్తి చేసి/ప్రొవిజనల్ ధృవపత్రము కలిగిన వారు మాత్రమే దరఖాస్తు చేయుటకు అర్హులు.
10. డైరెక్టరు, DYSL-SM వారి అనుమతి ఉన్న పక్షంలో, JRF అభ్యర్థులు ఏదేని విశ్వవిద్యాలయం/సంస్థ యందు పదవీ కాలంలో పార్ట్‌టైం Ph.D. (ఎంపికైన పక్షంలో) 3 నమోదు చేసుకొనవచ్చును.
11. ఫెలోషిప్ ఆఫరు చేయబడిన అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ DRDO యందు తీసుకొనబడుటకు కన్ఫర్ చేసినట్లుగా కాదు.
12. ఏదేని DRDO ల్యాబొరేటరీలు/కేంద్రాలలో గతంలో JRF పదవి ఆఫర్ చేయబడిన అభ్యర్థులు తిరిగి దరఖాస్తు చేయుటకు అర్హులు కాదు.
13. ఏదేని ప్రభుత్వ/ప్రజారంగ అండర్‌టేకింగ్/స్వతంత్ర సంస్థ యందు పని చేయు అభ్యర్థులు ఇంటర్వ్యూనకు హాజరయ్యేందుకు నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ (అనుబంధం-II & III)ను సమర్పించవలెను.

CBC 10301/11/0142/2223 డైరెక్టరు, DYSL-SM

# ఇకపై నకిలీ సర్టిఫికెట్లకు చెక్

## అందుకోసం స్టూడెంట్ అకడమిక్ వెరిఫికేషన్ సర్వీస్ పోర్టల్

## ప్రారంభించిన విద్యా శాఖ మంత్రి సబిత, డిజిపి మహేందర్‌రెడ్డి




**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇకపై ఫేక్ సర్టిపికెట్లకు రాష్ట్ర ప్రభుత్వం చెక్ పెట్టనుంది. ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులు సమర్పించే సర్టిఫికెట్లు.. ఉన్నత ఉద్యోగాలకు వెళ్లే వారికి సంబంధించిన వారి సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను ఇకపై సులభతరం కానుంది. రాష్ట్రంలో ఫేక్ సర్టిఫికెట్స్‌ను అరికట్టడం కోసం అలాగే సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను సులభతరం చేయడం కోసం తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రత్యేక పోర్టల్‌ను రూపొందించింది. ఉన్నత విద్యా మండలి రూపొందించిన స్టూడెంట్ అకడమిక్ వెరిఫికేషన్ సర్వీస్(ఎస్ఏవీఎస్) పోర్టల్‌ను విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, డీజీపీ డాక్టర్ ఎం మహేందర్‌రెడ్డి శుక్రవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, కెయూ వీసీ ప్రొఫెసర్ కె రమేష్ కుమార్, మహాత్మాగాంధీ వీసీ ప్రొఫెసర్ సీహెచ్ గోపాల్‌రెడ్డి, పాలమూరు యూనివర్సిటీ వీసీ లక్ష్మికాంత్‌రాథోడ్, ఉన్నత విద్యా మండలి కన్సల్టెంట్ ప్రొఫెసర్ సదానందం, అధికారులు సూర్యప్రకాష్, భానురేఖ, కవిత, సునీత తదితరులు పాల్గొన్నారు. పోర్టల్‌ను ప్రారంభించిన అనంతరం విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఫేక్ సర్టిఫికెట్లకు చెక్ పెట్టడం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా స్టూడెంట్ అకడమిక్ వెరిఫికేషన్ సర్వీస్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభించినట్టు తెలిపారు. 2010 నుంచి 2021 వరకు డిగ్రీ ఆపై చదువులకు సంబంధించిన విద్యార్థులను వివరాలను ఈ ఫోర్టల్‌లో పొందుపరచినట్టు తెలిపారు. సుమారు 25 లక్షల మంది వివరాలను ఫోర్టల్‌లో ఉంచామన్నారు. ఇకపై ఉన్నత విద్య కోసం వెళ్లే వారికి.. అలాగే ఉన్నత ఉద్యోగాల కోసం వెళ్లే వారికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పెద్దగా ఇబ్బంది కాదని.. అలాగే ఫేక్ సర్టిఫికెట్లు వచ్చే అవకాశమే లేదని మంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్‌లో ఇంటర్‌తోపాటు, ఎస్ఎస్‌సీ విద్యార్థుల వివరాలను కూడా ఇందులో చేర్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలోని 15 యూనివర్సిటీలకు చెందిన విద్యార్థుల వివరాలను ఈ ఫోర్టల్‌లో పొందుపర్చినట్టు మంత్రి స్పష్టం చేశారు. ఈ పోర్టల్‌తోపాటు తెలంగాణ ఉన్నత విద్యా మండలికి చెందిన వెబ్‌సైట్‌ను రీడిజైన్ చేయగా.. 28 భాషల్లో అందుబాటులో ఉన్న రీడిజైన్ వెబ్‌సైట్‌ను మంత్రి ప్రారంభించారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని డిగ్రి, ఆపై చదువులు చదివిన వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఇకపై సులభతరం కానుందన్నారు. ఉన్నత విద్యా మండలి రూపొందించిన స్టూడెంట్ అకడమిక్ వెరిఫికేషన్ సర్వీస్ ద్వారా ఇన్‌స్టంట్ వెరిఫికేషన్‌ను అలాగే డీటెయిల్డ్ వెరిఫికేషన్ అని రెండు విధాలుగా రూపొందించినట్టు తెలిపారు. ఇన్‌స్టంట్ వెరిఫికేషన్ అంటే విద్యార్థి పేరు, ఇయర్ ఆఫ్ రిజిస్ట్రేషన్, పాస్ అయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనే వివరాలను ఇస్తామని.. వీటిని ఉచితంగానే ఇస్తామన్నారు. అయితే డీటెయిల్డ్ వెరిఫికేషన్‌కు రూ. 1500 ఛార్జ్ ఉంటుందని.. అందులో విద్యార్థి పేరు, పాస్ వివరాలు, మార్కులు, సబ్జెక్టులు, గ్రేడ్ ఇలా పూర్తి సమాచారిన్ని ఇవ్వనున్నట్టు చెప్పారు. సర్టిఫికేషన్ కోసం ఎవరు.. ఎవరిని నేరుగా కలవాల్సిన అవసరం ఉండదని.. అంతా ఆన్‌లైన్‌లోనే ఉంటుందని లింబాద్రి స్పష్టం చేశారు. వివరాలు కావల్సి వారు తమ పూర్తి వివరాలను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలికి చెందిన వెబ్‌సైట్‌ను రీడిజైన్ చేసి 28 భాషల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్టు తెలిపారు.

### డిసెంబర్ 10న ఆర్‌జీయూకేటీ స్నాతకోత్సవం

బాసరలో ఉన్న ట్రిపుల్ ఐటీ ఆర్‌జీయూకేటీ స్నాతకోత్సవాన్ని డిసెంబర్ 10న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఇప్పటికే ప్రారంభించినట్టు యూనివర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ ప్రొఫెసర్ వెంకటరమణ తెలిపారు. కొద్ది రోజుల క్రితం యూనివర్సిటీ జూనియర్స్‌ను కొందరు సీనియర్లు ర్యాగింగ్ చేశారని.. ర్యాగింగ్‌కు గురైన విద్యార్థుల ఫిర్యాదు మేరకు ఇప్పటికే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడిన అనంతరం ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపై చర్యలు తీసుకోనున్నట్టు వెంకటరమణ స్పష్టం చేశారు.



విషవాయువుతో ఆసుపత్రిలోచికిత్సపొందుతున్న విద్యార్థులను పరామర్శిస్తున్న ఎర్రోళ్ల శ్రీనివాస్, కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు

## కస్తూర్బాగాంధీ జూ. కళాశాలలో విషవాయువుతో
## 37 మంది విద్యార్థినులకు అస్వస్థత

**హైదరాబాద్ (కంటోన్మెంట్), నవంబరు 18, ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్ మారేడ్‌పల్లిలోని కస్తూర్బాగాంధీ జూనియర్ కళాశాల భవనంలో నుంచి శుక్రవారం మధ్యాహ్నం విషవాయువు లీక్ కావడంతో 37 మంది ఇంటర్ విద్యార్థినులు అస్వస్థతకు గురైయ్యారు. కళాశాల 2వ అంతస్థులో నుంచి అకస్మాత్తుగా విషయవాయువు వ్యాపించడంతో విద్యార్థినీలకు, దగ్గు, వాంతులు వ్యాపించడంతో విషయం తెలుసుకున్న మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక సంఘటన స్థలానికిచేరుకొని మారేడ్‌పల్లి పోలీసులకు, మెడికల్ ఆఫీసర్లకు అంబెలెన్స్‌లకు సమాచారం అందించారు. స్వస్థతకుగురైన 37 మంది బాలికలను కళాశాల పక్కనే ఉన్న గీతా నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలో చేర్పించారు. విషయం తెలిసిన వెంటనే కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న, తెలంగాణరాష్ట్ర ఇన్‌ఫ్రస్ట్రక్షర్ డెవలప్‌మెంట్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాధితులను పరామర్శించారు. విషయ వాయువుతో ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న విద్యార్థినీలు అధైర్య పడకూడదని ఎమ్మెల్యే సాయన్న, మెడికల్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనులు హామీ ఇచ్చారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మెడికల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విషవాయువుతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు నిలకడగానే ఉన్నట్లు హైదరాబాద్ జిల్లా డిఎం అండ హెచ్ఓ డాక్టర్ వెంకటీ తెలిపారు.

### కళాశాల యాజమాన్యంపై విద్యార్థినుల తల్లిదండ్రుల ఆగ్రహం

కళాశాల ప్రాంగణంలో విషవాయువు వ్యాపించి అస్వస్థతకుగురైనట్లు కళాశాల యాజమాన్యం తమ సమాచారం అందించలేదని విద్యార్థుల తల్లిదండ్రులు కస్తూర్బా జూనియర్ కళాశాల యాజమాన్యంపై మండిపడ్డారు.

### ప్రత్యేక చొరవ తీసుకున్న పోలీసులు

విషవాయువుతో అస్వస్థతకు గురైన విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించేందుకు మారేడ్‌పల్లి పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని బాధితులకు సకాలంలో వైద్యం అందించేందుకు మహంకాళి ఏసిపి రమేశ్, ఇన్‌స్పెక్టర్లు నేతాజీ, నాగేశ్వర్‌రావ్, కావేటి శ్రీనివాస్‌లు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

# స్కాలర్‌షిప్‌కు అర్హత లేని వారికి
# ఫీజులో 40 శాతం మినహాయింపు

విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త;** ప్రభుత్వ స్కాలర్‌షిప్‌కు అర్హత లేని బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు కరోనా నేపథ్యంలో గత రెండు విద్యా సంవత్సరాలకు సంబంధించిన ఫీజులో 40 శాతం మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిదని విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. 2018-19, 2019-20 విద్యా సంవత్సరాల్లో కరోనా విస్తరించిన నేపథ్యంలో ప్రత్యక్ష తరగతులు జరగకపోవడం వసతి గృహాల నిర్వహణ లేకపోవడం వల్ల విద్యార్థులపై భారం పడకుండా ఈ మినహాయింపు ఇస్తున్నట్టు మంత్రి తెలిపారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి విద్యార్థులకు ఊరట కల్పించిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వపరంగా స్కాలర్‌షిప్‌కి అర్హత ఉన్న విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్ అందలేదన్న కారణంతో వారి సర్టిఫికెట్స్‌ను ఇవ్వకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు తన దృష్టికి తీసుకువచ్చారని మంత్రి సబిత తెలిపార. స్కాలర్‌షిప్‌తో సహా సంబంధం లేకుండా విద్యార్థులకు వారి సర్టిఫికెట్లను అడిగిన వెంటనే అందించాలని బాసరల ట్రిపుల్ ఐటీ వైస్‌ఛాన్సలర్‌ను ఆదేశించినట్టు మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.

# మనీసర్క్యులేషన్ మోసం.. ఢిల్లీ కేటుగాడి అరెస్టు

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** ఘజియాబాద్ కేంద్రంగా కొనసాగిన మనీ సర్క్యులేషన్ మోసం కేసులో ఢిల్లీకి చెందిన కేటుగాడిని సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబం ధించిన వివరాలను సిసిఎస్ జాయింట్ సిపి డాక్టర్ గజా రావు భూపాల్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఉత్తర ఢిల్లీకి చెందిన దీపక్‌శర్మ (27) ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ కేంద్రంగా ఏర్పాటైన డిజినల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ హైదరాబాద్ విభాగానికి ఏడాది క్రితం సీఈఓగా పనిచేశాడు. బంజారాహిల్స్‌లో ఈ కార్యాల యం ఏర్పాటయ్యింది. పురాతన కాలం నవలలను సేకరించి వాటిలోని పేజీలను స్కానింగ్ చేసి, తప్పులు వుంటే సరిదిద్ది తమకు తిరిగి ఇస్తే ప్రతీ నవలకు పది వేల రూపాయల ఇస్తామని, ఇలా నెలకు 50 వేల రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు సంపాదించవచ్చని దీపక్ శర్మ పత్రికల్లో ప్రకటన లు ఇచ్చాడు. ఇతనితో పాటు మరికొందరు ఈ బృందంలో వున్నారు. వీరంతా కలిసి ఆడిన నాటకంలో వేలాది మంది నిండా మునిగారు. ఈ గోల్‌మాల్ కంపెనీ షర తులో భాగంగా 620 మంది అమాయకులు లక్ష రూపాయల నుంచి ఐదు లక్ష రూపాయల వరకు డిపాజిట్లుగా పెట్టారు. ఇలా దీపక్ శర్మ అతని అనుచరులు 15 కోట్ల రూపాయల వరకు అమాయకుల నుంచి వసూలు చేశారు. మొదట్లో కొన్ని నెలల పాటు తమకు డిపాజిట్లు ఇచ్చిన వారికి చెల్లింపులు చేసినా ఆ తరువాత గత జూలై నె లలో బిచాణా ఎత్తేయడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు సిసిఎస్‌లో కేసు నమోదయ్యింది. సిసిఎస్ ఎసిపి ఎస్‌వి హరికృష్ణ సారథ్యం లోని ప్రత్యేక బృందం మొదట ఈ గోల్‌మాల్ కంపెనీకి చెందిన ఘజియాబాద్ వాసి సయ్యద్ సమీర్ (27) (ఇతగాడు ఈ కంపెనీ డైరక్టర్), ఆశిష్ కుమార్ (33), (ఇత ను కూడా డైరక్టర్), అమిత్ శర్మ (36) (కార్యాల ఇంఛార్జిగా వున్నాడు)లను కొన్ని రోజుల క్రితం అరెస్టు చేసి జైలుకు తరలించారు. కాగా పరారీలో వున్న దీపక్ శర్మను తాజాగా ఢిల్లీలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలించి, ఇక్కడి కోర్టులో హాజరు పరిచి జైలుకు పంపారు.



మనీ సర్క్యులేషన్ మోసంలో అరెస్టయిన కేటుగాడు

# అసత్య ప్రచారాలు బాధాకరం

పార్టీ మార్పుపై పుట్టా మధు స్పష్టీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 18:** పార్టీ మార్పు ప్రచారంపై మంథని మాజీ ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్టా మధు స్పందించారు. తాను సొంత పనుల కోసం మాత్రమే ఢిల్లీ వచ్చానని చెప్పారు. పార్టీలు మారుతున్నా అని... కొందరు తనపై ప్రచారం చేయడం బాధాకరంగా ఉందని అన్నారు. తాను కింది స్థాయి నుంచి వచ్చిన వ్యక్తిని అని, కెసిఆర్ తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని పుట్టా మధు తెలిపారు. జిల్లా పరిషత్ కోసం పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. మంథనిలో తనకు పోటీ లేదని... తాను భారీ మెజారిటీతో గెలుస్తానని పుట్టా మధు అన్నారు. పార్టీలో తనకు గుర్తింపు ఉందన్న ఆయన.. తన పేరు చెప్పి పంచాయతీలకు కోట్ల నిధులు విడుదల చేశారని తెలిపారు. అసలు ఢిల్లీ రావాలంటేనే భయం వేస్తోందన్నారు. సొంత పనుల కోసం ఢిల్లీకి వస్తే ప్రతిష్టను దిగజార్చేలా పుకార్లు పుట్టిస్తున్నారని పుట్టా మధు ఆరోపించారు.

# పాఠశాల విద్యలో సస్టెయినింగ్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ వాయిదా

ఆర్డర్ జారీ చేసిన పాఠశాల విద్య డైరెక్టర్

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త;** రాష్ట్రంలో బడిబయట ఉన్న పిల్లలను.. అలాగే డ్రాపౌట్ అయిన పిల్లలను బళ్లో చేర్చడం కోసం పాఠశాల విద్య శాఖ చేపట్టనున్న సస్టెయినింగ్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను వాయిదా వేశారు. చాలా కాలంగా బడికి రాని పిల్లలతోపాటు.. బడిఈడు పిల్లల్లో బడి బయట ఉన్న వారిని.. అలాగే డ్రాపౌట్ అయిన విద్యార్థులను తిరిగి బడిలో చేర్పించడం కోసం పాఠశాల విద్య శాఖ ప్రారంభించనున్న సస్టెయినింగ్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను ప్రారంభించాలని పాఠశాల విద్య డైరక్టర్ ప్రొసిడింగ్స్ జారీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాలలోని 50 శాతం ఉపాధ్యాయులు ప్రతి నెలా మొదటి పనిదినాన పాఠశాల పనులకు ఇబ్బంది కలగకుండా.. ఉదయం 7.30 గంటల నుంచి 9 గంటల వరకు గ్రామంలోని డ్రాపౌట్స్, బడిబయట ఉన్న పిల్లలు, చాలాకాలంగా బడికి రాని వారి తల్లిదండ్రులను కలవాల్సి ఉంటుంది. వారికి వారి పిల్లలను తిరిగి పాఠశాలకు పంపించేలా అవగాహన కల్పించాల్సి ఉంటుందని ప్రొసిడింగ్స్ ఇచ్చారు. అయితే ఈ ప్రొసిడింగ్స్‌ను ప్రస్తుతానికి అమలు చేయకుండా విత్‌హోల్డ్‌లో పెడుతున్నట్టు పాఠశాల విద్య డైరక్టర్ గురువారం ఆర్డర్ ఇచ్చారు.

# 'దళిత బంధు'లో ఎమ్మెల్యేల సిఫార్సులు అక్కర లేదు

## వరంగల్ కలెక్టర్ మెమోను కొట్టేసిన హైకోర్టు

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం అమలులో లబ్దిదారుల ఎంపికకు సంబంధించి ఎమ్మెల్యేల సిఫార్సులు, వారి ఆమోదం అక్కర లేదని హైకోర్టు స్పష్టం చేసింది. ఎమ్మెల్యే ఆమోదం, సిఫార్సు లేనందున దళిత బంధు పథకానికి పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరిస్తూ నిర్ణయం తీసుకున్న వరంగల్ జిల్లా కలెక్టర్ జారీ చేసిన మెమోను కొట్టేసింది. పిటీషనర్లకు సంబంధించి పెట్టుకున్న దరఖాస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెలక్షన్ కమిటీకి పంపాలని అధికారులను హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. వరంగల్ మండలం దేశాయిపేట్ గ్రామానికి చెందిన కొందరు ఎమ్మెల్యే సిఫార్సు లేదనే కారణంతో దళిత బంధు కోసం పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించాలని పలువురు హైకోర్టులో పిటీషన్‌లు దాఖలు చేశారు. దీనిపై ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటీషనర్ల తరపున న్యాయవాది రాపోలు భాస్కర్ తన వాదనలు వినిపిస్తూ అధికార పార్టీ వారు కాదన్న కారణంతో ఎమ్మెల్యే సిఫార్సు చేయలేదన్నారు. దళిత బంధు పథకాన్ని మంజూరు చేయడంలో అధికారులు వివక్ష చూపుతున్నారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ దళిత బంధు పథకానికి లబ్దిదారుల ఎంపిక విషయంలో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదని తెలిపారు. గత ఏడాది అక్టోబరు నెలలో దళిత బంధు పథకానికి సంబంధించి మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిందని, అందులో లబ్దిదారుల ఎంపికకు సంబంధించిన అంశాలన్నీ అందులో స్పష్టంగా ఉన్నాయని చెప్పారు. ఈ మార్గదర్శకాల్లో ఎమ్మెల్యేల ఆమోదం, సిఫారసులు అవసరమని ఎక్కడా పేర్కొన లేదని తెలియచేశారు. లబ్దిదారుల ఎంపిక కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెలక్షన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇరువర్గాల వాదనలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం పిటీషనర్ల దరఖాస్తులను తిరస్కరిస్తూ వరంగల్ కలెక్టర్ ఇచ్చిన మెమోను కొట్టేసింది.

# తెలుగు విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పిజి కోర్సులకు
# తెలుగు రాష్ట్రాల్లో తక్షణ అడ్మిషన్లు

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 18, ప్రభాతవార్త:** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో 2022-23 విద్యాసవంత్సరానికి సంబంధించి యుజి, పిజి కోర్సుల్లో ప్రవేశం పొందగోరే విద్యార్థులకు తక్షణ అడ్మిషన్స్ అవకాశాన్ని కల్పించినట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ తెలిపారు. డిగ్రీ కోర్సుల్లో చిత్రం, శిల్పలేఖనం, డిజైన్ (ప్రాడక్ట్), డిజైన్ (ఇంటీరియర్), లైబ్రరీ సైన్స్; పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చిత్రం లేఖనం, జానపద, రంగస్థల కళలు, తెలుగు, సంగీతం, నృత్యం, చరిత్ర, సంస్కృతి, పర్యాటకం, భాషాశాస్త్రం, జ్యోతిషం వంటి కోర్సుల్లో హైదరాబాద్ ప్రాంగణంలో చేరడానికి సీట్లు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. రాజమహేంద్రవరం (రాజమండ్రి) ప్రాంగణంలో ఎంఎ తెలుగు; శ్రీశైలం ప్రాంగణంలో ఎంఎ చరిత్ర, సంస్కృతి, పురావస్తు; కూచిపూడి ప్రాంగణంలో ఎం.పి.ఎ డ్యాన్స్ కోర్సుల్లో అర్హులైన విద్యార్థులు చేరడానికి అవకాశం ఉందని ఆయన వివరించారు. విద్యార్హతలకు సంబంధించి కలిగిన అన్ని నిజ ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 25లోగా ఆసక్తిగల విద్యార్థులు ఆయా ప్రాంగణాల్లో సంప్రదించి నేరుగా ప్రవేశం పొందవచ్చునని రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

# వచ్చే ఐదేళ్లలో
# 20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్

వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా కలిగి ఉన్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని రైతులు నూనె గింజల సాగు విస్తీర్ణం పెంచి దేశానికే ఆదర్శకంగా నిలవాలని సూచించారు. హైదరాబాద్‌లో జరిగిన భారత వెజిటబుల్ ఆయిల్ ప్రొడక్షన్ అసోసియేషన్




శుక్రవారం నిర్వహించిన సదస్సులో ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుతో కలసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.78 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యంగా కలిగి ఉన్నామని, ఇప్పటికే 40 వేల ఎకరాల్లో నాటడం పూర్తయిందన్నారు. రాష్ట్రంలో గత ఏడాది వరకూ 50 వేల ఎకరాల్లో సాగైనట్లు చెప్పారు. రాష్ట్రంలో పామాయిల్ సాగుకు అనుకూల మైన పరిస్థితులు ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించి ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సహించారని ప్రశంసించారు. ఇక రాష్ట్రంలో నీటి వసతి పెరిగిందని, నిపుణుల కమిటీ 25 జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నట్లు తెలిపిందని పేర్కొన్నారు. ఈ జిల్లాల్లో 11 కంపెనీలకు కేటాయించి నర్సరీలు, ఇతర సౌకర్యాలు, రైతులకు అవగాహన కల్పించి ఆయిల్ పామ్ సాగును విస్తరిస్తున్నట్లు తెలిపారు. సాగు విస్తీర్ణం, పంటల ఉత్పత్తి, నాణ్యమైన దిగుబడులు, ప్రతీ ఎకరానికి సాగు నీరు కారణంగా రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని వెల్లడించారు. ఈ సదస్సులో ఐవిపిఎ అధ్యక్షులు సుధాకర్‌దేశాయ్ తదతరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత ఎక్కడా లేదు

- రబీలో అవసరాలకు అనుగుణంగా నిల్వలు
- జిల్లాల్లో పంపిణీ వ్యవస్థ బాధ్యత రాష్ట్రాలదే
- కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖ వెల్లడి

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** ప్రస్తుత రబీ సీజనుకు సంబంధించి దేశంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని కేంద్రం స్పష్టం చేసింది. అవసరాలకు అనుగుణంగా ఎరువుల నిల్వలు ఉన్నాయని తెలిపింది. అన్ని రాష్ట్రాలకూ అవసరమైన ఎరువులను సరఫరా చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో దేశంలో అందుబాటులో ఉన్న వివిధ ఎరువుల వివరాలను వెల్లడించింది. దేశ వ్యాప్తంగా 2022-23 పంట కాలంలో 180.18 లక్షల టన్నుల యూరియా, 55.38 లక్షల టన్నుల డీఏపీ (డై అమ్మోనియం ఫాస్ఫేట్), 14.35 లక్షల టన్నుల ఎంఒపి (మ్యూరో ఆఫ్ పొటాష్), 56.97 లక్షల టన్నుల ఎన్‌పికె, 33.64 లక్షల టన్నుల ఎస్ఎస్పీ (సింగిల్ సూపర్ ఫాస్పేట్) అవసరం ఉంటుందని అంచనా వేయడం జరిగింది. అదేవిధంగా ఇప్పటికి 57.40 లక్షల టన్నుల యూరియా అవసరం కాగా, 92.54 లక్షల టన్నులు, 26.98 లక్షల టన్నుల డీఏపీకి 36.90 లక్షల టన్నులు, 5.28 లక్షల టన్నుల ఎంఒపికి 5.28 లక్షల టన్నులు, 20.12 లక్షల టన్నుల ఎన్‌పికెకు 40.76 లక్షల టన్నులు, ఇప్పటికి 14.05 లక్షల టన్నుల ఎస్ఎస్పీ అవరం ఉండగా, 24.79 లక్షల టన్నులను అందుబాటులో ఉంచింది. ఇక రాష్ట్రాల వద్ద 54.11 లక్షల టన్నుల యూరియా, 12.33 లక్షల టన్నుల డీఏపీ, 5.03 లక్షల టన్నుల ఎంఒపి, 24.77 లక్షల టన్నుల ఎన్‌పికె, 15.54 లక్షల టన్నుల ఎస్ఎస్పీ ఎరువుల నిల్వలు ఉన్నాయి. దీంతోపాటు ఉత్పత్తి ప్లాంట్ల వద్ద 1.05 లక్షల టన్నుల యూరియా, 51 వేల టన్నుల డీఏపీ, 1.24 లక్షల ఎన్‌పికె, 1.65 లక్షల టన్నుల ఎస్ఎస్పీ ఎరువులు ఉండగా, ఓడ రేవుల్లో 5.05 లక్షల టన్నుల యూరియా, 4.51 లక్షల టన్నుల డీఏపీ, 1.17 లక్షల టన్నుల ఎంఒపి, 2.93 లక్షల టన్నుల ఎన్‌పికె నిల్వలు ఉన్నాయని వివరించింది. అందువల్ల ప్రస్తుత రబీ సీజనులో దేశంలోను, రాష్ట్రాల్లోనూ యూరియా, డీఏపీ, ఎంఒపి, ఎన్‌పికె, ఎస్ఎస్పీ ఎరువులు అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నట్లు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# నెలాఖరులోపు పిఎం కిసాన్ సొమ్ము జమ

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం రైతులకు పంపిణీ చేస్తున్న సొమ్ము 12 విడత అందని వారికి ఈ నెల 30వ తేదీ లోపు జమ చేయనున్నట్లు కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల 12వ విడత పెట్టుబడి సాయాన్ని కేంద్రం ఒక్కొక్కరికి 2 వేల రూపాయల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసింది. అయితే వివిధ కారణాల వల్ల కొంత మంది రైతులకు ఈ పెట్టుబడి సాయం అందలేదు. డబ్బు నిలిచిపోయిన రైతులందరకూ వ్యవసాయ మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. ఇది కాకుండా స్థానిక వ్యవసాయ శాఖ అధికారికి కూడా ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించింది. వీటితో పాటు, హెల్ప్‌లైన్ నంబర్లు 155261, 011-2430060 నెంబర్లకు కాల్ చేయవచ్చని స్పష్టం చేసింది. వీటితో పాటు పీఎం కిసాన్ యోజన టోల్ ఫ్రీ నంబర్ 18001155266 లేదా డైరక్ట్ హెల్ప్‌లైన్ నంబర్ 011-23381092లో సంప్రదించాలని పేర్కొంది.

# శరవేగంగా జిల్లాలు, కమిషనరేట్ల భవనాల నిర్మాణ పనులు

## అధికారులతో డిజిపి మహేందర్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా ఏర్పాటైన జిల్లాలు, పోలీసు కమిషనరేట్లలో నిర్మిస్తున్న భవనాలు, ఇతర మౌలిక వసతులపై డిజిపి మహేందర్‌రెడ్డి శుక్రవారం సమీక్షించారు. ఈ సమావేశంలో పోలీసు హౌసింగ్ బోర్డు ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, ఆ విభాగం ఎండి సంజయ్ కుమార్‌జైన్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటైన జయశంకర్ భూపాలపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల్, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి, సూర్యాపేట్, మెదక్, నాగర్ కర్నూలు, జోగులాంబా గద్వాల్, ములుగు, నారాయణ్‌పేట్ జిల్లాలతో పాటు రామగుండం కమిషనరేట్‌కు నూతన భవనాల నిర్మాణంతోపాటు ఇతర మౌలిక వసతుల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఈ పనులకు సంబంధించిన పురోగతిని పోలీసు హౌసింగ్ బోర్డు అధికారులు నిరంతరం పరిశీలిస్తూనే వున్నారని డిజిపి తెలిపారు. ఇందుకోసం సర్కారు మొదటి దశగా 654.50 కోట్ల రూపా యలను మంజూరు చేసిందని ఆయన తెలి పారు. సిద్దిపేట్ కమిషనరేట్, కామారెడ్డి జిల్లా పోలీసు భవనాలు ఇప్పటికే ప్రారంభం కాగా గద్వాల్, వనపర్తి, సిరిసిల్లా, ఆ సిఫాబాద్ జిల్లా పోలీసు భవనాలు వచ్చే డిసెంబర్ 20వ తేదీన ప్రారంభానికి సిద్దమవుతున్నాయని డిజిపి తెలిపారు. ఇతర చోట్ల భవనాల నిర్మాణ పనులు వేగంగా జరగాలని ఆయన అధికారులను ఆదేశించారు. డిజిపితో జరిగిన సమీక్షలో ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషనరేట్ల కొత్వాళ్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.



జిల్లాలు, కమిషనరేట్లలో నూతన భవనాల నిర్మాణంపై జరిగిన సమీక్షలో పాల్గొన్న డిజిపి మహేందర్ రెడ్డి, చిత్రంలో పోలీసు హౌసింగ్ బోర్డు ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, ఎండి సంజయ్ కుమార్ జైన్ తదితరులున్నారు.

# గుజరాత్ ఎన్నికల కోసమే కామన్ సివిల్ కోడ్

- ఎన్నికల సంఘం చర్యలు అభ్యంతరకరం
- గవర్నర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరచే కుట్ర
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, విజయరాఘవన్

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** గుజరాత్ ఎన్నికల కోసమే కానమ్ సివిల్ కోడ్‌ను తెరపైకితీసుకొచ్చారని సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు విమర్శించారు. వాగ్దానాల అమలు కోసం నిధులు ఎక్కడి నుంచి వస్తాయని ఎన్నికల సంఘం ప్రశ్నించడం శోచనీయమన్నారు. గవర్నర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరచే కుట్ర చేస్తోందని మరో పొలిట్‌బ్యూరో సభ్యులు విజయ రాఘవన్ మండిపడ్డారు. సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు శుక్రవారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, విజయన్ రాఘవన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఇటీవల ఇండోనేషియా రాజధాని బాలిలోలో నిర్వహించిన జీ-20 దేశాల సదస్సులో భారత్ అద్భుత విజయాలు సాధించిందంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోపాటు కేంద్ర మంత్రులు గొప్పలు చెప్పుకుంటున్నారని బీవీ రాఘవులు విమర్శించారు. జీ-20 సదస్సుతోపాటు అంతర్జాతీయ పర్యావరణ సదస్సులోనూ భారతదేశానికి అనుకూలంగా ఫలితాలు తీసుకురావడంలో ప్రధాని మోడీ విఫలమయ్యారని అన్నారు. జీ-20 సదస్సు ద్వారా సంపన్న దేశాలు తమ వడ్డీరేట్లను తగ్గించుకునేలా వాటిపై ఒతిత్తఇ తేవడంలో మోడీ విఫలమయ్యారని రాఘవులు ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ మూలాలున్న రిషీ సునాక్ ఇంగ్లాండ్ ప్రధాన మంత్రి అయినప్పటికీ వసలదారుల పట్ల ఆయన వైఖరిలో ఎలాంటి మార్పు ఉండబోదన్నారు. త్వరలో ఎన్నికలు నిర్వహించనున్న గుజరాత్‌లో అభివృద్ధి నినాదం పక్కకు పోయిందన్నారు. దాని స్థానంలో కామన్ సివిల్ కోడ్(ఉమ్మడి పౌరసత్వం), సంక్షేమ పథకాలను ఉచితాలుగా ప్రచారం చేయటమనేది తెరపైకి వచ్చాయన్నారు.

వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు సంక్షేమ పథకాలను ఎలా అమలు చేస్తాయి? అందుకు సంబంధించి ఎలాంటి వాగ్ధానాలు ఇస్తున్నాయి.. వాటికి నిధులెక్కడి నుంచి వస్తాయంటూ ఎన్నికల సంఘం కూడా ప్రశ్నించడం శోచనీయమన్నారు. పాలక బీజేపీ మాటల ద్వారానే ఈసీకి ఇలాంటి



ఆలోచనలు వస్తున్నాయని రాఘవులు మండిపడ్డారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు తద్వారా ప్రభుత్వాలను పడగొట్టేందుకు బీజేపీ శతవిధాలా ప్రయత్నిస్తోందని పొలిట్ బ్యూరో సభ్యులు విజయ రాఘవన్ విమర్శించారు. అలాంటి పప్పులు ఉడకనిచోట గవర్నర్ల వ్యవస్థను ఉపయోగించి అక్కడి ప్రభుత్వాలను అస్థిరపరచేందుకు ప్రయత్నిస్తోందని చెప్పారు. మునుగోడు ఉప ఎన్నికలో బీజేపీ ఓడటం సంతోషదాయకమని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఉప ఎన్నిక సందర్భంగా సీఎం కేసీఆర్‌కు అనేక ప్రజా సమస్యలపై వినతిపత్రం సమర్పించినట్టు తమ్మినేని తెలిపారు.

## ఆయిల్ పరిశ్రమకు అవసరమైన రాయితీలు కల్పిస్తాం

ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ కోసం 10వేల ఎకరాలు కేటాయించాం

వెజ్ ఆయిల్, ఆయిల్ సీడ్ రంగంపై గ్లోబల్ సదస్సులో మంత్రి కెటిఆర్ ప్రసంగం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 18:** వరికి ప్రత్యామ్నాయంగా రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఎకరాల విస్తీర్ణంలో నూనె గింజల సాగు వైపు రైతులను మళ్లించటమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. తెలంగాణలో వంట నూనెల పరిశ్రమలకు అనువైన వాతా వరణం ఉందని, ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామని, అవసరమైన రాయితీలు కల్పిస్తామని కెటిఆర్ చెప్పారు. మాదాపూర్‌లో నాలెడ్జ్ సిటీ రోడ్ ఐటీసీ కోహినూర్‌లో ఐవీపీఏ ఆధ్వర్యంలో వెజ్ ఆయిల్,ఆయిల్ సీడ్ రంగంపై శుక్రవారంనాడు గ్లోబల్ రౌండ్ టేబుల్-2022 సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొనగా, మంత్రులు కెటిఆర్, నిరంజన్‌రెడ్డి(వ్యవసాయ మంత్రి) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ వంట నూనెల రంగంలో సుస్థిర,స్వయం సమృద్ధి,ధరల,మార్కెటింగ్ వంటి అంశాలపై ఈ సందర్భంగా విస్తృతంగా చర్చించారు. పామాయిల్, వేరుశనగ, సోయాబీన్,పొద్దు తిరుగుడు లాంటి పంటల సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కెటిఆర్ తెలిపారు. రైతులను వరికి ప్రత్యామ్నాయంగా నూనె గింజల సాగు వైపు మొగ్గు చూపే విధంగా చేస్తున్నామని,ఆదిలాబాద్,ఆసిఫాబాద్,నిర్మల్ జిల్లాల్లో సోయాబీన్ సాగు ఎక్కువగా జరుగుతోందన్నారు.

ఆగ్రో,ఆహారశుద్ధి సంస్థల ముఖ్య అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నానని, ఆహారశుద్ధి పరిశ్రమ ప్రారంభించాలనుకునే వారికి చెబుతున్నా, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ కోసం రాష్ట్రంలో 10వేల ఎకరాల భూమి కేటాయించాం, ఫ్యాక్టరీలు పెట్టేవారితో పని చేసేందుకు సంతోషంగా సిద్దంగా ఉన్నామన్నారు.

## ఒబిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయండి

ప్రధాని మోడీని కోరిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 18:** ఓబీసీలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఐటీ,పరిశ్రమల,మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారంనాడు డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని మోడీకి మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. మంత్రిత్వ శాఖ ఏర్పాటు కోసం 2004 నుంచి సిఎం కెసిఆర్ ప్రయత్నిస్తున్నారని చెప్పారు. సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో ఓబీసీ సంఘాలు నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను కలిసి విజ్ఞప్తి చేశాయని కెటిఆర్ గుర్తు చేశారు. దానికి సంబంధించి ఫోటోను ఆయన షేర్ చేశారు. అయితే అప్పటి యుపీఏ ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రత్యేక మంత్రిత్వ శాఖ అంశాన్ని పరిగణనలోకి తీసుకోలేదని చెప్పారు. ఓబీసీ మంత్రిత్వ శాఖ కోసం ప్రధాని మోడీని కూడా కోరామన్నారు.

## రాష్ట్రంలో తాజా కేసులు-8

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 18:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 8 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,983పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 6079 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,48,266మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,668మంది కోలుకోగా (99.49శాతం) శుక్రవారం 47 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 204కు చేరింది. శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 6 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## విద్యుత్ సంస్థలకు ఇచ్చే రుణాలపై వడ్డీ రేటు తగ్గించాలి

పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు విద్యుత్ సంస్థల విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రాల విద్యుత్ సంస్థలకు ఇచ్చే రుణాలపై వడ్డీ రేటును తగ్గించాలని పవర్ ఫైనాన్స్ కార్పొషన్ (పిఎఫ్‌సి)ను వివిధ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు విజ్ఞప్తి చేశాయి. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో మూడు రోజులు జరుగుతున్న సదరన్ రీజియన్‌లోని తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ రాష్ట్రాలు, పాండిచ్చేరి విద్యుత్ సంస్థల సమావేశాల రెండో రోజు శుక్రవారం నాడు నిర్వహించిన సమావేశంలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ తో వివిధ రాష్ట్రాల విద్యుత్ సంస్థల కార్యాకలాపాలకు సంబంధించిన నిబంధనలు, వాటి అమలు, లోటు పాట్లు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ మేరకు విద్యుత్ సంస్థలకు చెందిన అధికారులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను గూరిన్చ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ సంస్థలైన ట్రాన్స్‌కో, జెన్‌కోలు విద్యుత్ కొనుగోలు, సరఫరా విషయాల్లో పలు సందర్భాల్లో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులు ప్రభుత్వాల గ్యారెంటీని అడుగుతున్నారని తెలంగాణ విద్యుత్ సంస్థల సిఎండి, ఎస్పారపిసి ఛైర్మన్ డి ప్రభాకర్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు.



## సాంకేతిక పరిజ్ఞానం సాయంతో అడవుల సంరక్షణ

అడవిపై ఆధారపడ్డ వర్గాలకు ఆర్థిక చేయూత

ఫారెస్ట్ ప్లస్ 2.0 కార్యక్రమంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 18:** రాష్ట్రంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అటవీ ప్రాంత అభివృద్ధికి,అటవిపై ఆదారపడ్డ అట్టుడుగు వర్గాలకు ఆర్థిక చేయూతను అందించే విధంగా అటవీ శాఖ చర్యలు తీసుకుంటుందని అటవీ,పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. యుఎస్ ఎయిడ్, కేంద్ర అటవీ పర్యావరణ శాఖల సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టిన ఫారెస్ట్ ప్లస్ 2.0 కార్యక్రమంలో భాగంగా డెసిషన్ సపోర్ట్ సిస్టం- అగ్రో ఫారెస్ట్రీ వెబ్ పోర్టల్,కమ్యూనిటీ బేస్డ్ ఎకో సిస్టం టూరిజం, అగ్రో ఫారెస్ట్రీ టూల్ అండ్ షేరింగ్ ఆఫ్ ల్యాండ్ స్కేప్ మేనేజ్‌మెంట్,ప్లానింగ్ అండ్ వర్కింగ్ ప్లాన్ మాన్యువల్‌ను మంత్రి లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. అటవీ అభివృద్ధి,అడవుల పునరుజ్జీవనం,హరితహారం కార్యక్రమంలో భాగంగా పచ్చదనం పెంపుకోసం తెలంగాణ ప్రభుత్వం కోసం చేస్తున్న కృషిని వివరించారు. నీటిపారుదల ప్రాజెక్టులు,మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ,చెక్‌డ్యాంల నిర్మాణం లాంటి నీటి వనరుల సంరక్షణ చర్యల వల్ల భూగర్భ జలాల మట్టం పెరిగిందన్నారు. హరితహారం కార్యక్రమం ద్వారా తెలంగాణ హరిత రాష్ట్రంగా మారుతుందని పేర్కొన్నారు.

## కెటిఆర్, కెసిఆర్, కవిత బిజెపిలోకి వస్తా అంటే ఆహ్వానిస్తాం!

- కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి
- అండర్ గ్రౌండ్ ముఖ్యమంత్రిగా కెసిఆర్
- బిజెపి బలాన్ని తట్టుకోలేక అరవింద్ ఇంటిపై దాడి



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), నవంబరు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపి బలపడటాన్ని చూసి తట్టుకోలేక బిజెపి నేతల ఇళ్లపై కేసీఆర్ ప్రభుత్వం భౌతిక దాడులకు పాల్పడుతోందని కేంద్ర పార్లమెంట్ వ్యవహారాలు, బొగ్గు గనుల శాఖా మంత్రి ప్రహ్లాద్‌జోషి ఆరోపించారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ లోక్‌సభ ప్రవాసయోజనలో భాగంగా శుక్రవారం ఎల్‌బినగర్ నియోజకవర్గంలో పలుచోట్ల మంత్రి ప్రహ్లాద్‌జోషి పర్యటించి దిల్‌సుఖ్‌నగర్ హోటల్ బృందావన్‌లో రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజామాబాద్ ఎంపీ అరవింద్ నివాసంపై టిఆర్ఎస్ నాయకులు దాడి చేయడాని మంత్రి తీవ్రంగా ఖండించారు. ఎంపీ అరవింద్‌కు బిజెపి పూర్తిస్థాయిలో అండగా ఉంటుందన్నారు. అరవింద్‌పై జరిగిన దాడి విషయంలో మేము కేసు పెడతామని, న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. తెలంగాణలో బిజెపికి ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని, టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు తాము ప్రయత్నిస్తున్నామని కేటీఆర్ ఆరోపించడం హాస్యస్పదంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎవరికీ అందుబాటులో ఉండరని, కేవలం అండర్‌గ్రౌండ్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కుటుంబపాలన కొనసాగుతుందని, రాష్ట్రంలో కేవలం కేటీఆర్ కుటుంబ సబ్యులు మాత్రమే ధనవంతులై పెత్తనం చెలాయిస్తూ, అవినీతితో కేసీఆర్ రాజ్యమేలుతున్నాడని ఆరోపించారు. మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సింగరేణిని ప్రైవేటు పరం చేస్తున్నామని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒరిస్సా రాష్ట్రం గనులపై మంచి లాభాన్ని ఆర్జిస్తుంటే, తెలంగాణలో గనుల నుంచి వచ్చే రాబడిని సద్వినియోగం చేసుకోకుండా పోతుందని అన్నారు. ప్రధానమంత్రి అవాజ్ యోజన పథకాన్ని( ముద్రలోన్‌లు, స్ట్రీట్‌వెండర్స్) వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు మహిళల సాధికారిత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడితే తెలంగాణ ప్రభుత్వం వాటిని సద్వినియోగం చేయలేక మహిళల అభ్యున్నతిని అడ్డుకుంటుందన్నారు. దేశ ప్రధాని తెలంగాణ రాష్ట్రానికి వస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు ముఖం చాటేస్తున్నారని ప్రశ్నిచారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. దేశంలో బీజేపీ ప్రబుత్వాలున్న రాష్ట్రాలు చాల ఉన్నాయని మేమెప్పుడూ హింస కోరుకోలేదన్నారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మినారాయణ, పేరాల శేఖర్‌రావు చాడ సురేష్‌రెడ్డి , కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, రంగ నరసింహాగుప్త పాల్గొన్నారు.

సమావేశంలో అంతా బయట వారే...ప్రధానమంత్రి అవాజ్ యోజన పథకాన్ని (ముద్రలోన్‌లు, స్ట్రీట్‌వెండర్స్) సమావేశానికి హాజరైన మంత్రి కార్యక్రమంలో స్ట్రీట్‌వెండర్స్ పెద్దగా హాజరు కాలేదు. బిజెపి పార్టీకి చెందిన మహిళా విభాగం నాయకులు, హోటల్ సమీపంలో ఉన్న కళాశాల విద్యార్థినిలు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానికి స్ట్రీట్‌వెండర్స్ తీసుకురావడంలో బిజెపి నాయకులు చూపలేదనే విమర్శలు వెలువతాయి.

## రోడ్ల మరమ్మతులపై క్షేత్రస్థాయిలో ప్రణాళికలు

అధికారులతో మంత్రి ప్రశాంత్‌రెడ్డి సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 18:** వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తుల కోసం టెండర్లు పిలవడంతో పాటు క్షేత్ర స్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని రోడ్లు,భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు రోడ్లు భవనాల శాఖ పరిధిలో క్షేత్ర స్థాయిలో పనులను మరింత పటిష్ట పరిచేందుకు చేపట్టవలసిన అభివృద్ధి కార్యాచరణపై శుక్రవారం న్యాక్ ప్రధాన కార్యాలయంలో ఆర్ అండ్ బి ఉన్నతాధికారులతో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుని, వర్షాలు,వరదలకు పాడైన రోడ్లను ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేసుకునే విధంగా క్షేత్ర స్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని ప్రశాంత్‌రెడ్డి సూచించారు.



## తెలంగాణను సందర్శించిన విదేశీ పర్యాటకుల సంఖ్య 13 లక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 18:**తెలంగాణ కోటీ రతనాల వీణ... దక్కన్ పీఠభూమిలో ప్రకృతి రమనీయత,సహజ జల వనరులు, తటాకాలు, కొండలు, కోనలు,కోటలు,ఆధ్యాత్మిక ప్రాంతాలకు నిలయంగా నిలిచింది. ఇన్ని వైవిధ్యమైన ప్రదేశాలు ఉన్న తెలంగాణ ప్రాంత పర్యాటక రంగం ఉమ్మడి పాలనలో నిర్లక్ష్యానికి గురైంది. కనీసం ప్రచారానికి కూడా నోచుకోలేదు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పా టుతో తెలంగాణ పర్యా టక రంగానికి నూతన జవసత్వాలు సంతరిం చుకుంటున్నాయి. రా ష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి, తగు ప్రాచుర్యం కల్పించి ప్రోత్స హించుటకు తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్‌ని నోడల్ ఏజెన్సీ గా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా 54 హరిత టూరిజం హోటల్స్,వే సైడ్ వసతులను కల్పించింది. పర్యాటక రంగానికి అనువైన ప్రాంతాల్లో వసతులను అభివృద్ధి చేస్తున్నది. 31 టూరిజం బస్సులు,120 బోట్స్ నడుపుతున్నది. గోల్కొండ,వరంగల్ కోటల వద్ద సౌండ్ అండ్ లైట్ షోలను నిర్వహిస్తున్నది, ఇంగ్లీష్, హిందీ,తెలుగు భాషల్లో డ్రామాటిక్‌గా ఈ కోటల కథనాలను గాత్రాలు,సంగీతం లైట్ ఎ ఫెక్ట్‌తో ప్రదర్శిస్తున్నారు. 2014 నుంచి 2022 జూలై వరకు తెలంగాణను 63 కోట్ల 51 లక్షల మంది డొమెస్టిక్ టూరిస్టులు సందర్శించారు. అలాగే 2014 నుంచి సందర్శించిన విదేశీ పర్యాటకుల సంఖ్య 13,50,307 మంది సందర్శిచారు.

## ఓటమి భయంతోనే దాడులకు పాల్పడుతున్న టిఆర్ఎస్

ఎంపి అర్వింద్ నివాసానికి వెళ్లిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 18:** ఎంపీ ధర్మపురి అర్వింద్ నివాసంపై టిఆర్ఎస్ కార్యకర్తల దాడిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఖండించారు. అర్వింద్ నివాసానికి వెళ్లిన ఆయన ఉదయం జరిగిన దాడికి సంబందించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అర్వింద్ నివాసంపై అధికార పార్టీ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య, ఎంపీ ఇంటిపై దాడి జరుగుతుంటే అక్కడే ఉన్న పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాజధాని నడిబొడ్డున ప్రముఖులు,రాజకీయ నాయకులు నివసించే ఎమ్మెల్యే కాలనీలోనే ఇలాంటి ఘటన జరిగిందంటే తెలంగాణ రాష్ట్రం ఎటుపోతుందో అర్థం చేసుకోవచ్చునని వ్యాఖ్యానించారు. అధికార పార్టీ గుండాయిజానికి, రౌడీ యిజానికి, అహంకారపూరితమైన పరిపాలనకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. సర్వేలు చేసి అభద్రతా భావంతో ఓడిపోతామనే భయంతో ఇలాంటి దాడులు చేయిస్తున్నారని,పోలీసులు,మజ్లీస్‌ను అడ్డుపెట్టుకుని దాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టిన అభివృద్ధి చూసి పార్టీలోకి వచ్చే వాళ్లనే చేర్చుకుంటామని కిషన్‌రెడ్డి తెలిపారు.

## గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి

- డిసెంబర్ 7న చలో రాజ్‌భవన్ ముట్టడి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** దేశంలో గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 7న చలో రాజ్‌భవన్ ముట్టడి నిర్వహిం చను న్నట్టు ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో సర్వే ద్వారా గుర్తించిన ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలకు సన్నద్ధమ వుతామన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, తక్కెలపల్లి శ్రీనివాసరావు, ఎన్ బాల మల్లేష్, ఈటీ నరసింహాతో కలిసి శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్దూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో సీపీఐ ఉన్నదని.. బీజేపీ ఉన్నదా? అని కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. బలం ఉందో? లేదో? కూడా తెలియని వారు తామే ముఖ్యమంత్రి అని చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీని వ్యతిరేకించే బలమైన ప్రజాస్వామ్య పార్టీలతో అంశాల ప్రాతిపదికన ఆయా సందర్భాల్లో కలిసి నడవాలని పార్టీ నిర్ణయించిందని కూనంనేని తెలిపారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎన్నికల కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే తాము బలంగా ఉన్న 25 నియోజకవర్గాలను గుర్తించినట్టు తెలిపారు. ఈ నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, భవిష్యత్ దేనికైనా సిద్ధంగా ఉండాలని నిర్ణయించినట్టు తెలిపారు. చిత్రపురి కాలనీలో రూ. 350 కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలను కొనసాగిస్తూ ముందుకుసాగాలని.. అందుకు వీలుగా కాంగ్రెస్ తన పాత్రను మార్చుకుంటే మంచిదని సాంబశివరావు సూచించారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యదర్శివర్గాన్ని రాష్ట్ర సమితి శుక్రవారం ఎనుకున్నదని కూనంనేని తెలిపారు. కొత్త కార్యదర్శి వర్గ సభ్యులుగా చాడ వెంకట్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, తక్కెలపల్లి శ్రీనివాసరావు, విఎస్ బోస్, ఈటీ నరసింహా, ఎన్ బాలమల్లేష్, బాగం హేమంత్‌రావు, కలవేని శంకర్‌రావు, ఎం బాలనరసింహా ఎన్నిక య్యారని తెలిపారు. సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న ఈటీ నరసింహా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఓల్డ్‌సిటీకి చెందిన ఈటీ గత 34 సంవత్సరాలుగా ప్రజాజీవితంలో ఉన్నారు. తనకు కార్యదర్శివర్గ సభ్యునిగా బాధ్యత అప్పగించిన సీపీఐ రాష్ట్రసమితి సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానని ఈటీ నరసింహా తెలిపారు.



## పార్టీ ఫిరాయింపులపై కవితను ఎవరు సంప్రదించారో తేల్చాలి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 18:** బిజెపి,టిఆర్ఎస్ కుమ్మక్కై అధికారులను ఉపయోగించుకుని కేసులు నమోదు చేస్తున్నారని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజలందరూ ఈ రెండు పార్టీల గురించి చర్చించుకోవాలనే వ్యూహాత్మక కుట్రలో భాగంగానే దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. గాంధీభవన్‌లో శుక్రవారంనాడు ఆయన మీడయాతో మాట్లాడారు.

ఎమ్మెల్యేలకు ఎర కేసులో కెసిఆర్ వైఖరి హాస్యాస్పదంగా ఉందని, ఇప్పటికే ఆమ్ముడు పోయిన ఎమ్మెల్యేల మాటలు విని సిఎం కెసిఆర్ రాజకీయాలు చేస్తున్నారని, ఆ నలుగురు ఎమ్మెల్యేలు టిఆర్ఎస్‌లోకి ఎలా వచ్చారో ప్రతి ఒక్కరికి తెలుసునన్నారు. ఒకసారి అమ్ముడు పోయిన వాళ్లు మరోసారి అమ్ముడుపోలేరా? ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో బిజెపికి సంబంధం లేకపోతే కోర్టుకు ఎందుకు వెళ్లింది? అని ప్రశ్నించారు. బిజెపిలోకి రావాలని అడిగారని ఎమ్మెల్సీ కవిత అంగీకరించారని, ఈ ఘటనలో సిఎం కెసిఆర్,ఎమ్మెల్సీ కవిత స్టేట్‌మెంట్లను ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) నమోదు చేసుకోవాలన్నారు. కవితను పార్టీ ఫిరాయింపుల కోసం సంప్రదించింది ఎవరో తేల్చాలి అని ఆయన డిమాండ్ చేశారు. కవిత,సిఎం

### మునుగోడు ఎన్నిక వేలం పాట కంటే అధ్వానం: రేవంత్‌రెడ్డి

కెసిఆర్ వ్యాఖ్యలపై కూడా సిట్ అధికారి సీవీ ఆనంద్ దర్యాప్తు చేయాలని కోరారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుని దర్యాప్తు చేయాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

మునుగోడులో తమకు 35వేల నుంచి 40వేల ఓట్లు వస్తాయనకున్నామని,మునుగోడు ఎన్నిక వేలంగాపాట కంటే అద్వానంగా జరిగిందన్నారు. నెల రోజుల్లో రూ.300 కోట్ల లిక్కర్ అమ్ముడుపోయిందంటే ఎన్నికకు ఎంత ఖర్చు పెట్టారో అర్థం చేసుకోవాలన్నారు. తెలంగాణలో రాహుల్ పాదయాత్రకు మంచి స్పందన వచ్చిందని రేవంత్ అన్నారు.

మునుగోడు ఎన్నికలో రాహుల్‌ను ఇన్వాల్ చేయొద్దని ముందే అనుకున్నామని, పార్టీలో చాలా మంది పదవులు అనుభవించిన వాళ్లు పార్టీ



మారినా ఎవరూ మాట్లాడలేదన్నారు. కానీ,తాను వచ్చాక డిపాజిట్లు రానివాళ్లు పోతే బాగా ప్రచారం చేశారన్నారు.

మేధావులకి వారికి వారే అనుకుంటే తానేమీ చేయలేనని రేవంత్ అన్నారు. రాహుల్ యాత్రను ప్రధాని మోడీ, అమిత్‌షాలు ఇద్దరు సీనియస్‌గా పరిశీలిస్తున్నారని రేవంత్ అన్నారు.

సౌత్ ఇండియాలో రాహుల్ యాత్ర ముగియగానే మోడీ రంగంలోకి దిగిందన్నారు. సౌత్ ఇండియాలోని నాలుగు రాష్ట్రాల్లో మోడీ పర్యటనలు పెట్టుకున్నారని చెప్పారు. రాహుల్ ఓ లక్ష్యం పెట్టుకుని పాదయాత్ర చేస్తున్నారని ఆ యాత్ర ఏదో ఒక ఉప ఎన్నిక కోసమో... ఒక రాష్ట్ర ఎన్నికల కోసమో కాదన్నారు.

# నయన్‌కు విఘ్నేష్ బర్త్‌డే విషెస్



లేడీ సూపర్‌స్టార్ నయనతార తన పుట్టినరోజు వేడుకను శుక్రవారం జరుపుకున్నారు.. ఆమె నటుడు, దర్శకుడు , నిర్మాత విఘ్నేష్‌ను వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే..కాగా పుట్టినరోజు సందర్భంగా ఆమెకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా విఘ్నేష్ తన అధికారిక ఇన్‌స్టా ప్రొఫైల్‌ను తీసుకుని తన భార్యకు హృదయపూర్వక గమనికను అందించారు. 'నయన్‌తో ఇది 9వ పుట్టినరోజు. మీరు ప్రతి పుట్టినరోజు ప్రత్యేకంగా, గుర్తుండిపోయేలా విభిన్నంగా ఉంటారు. అయితే ఇది అందరికంటే ప్రత్యేకమైంది.. ఎందుకంటే మేం భార్యభర్తలుగా కలిసి జీవితాన్ని ప్రారంభించాము.. అందంగా ఆశీర్వదించబడిన ఇద్దరు పల్లిల తండ్రి, తల్లి అంటూ చెప్పుకొచ్చారు.. అతన, ఆమె మాతృత్వం, నవజాత శిశువుల గురించి ప్రస్తావించారు. ఈ పోస్ట్ నెటిజన్లనుంచి మంచి స్పందన రాబట్టుకుంది.. అంతేకాదు ఆమె పుట్టినరోజు సందర్భంగా అందమైన ఫొటోలను అభిమాను లతో, ఫాలోవర్స్‌తో పంచుకున్నారు. ఇవి ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గామారాయి..

# పిసి సంచలన వ్యాఖ్యలు...



బాలీవుడ్‌లో ఎన్నో సాహస పాత్రలు చేసి దేశవ్యాప్తంగా గుర్తింపుతెచ్చుకున్న స్టార్‌హీరోయిన్ ప్రియాంక చోప్రా.. అంతటి పాపులారిటీ దక్కించుకున్నారామె..నటనతో పాటు డ్యాన్స్‌తో కూడ తనను తాను నిరూపించుకుందామె. ఆ తర్వాత అంతర్జాతీయ స్థాయి నటిగా మారారు. హిందీతోపాటు హాలీవుడ్ సినిమాల్లో, ఇంగ్లీషు ఇతర అంతర్జాతీయ భాష చిత్రాలు, సిరీస్‌ల్లో కూడ ఆమె నటిస్తోంది. తాజాగా చేసిన సిటాడెల్ ప్రమోషన్స్ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన వ్యక్తులతో నటించటం ఎలా అన్పిస్తోంది అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. ది బెస్ట్ నటీనటులతో కలిసి నటించటం వల్ల నా నటనలో కూడ పరిణితి సాధించానని, అద్భుతమైన నటిగా తాను ఎదిగాను అని భావిస్తున్నట్టు తెలిపిందామె.. ఇండస్ట్రీకి చెందిన నటీనటులు విషయమై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారామె.. నటీనటులు ఎవరో రాసిన ఇచ్చిన స్క్రిప్టుల్లో నటిస్తున్నారు.. గాయనీ గాయకులు పాడిన పాటలకు నటీనటులు లిప్ సింక్ చేస్తున్నారు. కొరియోగ్రాఫర్ చెప్పిన స్టెప్పులను వేస్తారు.. సినిమా దర్శకుడు, ఇతర టెక్నీషియన్ల ప్రయత్నంకు నటీనటులు ప్రాణం పోస్తారు..అంటూ పిసి పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను కొందరు సోషల్‌మీడియాలో కొందరు ఈ వ్యాఖ్యలను బాలీవుడ్ నటీనటులకు అన్వయించి కొందరు పిసి ని విమర్శిస్తూ ఉంటే ,మరికొందరు ఆమె మాటలు మొత్తం నటీనటులను అవమానించే విధంగా ఉన్నాయని అంటూ విమర్శలు చేస్తున్నారు.


# సాహసవీరుని జీవిత కథలో..



బాలీవుడ్‌స్టార్ హీరో అక్షయ్‌కుమార్ ... కమర్షియల్ చిత్రాలతోపాటు వినూత్న ప్రయోగాలకు ఆయన ముందుంటారనే విషయం తెలిసిందే. ఎలాంటి జానర్ చిత్రాలైనా అజయ్ సరితూగుతాడని పలు మార్లు నిరూపించుకున్నారాయన.. ఎలాంటి పాత్రలోనైనా ఆయన రాణించగలడని గతంలో ఆయన చేసిన చిత్రాలే నిరూపించాయి.. కేవలం తెరపై హీరో, విలన్ అనే భావన లేకుండా ముందడుగు వేయటం ఆయనకు మాత్రమే చెల్లింది. .పాత్ర నచ్చితే చాలు ఎస్ అనే మాట మినహా నో అని ఏనాడు చెప్పలేదాయన.. తాజాగా బయోపిక్ అనే న్యూజానర్‌లో కూడ ఆయన ఎంట్రీ ఇచ్చారు. వెండితెరపై రాజసం ఉట్టిపడే పాత్రల కోసం ఆయన కూడ ఎంతో ఆసక్తిగా ఉన్నారని తెలుస్తోంది.ఇటీలే హిస్టారికల్ డ్రామా సామ్రాట్ పృధ్వీరాజ్‌గా ప్రేక్షకులను కన్పించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన సినిమా అది.. అయితే అంతగా ఆదరణ పొందలేకపోయిందా సినిమా.. దీంతో మరాఠా యోధుడి కథనే టార్గెట్ చేసి బరిలోకి దిగుతున్నారు.. చత్రపతి శివాజీ కతలో నటించటానికి రెడీ అవుతున్నారు. కాగా ఆయనకు ఇది తొలి మరాఠి అరంగేట్ర చిత్రం కానుంది.. ఈసినిమా ఇతర భాషల్లో కూడ విడుదల కానుంది.. ఈ ప్రాజెక్టు తనపై ఉంచి బృహత్తర బాద్యత అని, ఇది తనకు డ్రీమ్ రోల్ అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా అక్షయ్ మరో బయోపిక్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.. ఓ గొప్ప సాహసవీరుడు నిజజీవితంలో ప్రవేశించటానికి రెడీ అవుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఓ బొగ్గు గని ప్రమాదంలో సుమారు 64 మందిని కాపాడిన గొప్ప మనిషిగా నిలిచిన జశ్వంత్ సిగ్ గ్రిల్ జీవిత కథలో ఆయన నటించబోతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయన ప్రకటించారు. ప్రముఖ దర్శకుడు టిన్ సురేష్ దేశాయ్ ఈచిత్రాన్ని తెరకెక్కించనున్నారు.. ఇలాంటి అడ్వెంచర్లు జశనంత్ ఎన్నో చేశారు. అందుకు గానూ పలు పురస్కారాలు అందుకు న్నారు. 2019లో దురదృష్టవశాత్తూ ఆయన మృతిచెందారు. ఇపుడు ఆయన జీవిత కథకు అక్షయ్ కుమార్ వెండి తెర రూపంలో ఇవ్వబోతున్నారు. పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది..

# '18 పేజిస్' లిరికల్ వీడియో రెడీ

వరుస హిట్ సినిమాలను నిర్మిస్తున్న జీఏ2 పిక్చర్స్‌లో రాబోతున్న తదుపరి చిత్రం '18 పేజిస్'.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ నటిస్తున్న ఈసినిమాను బన్నీవాసు నిర్మిస్తున్నారు.. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఇదివరకే రిలీజైన ఈచిత్రం టీజర్ సినిమాపై మరిన్ని అంచనాలను పెంచేసింది.. ఇటీవలే కార్తికేయ2 సినిమాతో పాన్‌ఇండియా హిట్‌ను నిఖిల్ అనుపమ పరమేశ్వరన్ అందుకున్న సంగతి తెలిసిందే.. కార్తికేయ2 తర్వాత అనుపమ పరమేశ్వరన్, నిఖిల్ జంటగా చేస్తున్న చిత్రం కావటంతో ఈ '18 పేజిస్' సినిమాపై






మంచి అంచనాలు ఉన్నాయి.. ఈచిత్రాన్ని డిసెంబరన 23న ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నారు.. ఈ నాస్టాల్జిక్ రొమాన్స్‌ను పుష్ప దర్శకుడు సుకమార్ రాశారు. ఇదివరకే కుమారి 21 ఎఫ్ చిత్రంతో హిట్ అందుకున్న పల్నాటి సూర్యప్రతాప్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం నుంచి విడుదల కాబోయే సాంగ్ అప్‌డేట్‌ను అధికారికంగా మేకర్స్ ప్రకటించారు. ఈచిత్రం నుంచి నన్నయ్య రాసిన.. అనే లిరికల్ వీడియో సాంగ్‌ను ఈనెల 22న విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఈచిత్రానికి గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. నవీన్ నూలి ఈచిత్రానికి ఎడిటర్‌గా వర్క్‌చేస్తున్నారు. ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 23న క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నారు.

# అదరగొట్టేలా 'బెల్ బాటమ్' భామ


బాలీవుడ్ బిజీ భామల్లో వాణికపూర్ కూడ ఉన్నారు. బ్యాక్‌టు బ్యాక్ భారీ పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తున్నారామె.. బాలీవుడ్‌లో సుదీర్ఘకాలం కొనసాగుతున్న ప్రతిభావంతురాలు ఆమె. 2013లో రొమాంటిక్ కామెడీ మూవీ 'శుద్ధ్ దేశీ రొమాన్స్'తో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది..



అంతేకాదు అదే ఏడాది ఉత్తమ అరంగేట్ర నాయికగా ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందు కున్నారామె. కాగా తెలుగులో 'ఆహా కల్యాణం' చిత్రంలో నటించింది.. ఆ తర్వాత యాక్షన్ చిత్రాలు వార్ బెల్‌బాటమ్ మూవీస్‌తో ఆమె తన నటనతో ప్రశం సలు అందుకున్నారు. అంతే కాకుండా రొమాంటిక్ కామెడీ మూవీ 'చండీగఢ్ కరే ఆషికి' చిత్రంలో లింగమార్పిడి మహిళగా అద్భుతమైన నటన కనబరిచి మరోసారి మంచి నటిగా పేరు తెచ్చు కున్నారామె. అంతేకాదు లింగమార్పిడి అమ్మాయి పాత్రను పోషించిన ఏకైక బాలీవుడ్ నటిగా రికార్డు కెక్కింది.. దీంతో ఇపుడు అత్యంత అర్థవంతమైన అంచనాలతో భారీ సినిమా లకు దర్శకుల మొదటి ఎంపికగా మారింది.. ఇపుడు ఆమె తదుపరి రిలీజ్‌లకు రానున్న చిత్రాల ప్రచారానికి సిద్ధమవు తోంది.. బ్యాక్‌టు బ్యాక్ మూడు రిలీజ్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోది.. వీటిలో ఒకటి దినేష్ విజన్ ప్రాజెక్టు ఒకటి ఆసిమ్ అహ్లువాలియాతో , మరొకటి నిఖిల్ అద్వానీ ప్రొడక్షన్స్‌తో చేస్తోది. బ్లాక్ బస్టర్ వార్ తర్వాత వాణి కెరీర్‌పరంగా పీక్‌లో ఉంది.. హిందీ పరశ్రమలో ఆమె కెరీర్‌కు ఇది మైలు రాయిగా నిలిచింది.. కాగా చండీగఢ్ కరే ఆషికి చిత్రం నటిగా తన రేంజ్‌ను ఆమాంతం పెంచిం ది.. అంతేకాదు తాజాగా 'షంషేరా'లో అద్భుతమైన నటనను కనబర్చింది.. ఇదంతా ఒక ఎత్తు యితే ఇపుడు ఆమె చేసిన ఫొటోషూట్లు అంతర్జాలంలో అందరికీ వణుకు పుట్టిస్తున్నాయి.. గుబులు రేపే అందాలతో వాణీ హడలెత్తిస్తోది.. తనలోని స్టైల్ కంటెంట్‌ను మరో కొత్త కోణంలో ఆవిష్కరించి నట్టుగా అన్పిస్తోంది.. ముంబైలోని మాడాక్ ఆఫీస్ నుంచి బయలుదేరుతూ తెల్లటి ట్యాంక్ టాప్, గ్రీన్ బెల్‌బాటమ్ ఫ్యాంట్‌తో చూపరులను మరిపించింది. వీటికి తోడు అందమైన గాగుల్స్‌తో మెరిసిపోయింది.. ఆమె ధరించిన బెల్‌బాటమ్ ఫ్యాంట్ అందరినీ ఆకట్టుకుంటోంది..




# 'బేబీ' సినిమా టీజర్ రెడీ



హీరో ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య నటిస్తున్న కొత్త చిత్రం 'బేబీ'.. ఈచిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్కేఎన్, దర్శకుడు మారుతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సాయి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల నేషల్ అవార్డు అందుకున్న సాయి రాజేష్ తదుపరి చిత్రం కావటం సినిమాకు ప్లస్‌గా మారింది.. రీసెంట్‌గా చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలోవిడుదల కానుంది.. సోమవారం టీజర్‌ను విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. తాజాగా టీజర్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఇందులో రోజ్ ఫ్లవర్ పెటల్స్‌లో హీరోయిన్ వైష్ణవి వివిధ భావోద్వేగాలతో ఉన్నట్టు డిజైన్ చేశారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన ప్రతి పోస్టర్ క్రియేటివ్‌గా ఉండి సినిమా టీజర్‌పై అంచనాలు పెంచాయి.. న్యూ ఏజ్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతున్న బేబీ మూవీపై సినీ ప్రియుల్లో మంచి అంచ నాలు ఏర్పడుతున్నాయి.ఈసినిమాను త్వరలోప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# అప్పట్లో ఇంటి అద్దె కష్టాలు



కన్నడ ముద్దుగుమ్మ రష్మిక మందన్నా తాజాగా పాన్‌ఇండియా స్థాయిలో తన కెరీర్‌లో దూకుడు పెంచేసింది.. పారితో షికం కూడ పెద్దమొత్తంలో అందుకుం టోందని తెలుస్తోంది. .అంతేకాదు కాగా ఇపుడు ఆస్థాయిలో ఆదాయం కలిగిఉన్న ఈ భామ ఒకానొక సమయంలో అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొందట. ముఖ్యంగా బాల్యంలో నాన్న ఇంటి అద్దె చెల్లించలేక పదేపదే ఇల్లు మార్చే వారట..ఇంటిఅద్దె తక్కువ ఉన్న చోట ఉండాలని నాన్న పదే పదే ఇల్లు మార్చేవారట.. కాగా హీరోయిన్‌గా రష్మిక ఎంట్రీ ఇవ్వక ముందే ఆమె తండ్రి మెల్ల మెల్లగా ఆర్థికంగా స్థిరపడ్డారట.. రష్మిక హీరోయిన్‌గా ఇండస్ట్రీలో పెరుతెచ్చు కున్నాక తర్వాత కోట్ల రూపాయల వ్యాపారాలను చేస్తున్నారు. తన చిన్న పుడు నాన్న ఒక్క బొమ్మ కూడ కొనిచ్చి నట్టుగా కూడ గుర్తులేదు అంటూ రష్మిక చెప్పుకొచ్చారు. అత్యంత పేదరికం నుంచి తాను వచ్చి నట్టుగా తాజా ఇంటర్వ్యూలో ఆమె పేర్కొంటూ ఎమో షనల్ అయ్యారు. కాగా హీరోయిన్‌గా రష్మిక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న ప్పటికీ ఇపుడ నేషనల్ క్రష్‌గా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే..


# 'మీట్ క్యూట్' ట్రైలర్ రిలీజ్

టీజర్‌తో అందరినీ మెస్మరైజ్ చేసిన 'మీట్‌క్యూట్' టీం తాజాగా శుక్రవారం ట్రైలర్‌ను విడుదల చేసింది.. టీజర్ అన్ని ప్రధాన పాత్రలను పరిచయం చేసిన రోల్ కోస్టర్ ఎమోషన్‌ను చూపించగా, ట్రైలర్ మరింతగా ఆకట్టుకుంది. నీకు మీట్ క్యూట్ అంటే తెలుసా... అనుకోకుండా ఇద్దరు పరిచయం లేని వ్యక్తులు మొదటిసారి కలిసినపుడు వాళ్ల మధ్య వచ్చే అందమైన పరిస్థితులు, మాటలు, ఆ జ్ఞాపకాలు జీవితాంతం గుర్తుండిపోతాయి.. అంటూ నాని వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైన ఈ ట్రైలర్ మనసుకు హత్తుకునేలా ఉంది. కొన్ని అర్బన్ ప్రేమ కథలను , విభిన్న ప్రేమికుల మధ్య విభిన్న భావోద్వేగాలను ఈ ట్రైలర్‌లో ఆవిష్కరించారు. మనం ప్రేమించే వారితోమనం ఇష్టపడే వాటి కోసం మాత్రమే గొడవడతాం.. అనే సందేశాన్ని ఈ ఎంథాలజీ



హృద్యంగా అందిస్తోంది.. ఇందులో ప్రతిపాత్రకు ప్రాముఖ్యత ఉందని తెలుస్తోంది.. ఈ తరం యువతకు రిలవెంట్‌గా ఉంది. సిరీస్‌లోని పెద్దలు రెండు తరాల మధ్య వారధిగా కన్పిస్తున్నారు.. అన్నిరకాల భావోద్వేగాల సమ్మేళనంగా మంచి ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా ఈ సిరీస్ ప్రజంట్ చేయటంలో దర్శకురాలు దీప్తి గంటా ఆకట్టుకున్నారు. ట్రైలర్‌లో చూపించిన భావోద్వేగాలు మనసుని హత్తుకునేలా ఉన్నాయి. వాల్ పోస్టర్ పతాకంపై ప్రశాంతి త్రిపురనేని ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సత్యరాజ్, రోహిణి మొల్లేటి, ఆదావర్మ, వర్షా బొల్లమ్మ, ఆకాంక్ష సింగ్, రుహాని శర్మ, సునయన, సంచిత, అశ్విన్‌కుమార్,శివ కందుకూరి, దీక్షిత్‌శెట్టి, గోవింద్ పద్మసూర్య, రాజా ప్రధానపాత్రలు పోషిస్తున్నారు. ఈనెల 25 నుంచి సోనీ లివ్‌లో ఎంథాలజీ స్ట్రీమింగ్ కానుంది..

# 'వార్మెన్ బేస్ 51'



కెఆర్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నూతన నటుడు కార్తీక్ రాచపూడిని హీరోగా పరిచయం చేస్తూ కిశోర్ దర్శకత్వంలో ఆర్.మాధురీ రావు నిర్మిస్తున్న వార్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వార్మెన్ బేస్ 51'.. సంయుక్త గాలి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్‌లుక్‌లో కార్తీక్ రాచపూడి వార్ ఫీల్డ్‌లో సోల్జర్‌గా కన్పించారు. కండలు తిరిగిన దేహంతో వార్ జాకెట్ ధరించి చేతిలోగన్‌తో యుద్ధభూమిలో కదిలిరావటం ఆకట్టుకుంది.. ఫస్ట్ లుక్ చూస్తుంటే ఈచిత్రంలో హై ఓల్టేజ్ యాక్షన్‌సీక్వెన్సులు ఉండబోతున్నాయని తెలుస్తోది. భానుచందర్, విశ్వ, జై, అదితి తివారీ ఇతర పాత్రలు పోషిస్తున్నారు..

# ఫ్యాన్స్‌కు స్టార్ హీరో స్వీట్ వార్నింగ్



టాలీవుడ్‌లో స్టార్ హీరోల అభిమానులు, కోలీవుడ్ స్టారన హీరోల అభిమానులు ఒకరికొకరు పోటీలు తమతమ అభిమానుల హీరోలపై తమకున్న అభిమానాన్ని చాటుకుంటూ వస్తున్నారు. ఒకపుడు ఫ్లెక్సీలతో తమ అభిమానం చాటుకునే వారు. ఇపుడు అంతకు మించి అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. అంతేకాదు తమ అభిమాన హీరోలపై అభిమానాన్ని ఇతర హీరోలపై కోపం పెంచుకుంటున్నారనే టాక్ కూడ విన్పిస్తోంది. ఈ ధోరణి తమిళనాట అయితే చాలా ఎక్కువగా కన్పిస్తోందని అంటున్నారు. స్టార్ విజయ్ అభిమానులు, వర్సెస్ అజిత్ అభిమానులు ఒకరికొకరు నువ్వానేనా? అన్నట్టుగా సోషల్ మీడియాలో పరిస్థితి వాడీవేడీగా ఉంటుందనే సంగతి తెలిసిందే. రానున్న పొంగల్ సినిమాల ప్రమోషన్స్ జరగాల్సిన ఈ సమయంలో సోషల్‌మీడియాలో యాంటీ ఫ్యాన్స్ పేరుతో సినిమాలకు జరగబోతున్న డ్యామేజీని తల్చుకుని ఆయన సినిమాల నిర్మాతలు, దర్శకులు ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా హీరో అజిత్ అభిమానులకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. మనం బతకటంతో పాటు అవతలి వారిని కూడ బతకనిద్దాం. నెగెటివిటీ వద్దు. సోషల్ మీడియాలో డ్రామా వద్దు.. మీచుట్టూ కూడ మిమ్మల్ని ప్రోత్స మించేవారువారిని పెట్టుకోండి.. ఉన్నత లక్ష్యాలతో పెట్టుకుని వాటిని సాధించేందుకు ప్రయత్నించండి.. అంటూ అజిత్ ఫ్యాన్స్‌కు హితబోధ చేశారు. అజిత్ చేసిన పోస్ట్‌కు కచ్చితంగా పాజిటివ్ రీచ్ అవుతాయని అంటున్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు తగ్గుతాయని అంటున్నారు.

# 'సీతారాం సిత్రాలు' టైటిల్ లోగో

రైజింగ్ హాండ్స్ ప్రొడక్షన్స్ నెంబర్1గా తెరకెక్కుతున్న చిత్రం సీతారాం సిత్రాలు..లక్ష్మణ్ , భ్రమరాంబిక , కిశోరి దాత్రక్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం ద్వారా డి.నాగశశిధర్‌రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. సీతారాం సిత్రాలు చిత్రం టైటిల్ లోగోను ప్రముఖ సినిమాటోగ్రాఫర్ , డైరెక్టర్ కెవి గుహన్ విడుదల చేశారు.. టైటిల్ కొత్తగఆ ఉంది.. ఫన్




ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతునన ఈచిత్రం అందరినీ అలరించాలని ఆశిస్తున్నానని అన్నారు. కామెడీ ప్రధాన ఇతివృత్తాంతంగా తెరకెక్కుతున్న ఈచిత్రంలో కథ, కథనాలు ప్రేక్షకులను అలరించబోతున్నాయి. త్వరలోనే ఈచిత్రం టైటిల్ ఫస్ట్‌లుక్ విడుదల కానుందని దర్శకుడు డి.నాగశశిధర్‌రెడ్డి తెలిపారు.

# జీవితంలో ఏదైనా సాధించాలంటే..



జీవితంలో ఏదైనా సాధించాలంటే రిస్క్ తప్పనిసరి! ఆ అమ్మాయిని చూస్తే ఈ మాట నిజమే అనిపిస్తుంది. వ్యాపారం కోసమని విదేశీ ఉద్యోగాన్ని వదిలేసింది. ఇలా చెబితే ఫర్లేదులే అనిపించొచ్చేమో! చేతివృత్తుల కోసం ఇలా చేసిందంటే.. అదీ ఎనిమిదేళ్ల క్రితం. పెద్ద రిస్క్ అనిపిస్తోంది కదూ! ఇంతకీ ఇది తనని ఎక్కడివరకూ తీసుకెళ్లింది తెలుసుకుందాం.

**ఉద్యోగం..** ఏ మాత్రం ఖాళీ దొరికినా పర్యటనలు.. ఇవే దేసీ తన్వానీ లోకం. మాస్ మీడియాలో డిగ్రీ చదివింది. విదేశాల్లో పదేళ్ల వివిధ విభాగాల్లో పని చేసింది. ఎక్కడికెళ్లినా ఆ ప్రాంతానికి గుర్తుగా ఏదోకటి కొనుక్కొచ్చేది. ఓసారి స్నేహితులతో సరదా మాటల్లో ఉద్యోగం, వ్యాపారం మీద చర్చ వచ్చింది. ఎన్నో ఆలోచనలు పంచుకుని చివరికి ఇన్నీ అయినప్పుడు కదా అన్నారంతా. సరే దీని సంగతేంటో చూద్దామని రంగంలోకి దిగింది. అలా మొదలైందే 'పింక్‌లే'. ఎప్పటికైనా సొంతంగా ఏదైనా చేయాలి. దానికి 'పింక్ క్లే' పేరు పెట్టాలన్నది నాకల. పుట్టింది పింక్ సిటీ జయపుర. మట్టి అని తేలిగ్గా తీసేస్తాం కానీ.. ఓపికుంటే దాంతో అద్భుతాలు సృష్టించొచ్చు. ఈ రెంటినీ కలుపుతూ ఆ పేరు పెట్టా. ఏం చేయాలాని ఆలోచిస్తున్నప్పుడు నా వార్డ్‌రోబ్‌లో ఎక్కువగా చేనేత వస్త్రాలే ఉండటం గమనించా. వీటిలో ఎక్కువగా కొన్నది విదేశాల్లోనే. భారత్‌లో మాత్రం పెద్ద దుకాణాల్లో ఇవి దొరకవేం అనిపించింది. అప్పుడు నాకెంతో ఇష్టమైన చేనేత, చేతివృత్తులపైనే పని చేయాలనుకున్నా. సాంకేతిక ఇబ్బందుల కారణంగా పింక్ క్లే కాస్తా 'పింక్ లే' అయ్యింద'ని చెప్పుకొచ్చింది దేసీ.

**గౌరవప్రదమైన జీవిక...** మార్కెట్, పంపిణీలపై పరిశోధించి రూ.15 లక్షల సొంత పెట్టుబడితో 2015లో వ్యాపారం మొదలుపెట్టింది. దుస్తులు, ఫర్నిచర్, గృహాలంకరణ వస్తువులు, రాతిపాత్రలు, బొమ్మలు ఇలా వివిధ వస్తువులను అందుబాటులోకి తెచ్చింది. ముంబయిలోని తన అపార్ట్‌మెంట్‌లో మొదలుపెట్టి క్రమంగా సొంత స్టోర్, వెబ్‌సైట్‌నూ ఏర్పాటు చేసుకుంది. 'ఆలోచన చెప్పినప్పుడు అందరూ ఆశ్చర్యంగా చూసినవారే. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా చేతివృత్తులకు ఆదరణ ఉంటుంది. వాటి తయారీదారులపై మాత్రం చిన్నచూపు. వాళ్ల గౌరవంగా జీవించేలా చేయాలనుకున్నా. అందుకే రాజాస్థాన్‌తోపాటు ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ్‌బంగ, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన 400 మందితో ఒప్పందాలు చేసుకున్నా. వారిలో 200 మంది ఆడవాళ్లే' అని చెప్పే దేసీ ఉత్పత్తులు 30 దేశాలకు ఎగుమతవుతున్నాయి. కొన్ని ప్రధాన నగరాల్లో స్టోర్లూ ఉన్నాయి. కేవలం వెబ్‌సైట్ ద్వారానే నెలకు కనీసం 3 వేలకుపైగా ఆర్డర్లు వస్తున్నాయి. భారతీయ హస్తకళలకు ఆదరణ, అవి అంతరించ కుండా చూడటమే తన లక్ష్యమనే 35 ఏళ్ల దేసీ.. నమ్మకముంటే ఎంతమంది రిస్క్ అని వారించినా దూసెకెళ్లమంటోంది. అప్పుడే విజయం దక్కుతుందట. ❑

# రోజూ మస్కారా వాడుతున్నారా?



వంపులు తిరిగిన కనురెప్పలు అందాన్ని రెట్టింపు చేస్తాయి. అందుకే వాటికి మస్కారాతో సొబగులద్దడం మనకు అలవాటే! అయితే వృత్తిలో భాగంగానే కావచ్చు. లేదంటే మేకప్ వేసుకోవాలన్న కోరికతో కావచ్చు. కొంతమంది అమ్మాయిలు రోజూ మస్కారా పెట్టుకుంటారు.. మరికొందరు మేకప్ వేసుకున్నా వేసుకోకపోయినా మస్కారాను మర్చిపోరు. ఏదేమైనా ఇలా రోజూ మస్కారాను ఉపయోగించడం వల్ల అందం మాటేమోగానీ పలు దుష్ప్రభావాలు తప్పవంటున్నారు నిపుణులు. అందుకే అప్పుడప్పుడూ వాడడం మంచిదంటున్నారు. ఒకవేళ రోజూ తప్పనిసరిగా పెట్టుకోవాల్సి వస్తే మాత్రం ఈ చిట్కాలు పాటించమంటున్నారు.

**తేమనందించండి...** కనురెప్పలు చాలా సున్నితంగా ఉంటాయి. అలాంటి వాటికి రోజూ మస్కారా అప్లై చేస్తే వాటిలోని రసాయనాలు కనురెప్పల వెంట్రుకలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఫలితంగా అవి తేమను కోల్పోయి పొడిబారిపోతాయి. అలా జరగకూడదంటే మస్కారా పెట్టుకునే ముందు



కనురెప్పల్ని మాయిశ్చరైజ్ చేయమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో పెట్రోలియం జెల్లీ, జొజోబా నూనె, కొబ్బరి నూనె.. వంటివి రెప్పలకు అప్లై చేసి ఆ తర్వాత మస్కారా పెట్టుకుంటే ఎలాంటి దుష్ప్రభావాలు ఎదురుకాకుండా ఉంటాయి. రెప్పలు తేమను కోల్పోకుండా జాగ్రత్తపడచ్చు. అయితే బాడీ లోషన్ వంటివి రెప్పలకు వాడకూడదన్న విషయం గుర్తుపెట్టుకోండి.

**నాణ్యత ముఖ్యం !** తక్కువ ధరకు దొరుకుతుంది కదా అని ఏది పడితే అది కనురెప్పలకు అప్లై చేస్తే లేనిపోని కంటి సమస్యల్ని కొని తెచ్చుకున్నట్లవుతుంది. అందుకే మంచి బ్రాండ్, నాణ్యత ఉన్న, కంటి పరంగా పరీక్షించి ఎలాంటి దుష్ప్రవాలు లేవని తేల్చిన వాటర్‌ప్రూఫ్ మస్కారాను ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ విషయం లేబుల్‌ని చూసి తెలుసుకోవచ్చు. లేదంటే నిపుణుల సలహా తీసుకోవచ్చు.

**రుద్దకండి !....** మస్కారా పెట్టుకోవడమే కాదు.. తొలగించే క్రమంలోనూ జాగ్రత్త వహించాలంటున్నారు నిపుణులు. ఇందుకోసం మిసెల్లార్ వాటర్/ మేకప్ రిమూవర్‌ని ఉపయోగించచ్చు. వీటిని కాటన్ బాల్‌పై వేసి.. దాంతో కనురెప్పలపై అద్దాలి. ఈ క్రమంలో కళ్లు మూసుకోవడం మర్చిపోవద్దు. లేదంటే మస్కారా కళ్ల లోపలికి వెళ్తుంది. ఆ తర్వాత కాటన్ ప్యాడ్‌తో నెమ్మదిగా తుడిచేస్తే సరిపోతుంది. అలాకాకుండా తొలగించే క్రమంలో బలంగా రుద్దడం వల లకనురెప్పల వెంట్రుకలు రాలిపోయే ప్రమాదం ఉంది. ❑

# మగువ మెడలో బొట్టు మాల..





ఆధునికత ఒంటపట్టించుకున్న అమ్మాయిలు సైతం అలనాటి సంప్రదాయ నగల్ని తెగ ఇష్టపడుతున్నారు అందుకే మొన్న కాసులపేరూ, తర్వాత గుత్తుపూసల హారాలూ, నిన్న రామ్‌పరివార్ డిజైన్లూ.. ఇలా పాతకాలం నాటి నగలెన్నింటికో కొత్త హంగులద్ది అలంకరించేసుకున్నారు. ఇప్పుడు బొట్టు నగల వంతు.. గొలుసులకు నుదుటన పెట్టుకునే గుండ్రటి బొట్టు పరిమాణంలో బిళ్లలను హారాలకు అమరుస్తారు. వీటిలో అచ్చ బంగారంతో చేసినవి మాత్రమే కాదు.. కెంపులూ, పచ్చలూ, వజ్రాలు వంటి విలువైన రాళ్లను అద్దుకున్న డిజైన్లు ఎన్నో కనికట్టు చేస్తున్నాయి. మరి మగువల మెడలో ఈ మాలల్ని మీరూ ఓసారి చూద్దురూ !









## చెలి చిట్కా



వంటకాల తయారీకి బ్రెడ్ పొడి అందుబాటులో లేనప్పుడు కార్న్‌ఫ్లేక్స్ పొడి చేసి ఉపయోగించుకోవచ్చు.

## ఆరోగ్య భాగ్యం

# కడుపునొప్పి



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

కడుపు, పొట్ట ఎంతో అద్భుతమైనది. దీనిలో అనేక అవయవాలు, ధాతువులున్నాయి. దీన్నే మ్యాజిక్ బాక్స్ అంటారు. కడుపులో నొప్పినే ఉదర శూల అంటారు. పొట్టలో నొప్పికి కారణాలు చాలా నిగూఢంగా ఉంటాయి. పిల్లలో 3-9 సంవత్సరాల వారిలో ఇది ఎక్కువగా కన్పిస్తుంది. పిల్లల్లో సర్వసాధారణమైన సమస్య ఇది.

**కారణాలు : పసిపిల్లల్లో :** పోతపాలు త్రాగే పిల్లల్లో, పాలసీసా రంధ్రం పెద్దదిగా ఉన్న పాలు త్రాగేటప్పుడు గాలిని ఎక్కువగా మ్రింగివేయడం వల్ల గ్యాస్ వల్ల కడుపునొప్పితో పిల్లలు చిరాకుగా ఏడుస్తుంటారు. బర్పింగ్ సరిగా చేయకపోయినా కూడా ఈ సమస్య వస్తుంది. రిఫ్లెక్స్ గ్యాస్ట్రైటిస్ వల్ల, గ్యాస్ట్రో ఎంటరైటిస్ వల్ల కూడా కడుపునొప్పి సమస్య వస్తుంది. పెద్ద పిల్లల్లో డైజేషన్ ప్రొబ్లమ్స్ వల్ల కడుపునిప్పొ వస్తుంది. ఎక్కువగా తినడం వల్ల, దీర్ఘకాలిక వ్యాధుల వల్ల శారీరక కార్యకలాపాలు తక్కువగా ఉన్నప్పుడు, అజీర్తి వల్ల, లాక్టోజ్ ఇంటాలారెన్స్ వల్ల, ఫుడ్ ఎలర్జీవల్ల, వేయించిన ఆహార పదార్థాల్ని తినడం వల్ల, జింక్‌ఫుడ్ వల్ల, గ్యాస్ కల్గించే కూరగాయాలు క్రాలీ ఫ్లవర్ ముల్లంగి, క్యాబేజీ, బీన్స్ (బకోలీ) తినడం వల్ల, రసాయనిక ఎరువులతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు తినడం వల్ల, సరిగా సమలకపోయినా, పై భాగంలో అనేక గ్యాస్ట్రిక్ ప్రొబ్లమ్స్ వల్ల కడుపు నొప్పి పై భాగంలో వస్తుంది. పిల్లల్లో ఆంగ్జైటీ, డిప్రెషన్, స్ట్రెస్ వల్ల, ఆహారం, తినాలనిపించకపోయిన, స్కూల్ పోవడం ఇష్టం లేకపోవడం వల్ల, పిల్లలు తనపై అటెన్షన్ పెట్టాలని, వారిని పట్టించుకోక పోయిన, మానసిక వత్తిళ్ళతో కడుపునొప్పి అని పదే పదే చెప్పుతూ బాధపడుతుంటారు. కలుషిత ఆహారం, నీరు త్రాగిన, ఇన్ఫెక్షన్స్ వల్ల కూడా వైరల్ హెపటైటిస్, ఫుడ్ పాయిజినింగ్, గాల్ స్టోన్స్, కిడ్నీ స్టోన్స్, యూరిన్ ఇన్ఫెక్షన్స్, గొంతునొప్పి, టాన్సిలైటిస్ వల్ల కడుపు నొప్పితో బాధపడుతుంటారు. జ్వరం, వాంతులు కడుపు నొప్పితో సీరియస్‌గా పరిగణించే అపెండి సైటిస్ కూడా 5-10 సంవత్సరాల వారిలో కన్పిస్తుంది. పిల్లలు పిజ్జా, బర్గర్స్, పాప్‌కార్న్, కూల్‌డ్రింక్స్, సోడాలు, చాక్‌లెట్స్, మసాలాలు, చిప్స్ వల్ల జీర్ణకోశం, ప్రేవు కదలికలు తగ్గి కడుపునొప్పి వస్తేంది. ప్రేవుల్లో, జీర్ణకోశ వ్యవస్థల్లో ఏదైనా బాక్టీరియల్ వైరల్ ఇన్ఫెక్షన్ చోటు చేసుకున్న, అపరిశుభ్ర అలవాట్ల వల్ల, కొంకి, నులి పురుగులు వల్ల కూడా కడుపునొప్పి వస్తుంది. ప్రేవుల్లో, జీర్ణకోశ వ్యవస్థల్లో ఏదైనా బాక్టీరియల్ వైరల్ ఇన్ఫెక్షన్ చోటు చేసుకున్న, అపరిశుభ్ర అలవాట్ల వల్ల, కొరికి, నులి పురుగులు వల్ల కూడ కడుపునొప్పి వస్తుంది. మలేరియా, ఫిట్స్ ఆస్త్మా మందుల వల్ల ఆంటి



బయాటిక్స్ వల్ల కూడా కడుపునొప్పి వస్తుంది. ❑

# జుట్టురాలితే.. ఇదే లోపం..



▸ జుట్టు ఎదుగుదలకు మినరళ్లూ, విటమిన్లతో పాటు ప్రొటీన్ కూడ చాలా అవసరం. అసలు వెంట్రుక అంటేనే ఒక ప్రొటీన్. మాంసాహారులకు చేపలూ, చికెన్, గుడ్ల నుంచి కావాల్సిన ప్రొటీన్ అందుతుంది. శాకాహారులు అయితే, సెనగలు, పనీర్, పాలకూర, బీన్స్ వంటివి ఎక్కువ తింటే మేలు.

▸ శరీరంలో రక్త సరఫరా విషయంలో ఇనుముదే కీలకపాత్ర. ఇది రక్తసరఫరా బాగా జరిగేలా చూసి జుట్టును బలంగా, తొందరగా పెరిగేలా కూడా చేస్తుంది. జుట్టు నిర్జీవంగా, సన్నగా అవ్వడానికి ఇనుము లోపం కూడా కారణమే. ఎండుఫలాలూ, ఆప్రికాట్, గుడ్లూ, పాలకూర, మాంసంలో ఇది పుష్కలంగా ఉంటుంది.

▸ జుట్టు రాలిపోవడానికి మరో కారణం బయోటిన్ లోపం. ఇది సరైన స్థాయిలో ఉంటే జుట్టు బలహీనంగా ఆరడం, తెగిపోవడం లాంటి సమస్యలుండవు. ప్రొటీన్‌ను విడగొట్టి అమైనో ఆమ్లాలూ, గ్లుకోజ్‌గా మార్చడంలో దీందే కీలకపాత్ర. ఇవి జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పీనట్‌బటర్, చేపలూ, గుడ్లూ, పుట్ట గొడుగులను ఆహారంలో ఎక్కువగా చేర్చుకుంటే ఈ సమస్య ఉండదు.

▸ విటమిన్-ఇ ని బ్యూటీ విటమిన్ అంటారు. ఇది సరైన మోతాదులో ఉంటే జుట్టు పొడవుగా, ఆరోగ్యంగా ఉంటుంది. బాదంగింజల్లో ఈ విటమిన్ ఎక్కువగా ఉంటుంది. దీన్ని ఆహారంలో చేర్చుకోవడమే కాదు నేరుగా తలకు కూడా పట్టించుకోవచ్చు. రెండు విటమిన్-ఇ క్యాప్స్యూల్స్‌ను కొబ్బరినూనెలో కలిపి మాడుకు రాసుకొని అరగంట తర్వాత కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే జుట్టుకు రక్తం, ఆక్సిజన్ సరఫరా మెరుగుపడతాయి.

▸ ఇనుమును గ్రహించడంలో విటమిన్-సి ముఖ్య పాత్ర పోషిస్తుంది. దీనివల్ల జుట్టు బలంగా మారుతుంది. ఇది నిమ్మజాతి ఫలాల్లో ఎక్కువగా లభిస్తుంది. కొన్ని సౌందర్య ఉత్పత్తుల్లో కూడా ఇప్పుడు విటమిన్-సి ఉంటోంది. అలాంటి వాటిని ఎంచుకున్నా మంచి

## కృష్ణతత్వం



భక్తవేదాంత స్వామి కృష్ణ తత్వాన్ని బోధిస్తూ ఒక కథ చెప్పారు. గోకులంలో ఓ వనిత నీళ్ల కుండను తలమీద పెట్టుకునేందుకు ఎవరైనా సాయపడతారేమోనని చూసింది. అటుగా వెళ్తున్న శ్రీకృష్ణుణ్ణి పిలిస్తే అతడు పలకలేదు. వినిపించ లేదేమోనని మళ్లీ పిలుస్తూ 'కృష్ణా! ఈ కుండ బరువుగా ఉంది. కాస్త సాయం చేయవా'? అంది. కృష్ణుడు విననట్లే వెళ్లిపోయాడు. 'ఇతగాడికేమైంది? ఎప్పుడూ అడగకుండానే సాయం చేసేవాడు. ఈ రోజు పలిచినా పలకలేదు. అనుకుంది. అతి కష్టంమీద కుండ ఎత్తుకుని ఇల్లు చేరింది. అప్పటికే అక్కడున్న కృష్ణుడు నవ్వి 'నేను భారం దించే వాడినే గానీ పెంచడం నా పని కాదని తెలిసి కూడా కంగారుగా 'స్వామీ! నీ తత్వం తెలిసిన నేనే మాయలో పడి ఇలా అన్నాను కదా! ఇక సంసార భారాన్ని మోస్తున్నవారి సంగతేంటి.' 'ఎవరు ఎంత భారం పెంచుకున్నా. నన్ను శరణు వేడితే దాన్ని దించేందుకు నేనెప్పుడూ సిద్ధమే' అన్నాడు కన్నయ్య. ❑

ఆధ్యాత్మికం

# నువ్వులతో ఆరోగ్యం

నిండుగా నువ్వులు అద్దిన అరిసెల ప్రత్యేకత వేరు. జంతికల్లో కాసిన్ని చేర్చితే ఆ రుచి అమోఘం. నువ్వుండల గురించి ఇక చెప్పేదేముంది? నువ్వులు రుచిని మాత్రమే కాదు అపారమైన పోషకలన్నీ అందిస్తాయి.

▸ రోజూ కాసిని నువ్వులని ఆహారంలో చేర్చుకునే వారికి కొలెస్ట్రాల్‌తోపాటు, ట్రైగ్లిరాయిడ్లు అదుపులో ఉంటాయట. ఫలితంగా గుండెజబ్బుల నుంచి రక్షణ దొరుకుతుంది. నువ్వుల్ల మేలు చేసే కొవ్వులు ఉండటమే ఇందుకు కారణం అంటు న్నాయి అధ్యయనాలు.

▸ మామూలు నువ్వులతో పోలిస్తే వేయించినవి తింటే మాంసకృత్తులు పుష్కలంగా అందుతాయట. ముఖ్యంగా కండరాల బలానికీ, హార్మోన్లు చురుగ్గా ఉండటానికీ ఇవి ఎంతో మేలు చేస్తాయి.

▸ మెగ్నీషియం పుష్కలంగా ఉండే నవ్వులు గుండె ఆరోగ్యానికి మేలుచేస్తాయి. నల్లనువ్వులని రోజుకి ఓ రెండు గ్రాములు తీసుకున్నా గుండె కవాటాలు మూసుకు పోయే సమస్య కొంతవరకూ ఉపశమిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ▸ . యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఇవి శీతకాలంలో వ్యాధి నిరోధకశక్తిని పెంచి అనేక జబ్బుల నుంచి రక్షణనిస్తాయి. విటమిన్ బి, ఇ అధికం గా ఉండటం వల్ల చర్మం నిగారింపుని సంతరించుకుంటుంది. ❑



వాణిజ్యం

# ఆర్కియన్ కెమికల్స్ షేరు ర్యాలీ

ముంబై, నవంబరు 18: కరోనా వచ్చిన తర్వాత చాలా కెమికల్ కంపెనీలు వేగంగా వృద్ధి చెందుతున్నాయి. ఈ క్రమంలో వాటి షేర్ల ధరలు గణనీయంగా పెరిగాయి. అయితే ఇదే రంగంలో వ్యాపారం చేస్తున్న ఆర్కియన్ కెమికల్స్ కంపెనీ ఐపిఒగా లిస్ట్ కాబోతోంది. అయితే మార్కెట్లోకి రాక ముందే ఈ స్టాక్ తన దూకుడుతో రికార్డులు సృష్టిస్తోంది. స్పెషాలిటీ కెమికల్స్ మేకర్ ఆర్కియన్ కెమికల్ ఐపిఒలో షేర్ల కేటాయింపు ఖరారైంది. ఇప్పుడు అందరి దృష్టి షేర్ల లిస్టింగ్‌పైనే ఉంది. కెమికల్ కంపెనీ ఐపిఒ మార్కెట్లో అధిక స్పందనను పొందింది. 32.23 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. గ్రే మార్కెట్‌లో కంపెనీ షేర్లకు కూడా బలమైన స్పందన కనిపించడం దీనిని రుజువు చేస్తోంది. ఆర్కియన్‌కెమికల్ షేర్ల గ్రే మార్కెట్ ప్రీమియం నిరంతరం పెరగగడం దానిపై ఆసక్తిని మరింతగా పెంచుతోంది. ఆర్కియన్ కెమికల్ గ్రే మార్కెట్ ప్రీమియం ప్రస్తుతం రూ.112 కి చేరుకుంది. దీంతో మార్కెట్ నిపుణులతో పాటు అనేక మంది రిటైలర్లను కూడా ఈ ఐపిఒ



ఆకర్షిస్తోంది. అయితే ఈ ఐపిఒ సోమవారం నుంచి స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ కావచ్చని తెలుస్తోంది. ఈ ఐపిఒ షేర్ల ధర బ్యాండ్ రూ.386-407గా కంపెనీ నిర్ణయించింది. లిస్టింగ్ సమయంలో స్టాక్ మంచి ప్రీమియం ధరను పొందగలదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంచనాల ప్రకారం ఇది రూ.519 స్థాయిలో లిస్ట్ చేయవచ్చు. ఆర్కియన్ కెమికల్ పబ్లిక్ ఇష్యూకి ముందు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.658 కోట్లు సమీకరించింది. కెమికల్ కంపెనీ 16 కోట్ల షేర్లను యాంకర్ ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుకు రూ.407 చొప్పున ఇప్పటికే కేటాయించింది. కంపెనీలో పెట్టుబడులు పెట్టిన వాటిలో గోల్డ్‌మన్ శాక్స్, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, బిఎన్‌పి పారిబాస్, గవర్నమెంట్ పెన్షన్ ఫండ్ గ్లోబల్, ఐసిఐసిఐ ప్రుడెన్సియల్, డిఎస్‌పి స్మాల్‌క్యాప్ ఫండ్, టాటా మ్యూచువల్ ఫండ్, ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్, నిప్పన్ ఇండియా ఎంఎఫ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలున్నాయి.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, నవంబరు 18: దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. సూచీలు ఆద్యంతం ఒడుదుడుకుల్లోనే కొనసాగాయి. అయితే కొను గోళ్ల మద్దతుతో దిగజారుతున్నాయి. సెన్సెక్స్ చివరికి 87.12 పాయింట్లు క్షీణించి 61,663.48 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 36.25 పాయింట్లు నష్టపోయి 18,307.65 పాయింట్ల వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు



ఇంట్రాడే కనిష్టాల వద్ద మాత్రం భారీగా పుంజుకున్నాయి. కానీ పూర్తిస్థాయి లాభాల్లోకి మాత్రం రాలేక పోయాయి. ఇటీవల గరిష్టాలకు చేరిన సూచీలు మళ్లీ లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, భారతీఎయిర్‌టెల్, ఐటిసి, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇటీవలే మార్కెట్లో లిస్టయిన బికజీ ఫుడ్స్ ఇంటర్నేషనల్ షేర్లు శుక్రవారం 6.90శాతం క్షీణించి రూ.314.50 వద్ద నిలిచింది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్కెట్ విలువ రూ.50 వేల కోట్లు అధిగమించింది.

## విమానయాన సంస్థలన్నీ ఎయిరిండియాలోనే !

న్యూఢిల్లీ, నవంబరు 18: తమ ఆధ్వర్యంలోని అన్ని విమానయాన సంస్థల్ని ఎయిరిండియాతో కలిపే యోచనలో టాటా సన్స్ ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఇద్దరు కీలక వ్యక్తులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఎయిరిండియాను సొంతం చేసుకున్న టాటా గ్రూప్, దాని పునరుద్ధరణలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో విస్తారా బ్రాండ్‌ను పూర్తిగా రద్దు చేసుకునే యోచనలో టాటా సన్స్ ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం సింగపూర్ ఎయిర్‌లైన్స్‌తో కలిసి టాటా గ్రూప్ ఈ విమానయాన సంస్థను నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ మేరకు విలీనం తర్వాత ఏర్పడే పెద్ద సంస్థలో ఎస్ఐఎకు ఇవ్వాల్సిన వాటాపై చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే టాటాతో ఉన్న భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి చర్చలు కొనసాగుతున్నాయని ఇటీవల ఎక్చేంజ్ ఫైలింగ్‌లో ఎస్ఐఎ పేర్కొనడం విశేషం. విస్తారాతో పాటు ఎయిరేషియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌ను కూడా ఎయిరిండియాలోనే కలపాలన్నది టాటాల ప్రణాళిక.



# ట్విట్టర్ ఉద్యోగుల భోజనం వంద కోట్లు

వాషింగ్టన్, నవంబరు 18: ట్విట్టర్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు మధ్యాహ్న భోజన ఖర్చు కోట్లల్లో ఉంటుందని ఆ సంస్థ అధినేత ఎలాన్ మస్క్ చెప్పారు. అమెరికా శాన్ ఫ్రాన్సిస్కో కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు లంచ్ ఉచితంగా అందించేందుకు యేడాదికి దాదాపు 100 కోట్ల రూపాయలు ఖర్చు అవుతోందని తెలిపారు. ఇకపై మధ్యాహ్న భోజన ఖర్చులను ఉద్యోగులే భరించాలని మస్క్ ఇటీవలే ఆదేశాలు జారీచేశారు. ఈ నేపథ్యంలో మస్క్‌పై విమర్శలు వస్తున్నాయి. అయితే ఒక్కో ఉద్యోగికి మధ్యాహ్న భోజన ఖర్చు చాలా ఎక్కువగా ఉందని ఆయన చెప్పారు. అలాగే ఆఫీసుకు ఎవ్వరూ రాకపోవడంతో చాలా ఆహారం వృథా అవుతోందన్నారు. అందుకే ఉచిత భోజన సదుపాయం తొలగింపు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అయితే చెబుతున్న దానిలో నిజం లేదని ట్విట్టర్ మాజీ ఉద్యోగి ఒకరు తెలిపారు. కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులే భోజనానికి రోజూ 20 నుంచి 25 డాలర్లు ఖర్చు చేస్తున్నారని, అలాగే ఆఫీసుకు రోజు 20 నుంచి 50శాతం మంది ఉద్యోగులు వస్తున్నారన్నారు. కానీ సదరు మాజీ ఉద్యోగి వాదనలను ఖండించిన మస్క్ మరిన్ని వివరాలను వెల్లడించారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో ఉన్న ఉద్యోగుల ఆహార సేవ కోసం సంవత్సరానికి 13 మిలియన్ డాలర్లను ట్విట్టర్ ఖర్చు చేస్తుందని ట్వీట్ చేశారు. భారత



కరెన్సీలో దీని విలువ 100 కోట్ల రూపాయలు. ఒక్కో లంచ్‌కు దాదాపు 400 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.32వేలు ఖర్చు అవుతుందని మస్క్ గతంలో పేర్కొన్నారు. ఇక రికార్డుల ప్రకారం గరిష్టంగా 25శాతం ఉద్యోగులు మాత్రమే ఆఫీసులకు వస్తున్నారని చెప్పారు. సగటు ఆక్యుపెన్సీ 10శాతం కంటే తక్కువగా ఉందన్నారు. సిద్ధంగా ఉన్న అల్పాహారం తినే వారికంటే తిరిగి అల్పాహారం తయారు చేసుకునే వారే ఎక్కువ అన్నారు. అలాగే కార్యాలయంలో రాత్రి పూట ఎవ్వరూ ఉండడం లేదు కాబట్టి వాళ్లు రాత్రి భోజనం గురించి ఆలోచించడమే లేదని అన్నారు. సంస్థలో ఖర్చులు తగ్గించేందుకు మస్క్ ఇప్పటికే కఠిన నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో ఉద్యోగులకు భోజనానికి ఛార్జ్ విధించాలనే ఆయన నిర్ణయం ఆశ్చర్యం కలిగించడం లేదు.

# డబ్బులు వృథా చేయకండి: ప్రజలకు బెజోస్ సూచన

వాషింగ్టన్, నవంబరు 18: ఖర్చు విషయంలో దిగ్గజ వ్యాపారవేత్త, అమెజాన్ సిఇఒ జెఫ్ బెజోస్ సూచనలు చేశారు. ఆర్థిక మాంద్యం ముంచుకొస్తుందని హెచ్చరించిన ఆయన కొన్ని



చిట్కాలు చెప్పారు. ఈ హాలీడే సీజన్‌లో అనవసర ఖర్చులకు దూరంగా ఉండాలని, డబ్బు దాచుకోవాలని ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'మీరు ఒక పెద్ద టివి కొనుగోలు చేయాలనే ఆలోచనలో ఉన్నారా, కాస్త ఆగండి. మీ నగదును మీ దగ్గరే ఉంచుకోండి. టివి, ఫ్రిజ్ కారు ఏదైనా కావొచ్చు. రిస్క్‌కు కాస్త దూరంగా ఉండండి. వ్యాపారాన్ని విస్తరించేందుకు పెట్టుబడి విషయంలో కూడా చిన్న వ్యాపారవేత్తలు కాస్త ఆలోచించండి. కొనుగోలుకు బదులు నగదు నిల్వలు పెంచుకోండి. అంతా మంచి జరగాలని కోరుకుందాం. అలాగే కష్టకాలానికి కూడా సిద్ధంగా ఉందాం అని బెజోస్ సూచించారు.

## ఉద్యోగుల రాజీనామాల వార్తలతో 'రిప్‌ట్విట్టర్'

వాషింగ్టన్, నవంబరు 18: ఎలాన్ మస్క్ బాధ్యతలు చేపట్టాక ట్విట్టర్‌లో నెలకొన్న గందరగోళ పరిస్థితిపై ఇంటర్నెట్‌లో మీమ్స్ వెల్లువెత్తాయి. మస్క్ భారీ ఎత్తున ఉద్యోగులను తొలగించడం సంచలనం సృష్టించింది. ఇటీవల ట్విట్టర్‌లో ఎక్కువ గంటలు పనిచేయాలంటూ మస్క్ అల్టిమేటం జారీచేయడం వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలో ఉద్యోగులు సామూహికంగా రాజీనామాలు చేస్తున్నారు.. ఇటీవల మస్క్ కీలక సభ్యులతో సమావేశం నిర్వహిస్తుండగానే కొందరు వెళ్లిపోయితున్నారు. చాలా మంది ఉద్యోగులు రాజీనామా విషయంలో ఇక టైమ్ వృథా చేయకూడదని భావిస్తున్నారు. ట్విట్టర్‌లోని ఈ పరిస్థితి మీమ్ క్రియేటర్లకు చేతినిండా పని దొరికినట్లయింది. రిమ్‌ట్విట్టర్‌తో మీమ్స్ వెల్లువెత్తాయి. మరోవైపు అల్టిమేటం జారీచేస్తూ పంపిన ఫారం సమర్పించడానికి కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉండగా, మస్క్ ఉద్యోగులకు ఓ లేఖ రాసినట్లు తెలుస్తోంది. అందులో ఉద్యోగుల్ని బతిమిలాడినట్లు తెలిసింది. అలాగే కంపెనీ లోని కొంత మంది కీలక వ్యక్తులతో సమావేశం కూడా నిర్వహించినట్లు సమాచారం. అయినప్పటికీ, ఉద్యోగులు వెనక్కి తగ్గడం లేదని



తెలుస్తోంది. ఎవరూ సంస్థ కార్యకలాపాలకు సంబంధించిన విషయాలను బహిర్గతం చేయొద్దని ఉద్యోగులను కోరారు.

## టాంజానియా పోలీసులకు అశోక్ లేలాండ్ వెహికిల్స్

టాంజానియా, నవంబరు 18: వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ తాజాగా టాంజానీయి పోలీసు బలగాలకు 150 వాహనాలను సరఫరా చేసింది. వీటిలో సిబ్బంది ప్రయాణించేందుకు కావాల్సిన బస్‌లు, పోలీసు ట్రూప్ క్యారియర్స్, అంబు లెన్స్‌లు, రికవరీ ట్రక్స్, సరుకు రవాణా వాహనాలు ఉన్నాయి. టాంజానియా పోలీసు బలగాలు ఇప్పటికే అశోక్ లేలాండ్ తయారీ 475 వాహనాలను వినియోగిస్తున్నాయి. మరిన్ని వాహనాలను టాంజానియాకు సరఫరా చేయనున్నట్లు ప్రకటించింది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.